కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

బుధవారం 23, జూలై 2025 | 16 పేజీలు


## ప్రణాళికబద్ధంగా భూ సమస్యల పరిష్కారానికి చర్యలు

**రెసిడెన్షియల్ విద్యా సంస్థల్లో నాణ్యమైన భోజనం అందేలా చర్యలు**

**విద్యార్థులకు అవసరమైన మౌళిక వసతుల కల్పన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రివ్యూ చేసిన మంత్రి**



2వ పేజీలో...



# ఈటల.. బిసిలను నిండ ముంచిన పెద్ద మోసగాడు

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో 119 శాసనసభ నియోజక వర్గాలలో అందరి రాజకీయ గోడవలు వేరైతే.. కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గంలో అన్ని రాజకీయ పార్టీలలో ఉన్నట్లుగానే ఆదిపత్య పోరు, అంతర్గత కుమ్ములాటలు భారతీయ జనతా పార్టీలో పార్లమెంట్ సభ్యులు, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్, మాజీ మంత్రి ఈటల రాజేందర్ ఒకగూటి పక్షులైన వారిద్దరి మధ్య రగులుతున్న పోరు అంత ఇంత కాదు. చివరికి సైకిళ్ల పంపిణీ కార్యక్రమం శామిర్పేట్ మినీ సదస్సు ఢిల్లీ బిజెపి అధిష్టానం వరకు వెళ్లింది. ఇది అక్కడ తేల్చవల్సింది ఆ పార్టీ పెద్దలే. ఇది ఇలా ఉండగా శామిర్పేట్ సదస్సులో ఈటల రాజేందర్ మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని హుజురాబాద్ బిఆర్ఎస్ పార్టీ శాసనసభ్యుడు పాడి కౌశిక్‌రెడ్డి మంగళవారం హుజురాబాద్ ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసులో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఈటల రాజేందర్‌పై అగ్గిమీద గుగ్గిలంలా నిప్పులు చెరిగారు. ఈటల రాజేందర్ ఏ చిన్న రాజకీయ వార్డు స్థాయి అనుభవం లేకున్న కేసిఆర్ బిసి సామాజిక వర్గాన్ని అందులో ముదిరాజ్‌లను గుండెల్లో పెట్టుకుని బిసి బిడ్డగా ఈటల రాజేందర్‌కు ఎమ్మెల్యేగిరితో పాటు రెండు సార్లు మంత్రి పదవులు కట్టబెడితే.. అవినీతితో అక్రమంగా వందలాది కోట్ల రూపాయలు, 800 ఎకరాల భూమి సంపాదిస్తే.. బండారం బట్ట బయలు కావడంతో కేసిఆర్ ఈటలను బిఆర్ఎస్ పార్టీ తొలగించి.. తన్ని తరిమేసారని సమావేశంలో పాడి కౌశిక్‌రెడ్డి తీవ్రంగా దుయ్యబట్టారు.

**కేసిఆర్‌ను విమర్శించే స్థాయి.. ఈటలకు లేదు..**

**బండి సంజయ్ ట్రాప్‌లో పడింది నేను కాదు..**

**పడింది ఈటలనే.. ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి**

2వ పేజీలో...

## గ్రామాల్లో సమస్యల తిష్ట ..!

**ఇబ్బందుల్లో గ్రామాల ప్రజలు**

**ప్రత్యేక పాలనలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలయ్యేనా..?**

ప్రభాతవార్త కొనరావుపేట : గ్రామాల్లో సర్పంచ్ కాలం పూర్తయింది. గ్రామాల అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రత్యేక అధికారులను ప్రభుత్వం నియమించింది. గ్రామ పంచాయతీ ఎన్నికలు సకాలంలో నిర్వహించలేక పోవడంతో గ్రామపంచాయతీలు ప్రత్యేక అధికారుల పాలనలో కొనసాగుతున్నాయి. కొనరావుపేట మండల వ్యాప్తంగా అర్హులకు ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు అమలు తీరును మండలంలో పర్యవేక్షిం చేందుకు ప్రత్యేక అధికారులను నియమించారు. అభివృద్ధి పనులు, పథకాలను ప్రజలందరికి అందించేలా ఎలాంటి నిరక్ష్యం లేకుండా ప్రత్యేక అధికారులు చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది.




# ఇంకెన్నాళ్ళు

## ప్రత్యేకాధికారుల పాలన..?

వివరాలు 2

## ఈటల.. బిసిలను నిండ ముంచిన పెద్ద

# మోసగాడు..

### కేసిఆర్‌ను విమర్శించే స్థాయి.. ఈటలకు లేదు..

### బండి సంజయ్ ట్రాప్‌లో పడింది నేను కాదు..

### పడింది ఈటలనే.. ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:**బీహుజురాబాద్ గడ్డ.. 2001 నుండి 2023 వరకు కేసిఆర్ అడ్డ అని, కేసిఆర్ బొమ్మ పెట్టుకుని పలుమార్లు గెలిచిన ఈటల రాజేందర్ కేసిఆర్‌ను విమర్శించే స్థాయి ఈటల రాజేందర్‌కు లేదని కౌశిక్‌రెడ్డి తేల్చిచెప్పారు. బిసిల అభ్యున్నతి కోసం ఆయనకు అధికారం ఇస్తే.. ఆయన ఏనాడు బిసీలకు మేలు చేయలేదని, ఈ రాష్ట్రంలోనే బిసిలను నిండ ముంచిన పెద్ద మోసగాడు ఈటల అని కౌశిక్‌రెడ్డి అన్నారు. ఈటల రాజేందర్ బండి సంజయ్ ట్రాప్‌లో పడి బిఆర్ఎస్ నుండి బయటకు వెళ్లాక బండి సంజయ్‌తో చట్టపట్టాలు వేసుకుని తిరిగిన ఈటల రాజేందర్. నేను బిజెపి నాయకుడు బండి సంజయ్ ట్రాప్‌లో పడలేదని, ఒక బాధ్యత గల శాసనసభ్యునిగా హుజురాబాద్ నియోజకవర్గంలో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి వస్తే.. స్వాగతం పలికి ఆయన వెంట ఉన్నంత మాత్రాన బిజెపి ట్రాప్‌లో పడినట్లుకాదన్నారు. ఒకనాడు హుజురాబాద్ నియోజకవర్గంలో ఈటల రాజేందర్ మంత్రి హోదాలో మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్‌బాబుల వెంట ఈటల తిరిగాడు. అప్పుడు కాంగ్రెస్ ట్రాప్‌లో పడ్డావ అని కౌశిక్‌రెడ్డి ఈటలను సూటిగా ప్రశ్నించారు. 2023 సాధారణ అసెంబ్లీ ఎన్నికలలో హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలు ఈటలను చిత్తు చిత్తుగా ఓడించి, తన్ని తరిమేసారని, అక్కడ గజ్వేల్ నియోజకవర్గంలో నీకు తగిన గుణపాఠం చెప్పారని, రానున్న రోజుల్లో మల్కాజ్‌గిరి ప్రజలు నీకు మంగళం పాడుతారని పాడి కౌశిక్‌రెడ్డి జోస్యం చెప్పారు. రాజకీయాలలోకి వచ్చాకనే ఈటల రాజేందర్ ఆర్థిక స్థాయి పెరిగిందని, అనాడు కోడిగుడ్లు అమ్ముకునే ఈటల రాజేందర్ స్థాయి, ఈ రోజు బంగారు గుడ్లు అమ్ముకునే స్థాయికి ఎలా ఎదిగావని ఎమ్మెల్యే సూటిగా ప్రశ్నించారు. హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలు ఈటల రాజేందర్‌ను ఎన్నడో మర్చిపోయారని కౌశిక్‌రెడ్డి ఎద్దేవ చేసారు.



### స్థానిక ఎన్నికలు వచ్చిన తరుణంలో.. హుజురాబాద్ గుర్తుకు వచ్చిందా..? ఈటల

ఈటల రాజేందర్‌కు కేసిఆర్ టికెట్ ఇచ్చి, అన్నం పెట్టిన ఆయననే మోసం చేసిన వ్యక్తి అని, హుజురాబాద్ నియోజకవర్గంలో ఆయనను నమ్ముకున్న ప్రజలను, నాయకులను, కార్యకర్తలను ఆయన మోసం చేసాడని, ఈటల రాజేందర్ రాజకీయ జీవితమే పెద్ద మోసమని ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి పదే పదే తీవ్రంగా ధ్వజమెత్తాడు. కేసిఆర్‌ను ఎక్కడ విమర్శించిన హుజురాబాద్ బిఆర్ఎస్ నాయకులను, కార్యకర్తలను ఎక్కడ బెదిరింపులకు గురి చేసిన పరుగులెత్తిస్తామని కౌశిక్‌రెడ్డి హెచ్చరించారు. నియోజకవర్గంలోని బిసిల మీద నీకు ఏనాడైన వారిని గౌరవించవా..? ఏ ముదిరాజ్ బిడ్డలనైన కమలాపూర్‌లోని నీ ఇంటికి పిలిచి నీ పక్కన కూర్చుపెట్టుకుని భోజనం పెట్టావా..? నీకు బిసీలంటేనే గిట్టదు. ఈరోజు బిసీల జనాభా ఘణనీయంగా పెరగడం రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి ఎంతో మేలు అలాంటి నీ ఇంటిలో నీ కొడుకు పేరు చివరన రెడ్డి, నీ కూతురు పేరు చివరన రెడ్డి, నీ మనమడి పేరు రెడ్డి పేర్లు పెట్టుకుని నేను బిసి బిడ్డను అంటావ్.. నీకు నిజంగా బిసిలపై చిత్తశుద్ధి ఉందా..? అంటూ కౌశిక్‌రెడ్డి తీవ్రంగా దుయ్యబట్టారు. రాజకీయ మనుగడ కోసం బిఆర్ఎస్ పార్టీలో ఉన్నప్పుడు ఈ పార్టీలో గ్రూప్‌లు, కుంపట్లు అంటించావు.. బిజెపి పార్టీలోకి వెళ్లి గ్రూప్‌లు లేని పార్టీలో గ్రూప్‌లు సృషించిన ఘనత ఈటల రాజేందర్‌కే దక్కుతుందన్నారు. నిన్నగాక మొన్న హైద్రాబాద్ నగరంలో ఈటల రాజేందర్, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కతో కలిసి ఫంక్షన్‌కు వెళ్లార. అక్కడ దిగిన ఫోటోలను పక్క పక్కనే కూర్చొని ఫోటోలు దిగి ఆఫిషియల్ అకౌంట్‌లో పోస్టు చేసారని, అయితే ఈటల రాజేందర్ కాంగ్రెస్‌పార్టీలోకి వెళ్తున్నారా..? అంటూ కౌశిక్‌రెడ్డి తీవ్రంగా ప్రశ్నించారు. రాజకీయ మనుగడ కోసం నాలుగు రోజుల క్రితం నియోజవర్గంలోని ఒక్కొక్క గ్రామానికి 25000 పంపించి తన ఇంటి ముందు బండి సంజయ్‌తీరుకు వ్యతిరేకంగా ధర్నా చేయాలని విజ్ఞప్తి చేసినప్పటికి పట్టుమని 200మంది నీ ఇంటికి రాలేదని ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి అరోపించారు. స్థానిక ఎన్నికలు సమీపించిన ఈ తరుణంలో ఈటల రాజేందర్‌కు హుజురాబాద్ గడ్డ గుర్తుకు వచ్చిందని, ఇక్కడి ప్రజలు నిన్ను ఎప్పుడో మర్చిపోయారని, ఈ తరుణంలో నువ్వు ఎన్ని కుప్పిగంతులు వేసిన ఇక్కడ నీ శకం ముగిసిందని తీవ్రంగా దుయ్యబట్టారు. హుజురాబాద్ నియోజకవర్గంలో ఈటల మాయమాటలు నమ్మి ఆయన వెంట బిజెపి పార్టీలోకి వెళ్లిపోయిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తిరిగి బిఆర్ఎస్ పార్టీలోకి రావాలని ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి విజ్ఞప్తి చేసారు.

### చెరపకురా.. చేడేవు.. అదే జరిగింది.

అనాడు బిఆర్ఎస్ పార్టీలో ఈటల రాజేందర్ గ్రూప్‌లు, వెన్నుపోట్లకు దారితీయడం, అక్రమంగా సంపాదించిన సొత్తు బయటపడడంతో బిఆర్ఎస్ నుండి కేసిఆర్ సాగనంపడంతో, తనపై భూముల ఆక్రమణ కేసులు నమోదు కావడంతో, ఎక్కడ జైలులో పడుతానన్న భయంతో కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ గూటికి చేరుకున్న ఈటల రాజేందర్‌కు ఎలాంటి పదువులు లేకపోవడంతో అధికార దాహంతో ఆ పార్టీలో అధికారంలో ఉన్న నేతలకు పుల్లలు పెట్టడం, గ్రూప్‌లు కట్టడం, ఢిల్లీ చుట్టూ చక్కర్లు కొట్టి ఇక్కడ ఉన్న నేతల పదవులు ఊడిపోవడానికి కారకుడిగా రాష్ట్ర వ్యాప్తంగా ముద్రవేసుకున్నాడని, పార్లమెంట్ సభ్యునిగా గెలుపొందిన తర్వాత హుజురాబాద్‌ను కన్నెత్తి చూడకుండా మర్చిపోయాడు. బిజెపిలో పదవులపై వ్యామోహంతో రాజకీయ పావులు కదిపడంతో ఆయన గ్రూప్ రాజకీయాలను గుర్తించిన బిజెపి నేతలు ఆయనను పక్కన పెట్టడంతో ఆయన పరిస్థితి పూర్వం పెద్దలు చెప్పినట్లుగా చెరపకురా.. చేడువు అన్న సంఘటన గుర్తు వస్తుందని కౌశిక్‌రెడ్డి అన్నారు. రేపు జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో రాష్ట్ర వ్యాప్తంగా హుజురాబాద్ నియోజకవర్గం వ్యాప్తంగా బిఆర్ఎస్ పార్టీకి వార్డు సభ్యులు మొదలుకుని, జెడ్పి చైర్మన్ వరకు, మున్సిపల్ కౌన్సిలర్ మొదలుకుని, మున్సిపల్ చైర్మన్ వరకు అత్యధిక స్థానాలు బిఆర్ఎస్ పార్టీకి వస్తున్నాయని, అధికార కాంగ్రెస్ పార్టీ చేయించుకున్న మూడు సర్వేలలో బిఆర్ఎస్ స్థానాలు దిమ్మతిరిగిపోయే ఫలితాలు వచ్చాయని ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఈ విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి బండ శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, జమ్మికుంట మున్సిపల్ మాజీ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వర్‌రావు, హుజురాబాద్ మున్సిపల్ మాజీ చైర్మన్ గందె రాధిక శ్రీనివాస్, మాజీ మార్కెట్ చైర్మన్ పోల్నేని సత్యనారయణరావు, మాజీ వైస్ ఎంపిపి చొక్క రంజీత్‌కుమార్‌గౌడ్, మాజీ ఎంపిపిలు ఇరుముల్ల రాణి సురేందర్‌రెడ్డి, ముసిపట్ల రేణుక తిరుపతిరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర మహిళా నాయకురాలు ఆకినపల్లి శిరిష, సుశీల, సంగెం అయిలయ్య, సింగింల్ విండో చైర్మన్ కొండాల్‌రెడ్డిలతో పాటు నియోజకవర్గంలోని మాజీ సర్పంచులు, ఎంపిటిసిలు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పలువురు పాల్గొన్నారు.

## ప్రణాళికబద్ధంగా భూ సమస్యల

# పరిష్కారానికి చర్యలు

### రెసిడెన్షియల్ విద్యా సంస్థల్లో నాణ్యమైన భోజనం అందేలా చర్యలు

### విద్యార్థులకు అవసరమైన మౌళిక వసతుల కల్పన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

### వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రివ్యూ చేసిన మంత్రి

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.**

రాష్ట్రంలో నిర్వహించిన రెవెన్యూ సంస్థలు ప్రజల నుంచి భూ సమస్యలపై వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మంగళవారం సచివాలయం నుంచి భూ భారతి చట్టం అమలు, రెసిడెన్షియల్ విద్యా సంస్థల నిర్వహణపై రాష్ట్ర బీసీ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, సీఎస్‌కే రామకృష్ణా రావులతో కలిసి రివ్యూ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అరుణశ్రీతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ భూ భారతి చట్టం నిబంధనల ప్రకారం వీలైనంత వరకు భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన రెవెన్యూ సదస్సులలో ప్రజల నుంచి భూ సమస్యలపై 8 లక్షల దరఖాస్తులు వచ్చాయని, వీటిని 4 క్యాటగరిలలో విభజించి వాటిని నిబంధనల ప్రకారం త్వరగా పరిష్కరించాలని అన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ లక్షల మంది పిల్లల తల్లిదండ్రులు ప్రభుత్వంపై నమ్మకంతో పిల్లలను రెసిడెన్షియల్ పాఠశాలలకు పంపుతారని, అక్కడ జరిగే చిన్న చిన్న సంఘటనల కారణంగా ప్రభుత్వంపై విశ్వాసం తగ్గే ప్రమాదం ఉన్నదని అప్రమత్తంగా ఉండాలని అన్నారు. రెసిడెన్షియల్ పాఠశాలల్లో పిల్లలకు భోజనం అందించే అంశంలో ప్రభుత్వం జారీ చేసిన కామన్ డైట్ మెన్యూ మార్గదర్శకాలను తూచా తప్పకుండా పాటించాలని మంత్రి ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలలు, రెసిడెన్షియల్ విద్యా సంస్థల పరిసర ప్రాంతాలలో పిచ్చి మొక్కలను పూర్తి స్థాయిలో ఉపాధి హామీ ద్వారా తొలగించాలని మంత్రి ఆదేశించారు. పాఠశాలల్లో ఎక్కడ పాములు వచ్చే అవకాశం లేకుండా చూడాలని అన్నారు . పాఠశాలలో త్రాగునీటి సరఫరా సరిగా ఉండేలా చూడాలని, నీటి నాణ్యతను ఎప్పటికప్పుడు చెక్ చేసుకోవాలని అన్నారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ జిల్లా అధికారులు రెగ్యులర్‌గా రెసిడెన్షియల్ పాఠశాలను తనిఖీ చేస్తూ విద్యార్థులకు అందించే ఆహార నాణ్యతను తనిఖీ చేయాలని మంత్రి ఆదేశించారు. ప్రతిరోజు విద్యార్థులకు అందించే డైట్ వివరాలు క్షుణ్ణంగా పరిశీలించాలని అన్నారు. సిఎస్ కే.రామ కృష్ణా రావు మాట్లాడుతూ రాష్ట్రంలోని రెసిడెన్షియల్ విద్యా సంస్థల్లో విద్యార్థులకు అందించే ఆహార నాణ్యత పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. రాష్ట్రంలో ఎక్కడా కూడా ఫుడ్ పాయిజన్ సంఘటనలు జరగకుండా జాగ్రత్త పడాలని, హాస్టల్స్ లో ఉన్న ఆహార పదార్థాల నాణ్యత, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య, జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, జిల్లా బీసీ అభివృద్ధి అధికారి రంగారెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి, జిల్లా అటవీ అధికారి శివయ్య, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నాళ్లీ.. ప్రత్యేకాధికారుల పాలన..?

### గ్రామాల్లో సమస్యల తిష్ట ..! ఇబ్బందుల్లో గ్రామాల ప్రజలుప్రత్యేక పాలనలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలయ్యేనా..?

**ప్రభాతవార్త కొనరావుపేట**

గ్రామాల్లో సర్పంచ్ కాలం పూర్తయింది. గ్రామాల అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రత్యేక అధికారులను ప్రభుత్వం నియమించింది. గ్రామ పంచాయతీ ఎన్నికలు సకాలంలో నిర్వహించలేకపోవడంతో గ్రామపంచాయతీలు ప్రత్యేక అధికారుల పాలనలో కొనసాగుతున్నాయి. కొనరావుపేట మండల వ్యాప్తంగా అర్హులకు ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు అమలు తీరును మండలంలో పర్యవేక్షించేందుకు ప్రత్యేక అధికారులను నియమించారు. అభివృద్ధి పనులు, పథకాలను ప్రజలందరికి అందించేలా ఎలాంటి నిరక్ష్యం లేకుండా ప్రత్యేక అధికారులు చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. సంబంధిత ఉద్యోగుల పనితీరును మెరుగుపర్చడమే లక్ష్యంగా కొనరావుపేట మండలంలో 28 గ్రామ పంచాయతీలకు ప్రత్యేకఅధికారులను ప్రభుత్వం నియమించింది. పెద్ద పంచా యతీలకు మండల అధికారులు, చిన్న పంచాయతీలకు ఇతర ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బందిని ప్రత్యేక అధి కారులుగా నియమించి పాలన కొనసాగిస్తున్నారు. గ్రామా ల్లో ప్రత్యేక అధికారులు వారంలో రెండు రోజులు పర్యటిం చాల్సి ఉంది. ఏ అధికారి కూడా గ్రామాల్లో పర్యటిం చడం లేదనే ఆరోపణలు లేకపోలేదు. పాలక వర్గాల గడువు ముగియడంతో, ప్రత్యేక అధికారుల పాల నలో నేట్టుకొస్తున్న పంచాయతీల్లో, ప్రత్యేక అధికారుల పాలన తో కొత్త చిక్కులు తప్పడం లేదు. అసలే ఉన్న సమస్యలతో కొట్టుమి ట్టాడుతున్న గ్రామాల్లో ఒక్కో అధికారికి మూడు, నాలుగు పంచాయతీల నిర్వహణ బాధ్యతలు అప్పగించడం, వారు చుట్టపు చూపుగానే పల్లెల్లో పర్యట నలు చేస్తుండటంతో సమస్యలు అంతకంకతూ పేరుకు పోతున్నాయడంలో సందే హం లేదు. ప్రధానంగా తాగునీటి సమస్యలతో ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. మిషన్ భగీరథ పైపులైన లీకేజీలు వారాల తరబడి పరిష్కారం లేక పోవడం, పాడైన చేతిపంపులు నెలల తరబడి మరమ్మతులు చేయక పోవడం, పారిశుధ్యంపై పర్యవేక్షణ కొరవడటం వంటి సమస్యలతో గ్రామ పంచాయతీలు కొట్టుమిట్టా డుతు న్నాయి. పర్యవేక్షిచాల్సిన అధికారులు, విధుల భారంతో వారాని కోసారి కూడా అటు వైపు కన్నెత్తి చూడకపోవడంతో, చాలావరకు పంచాయతీల్లో ప్రజలు ఇబ్బందులు తప్పడం లేదు. ప్రత్యేఅధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో గ్రామాల్లో ఎక్కడి సమస్యలు అక్కడే తిష్టవేశాయి. గ్రామాల్లో బోర్లు పాడైపోయినా వాటిని బాగు చేయించే నాథుడే కరువ య్యారు. భూగర్భ జలాలు అడుగంటి చేతి పంపులు వట్టిపో తున్నాయి. మురుగు కాల్వల శుభ్రత వారానికోసారి కూడా సాధ్యం కాకపోవడంవల్ల పారిశుద్ధం పడకేసింది. గ్రామాల్లో చెత్త సేకరణకు గతంలో ట్రాక్టర్లు కొనుగోలు చేశారు. నెలవారీ ఈఎంఐలు భారంగా మా రాయి. ట్రాక్టర్లు మరమ్మ తులు వస్తే, చేయించేందుకు వారాల తరబడి సమయం పడుతోంది. హరితహారంలో భాగంగా మొక్కలకు నీళ్ల పట్టకపోవడంతో ఎండిపో తున్నాయి. హరిత హారంలో భాగంగా మొక్కలు నాటేం దుకు గానూ నర్సరీలు పెంచు తు న్నారు. ఈ నర్సరీల సంరక్షణ సక్రమంగా సాగడం లేదనే ఆరోపణలు లేకపోలేదు. కేంద్ర ప్రభుత్వ నిధులు రెండు నెలలకోసారి మంజూ రవు తున్నా అవి సరిపోక పంచా యతీలకు ఇక్కట్లు తప్పడం లేదు. పాలకవర్గం ఉన్న సమ యంలో అప్పో సప్పో తెచ్చి గ్రామాల అభివృద్ధికి సర్పం చులు పూనుకునేవారు. బిల్లులు మంజూరైనప్పుడు తీసు కునేవారు. గ్రామ పంచాయతీల్లో నెలకొన్న సమస్యలను నిధులు లేకపోవడంతో పట్టించుకోవడం లేదు.



# బాలికల జూనియర్ కళాశాలలో చోరీ

- ఇప్పటికే నాలుగు సార్లు చోరీ
- కూలిన ప్రహరీ గోడ ప్యానులు, లైట్లు ధ్వంసం
- సెలవు రోజుల్లో చోరీలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా కేంద్రంలో నీ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో బాలికలకు సంబంధించిన నోట్ పుస్తకాలు ప్రభుత్వం ద్వారా పంపిణీ చేసిన టెక్స్ బుక్స్ తరచుగా చోరీకి గురవుతున్నాయి. నూతన విద్యా సంవత్సరం ప్రారంభమయ్యాక నాలుగు పర్యాయాలు విద్యార్థుల పుస్తకాలు చోరీకి గురయ్యాయి. పాఠశాల ప్రహరీ గోడ కూలిపోవడంతో పాటు, దానిని ఆనుకుని ఉన్న తరగతి గదులు కూడా కూలిపోవడంతో గుర్తుతెలియని వ్యక్తులు కళాశాలలోకి ప్రవేశించడం సులభంగా మారింది. ఆగంతకులు కళాశాలలో చొరబడి , ట్యూబ్ లైట్లు, ఫ్యాన్లు ధ్వంసం చేస్తున్నారు. సెలవు దినాల్లో దర్జాగా కళాశాలలోకి ప్రవేశించి, తలుపులు సక్రమంగా లేని తరగతి గదులలో చోరీలకు పాల్పడుతున్నారు.బోనాల పండగను పురస్కరించుకొని ప్రభుత్వం సోమవారం సెలవును ప్రకటించింది. ఇదే అదనుగా ఆగంతకుడు ఉదయం 10 గంటల ప్రాంతంలో కళాశాలలో ప్రవేశించి, విద్యార్థులు డెస్క్ బెంచీలలో దాచుకున్న పుస్తకాలను పెద్ద గోనెసంచిలో నింపుకొని వెళ్లిపోయాడు. కళాశాల తరగతి గదుల్లో ఈ మధ్యకాలంలో నూతనంగా



అమర్చిన సీసీ కెమెరాల్లో చోరీ పర్వం మొత్తం రికార్డయింది. సి సి పుటేజీ తో కళాశాల ప్రిన్సిపల్ స్థానిక టౌన్ పోలీస్ స్టేషన్లో మంగళవారం ఫిర్యాదు చేశారు. కాగా జిల్లాలో 16 ప్రభుత్వ జూనియర్ కళాశాలలు ఉండగా, 13 ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మరమ్మత్తులకు ఇంటర్ బోర్డు అధికారులు ఈ విద్యా సంవత్సరం లక్షలాది రూపాయల నిధులు మంజూరు చేశారని, 50 మంది విద్యార్థులు చదువుతున్న కళాశాలలకు కూడా నిధులు మంజూరు చేసిన అధికారులు... 722 అడ్మిషన్లు ఉన్న తమ కళాశాలకు ఒక్క రూపాయి కూడా మంజూరు చేయలేదని బాలికలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రహరీ మరమ్మతులకు నిధులు మంజూరు చేసి, దొంగతనాలను అరికట్టాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

## భూ తగాదాలో తమ్ముని తల పగలగొట్టిన అన్న

❖ చికిత్స పొందుతూ మృతి చెందిన తమ్ముడు

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :




మానవ సంబంధాలు మంటగలుస్తు న్నాయి, బంధాలు బంధుత్వాలు మరిచి ప్రవర్తిస్తు న్నారు. క్షణికావేశంలో జరిగిన సంఘటనలతో ఒకరి ప్రాణం పోగా మరొకరు జైలు పాలైన సంఘటన మండలంలోని మూలరాంపూర్ గ్రామంలో చోటు చేసు కుంది... గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి గ్రామానికి చెందిన గూడ రవి 35, గూడ గంగాధర్ 40 అనే వ్యక్తులు అన్న తమ్ముల కొడుకులు ఈనెల తొమ్మిదిన వారి వ్యవసాయ పొలాల్లో గెట్లవద్ద సరిహద్దు విషయంలో తలెత్తిన వివాదం ఒకరి ప్రాణం పోయింది. వీరిద్దరి వ్యవసాయ పొలాలు పక్కపక్కనే ఉండగా గత కొంతకాలంగా వీరిమధ్య భూమి విషయమై గొడవలు జరుగుతున్నాయి. పొలం పనులు చేసుకుంటున్న ఇరువురు సరిహద్దు విషయంలో ఘర్షణ పడి వరుసకు తమ్ముడైన గూడ రవిని అన్నవరసైన గూడ గంగాధర్ పారతో బలంగా తలపై, ముఖంపై కొట్టడంతో తీవ్ర గాయాల పాలయ్యాడు. దీంతో చికిత్స నిమిత్తం మెట్పల్లి ఆసుపత్రికి తరలించగా అక్కడ వైద్యుల సూచన మేరకు మెరుగైన వైద్యం కోసం నిజామాబాద్ హాస్పిటల్ కి తరలించారు. కాగా నిజామాబాద్ పట్టణంలో ఓ ప్రైవేట్ హాస్పిటల్ లో గత 15 రోజులుగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. రవి భార్య రజిత ఫిర్యాదు మేరకు పోలీసులు హత్య కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రతి ఇంటి యజమాని ఇంకుడు గుంత ఏర్పాటు చేసుకోవాలి

▶ పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్

పెద్దపల్లి, ప్రభాతవార్త



ప్రతి ఇంటి యజమాని ఇంటి ఆవరణలో ఇంకుడు గుంత ఏర్పాటు చేసుకోవాలని పెద్దపల్లి మున్సిపల్ కమిష నర్ ఆకుల వెంకటేష్ సూచించారు. పెద్దపల్లి పట్టణంలో నూతనంగా నిర్మి స్తున్న ప్రతి ఇంటి కి గృహ యాజ మానులు ఇంకుడు గుంత కలిగి ఉండాలని, భూగర్భ జలాలు అడుగంటి పోకుండా, వర్షపు నీరు వృధా కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిపిఓ నరేష్, టిపిఎస్ వినయ్ పాల్గొన్నారు.

## మరణించిన కుటుంబాలను పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

ఓదెల ప్రభాత వార్త

ఓదెల మండల కేంద్రంలో ఇటీవల మరణించిన రామడుగు సాయమ్మ, ఐలు శ్రీనివాస్ కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతి తెలిపిన ఓదెల మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చీకట్ల మొండయ్య మాజీ ఎంపీటీసీ బోడకుంట శంకర్ కాంగ్రెస్ పార్టీ మండల యువజన అధ్యక్షుడు సిరిసేట్టి రాహుల్ గౌడ సంఘం అధ్యక్షులు నాగపురి రవి, చింతల పరశురాం ఐలి స్వామి తదితరులు పాల్గొన్నారు

## పొలం దున్నుతుండగా ట్రాక్టర్ గొర్రు మధ్యలో ఇరుక్కొని రైతు మృతి

బీర్ పూర్ ప్రభాతవార్త





జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలం కొల్వాయి గ్రామానికి చెందినతేదీ చెట్ల గంగాధర్ గౌడ్ 38 సంవత్సరాలు అను యువకుడు తన వ్యవసాయ పొలంలో నాటు వేయడానికి మరియు పొలంలో గొర్రు (జంబు) కొట్టడానికి తన యొక్క జాన్డీర్ ట్రాక్టర్ తో పొలంలో గొర్రె కొట్టుచుండగా మధ్యాహ్నం ప్రాంతంలో ట్రాక్టర్ గొర్రు ఆగిపోగా అట్టి గొర్రును సరిచేయు క్రమంలో గొర్రు అకస్మాత్తుగా పైకి లేవగా, అట్టి వ్యక్తి ఒకసారిగా పైకి లేచి ట్రాక్టర్ మరియు గొర్రు మధ్యలో ఇరుక్కుపోయి బలమైన దెబ్బలు తగిలి తీవ్ర రక్త గాయాలు అయి అక్కడికక్కడే మృతి చెందినాడు అని అతని భార్య చెట్ల రామ దరఖాస్తు ఇవ్వగా ఏ.ఎస్.ఐ రవీందర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## దరఖాస్తుల ఆహ్వానం

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

జగిత్యాల ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల (అటానమస్)లో ఖాళీగా ఉన్న అతిథి అధ్యాపకుల పోస్టులకు అర్హులైన వారినుండి దరఖాస్తులను ఆహ్వానిస్తుందని కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్. కె.రామకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. ఇంగ్లీష్ 1,కామర్స్-2, కంప్యూటర్ సైన్స్,అప్లికేషన్1,పొలిటికల్ సైన్స్ 01,జువాలజీ01,బోటనీ01,కెమిస్ట్రీ 1,మ్యాథ్స్ 1పొస్టున ఖాళీలు ఉన్నాయని తెలిపారు.కమీషనర్ ప్రొసీడింగ్స్ ఆదేశాలకు లోబడి పోస్టు గ్రాడ్యుయేషన్లో 55 శాతం మార్కులుండి, నెట్, సెట్, పిహెచ్ డి ,టీచింగ్ లో అనుభవం ఉన్న వారికి వెయిటేజీ ఉంటుందని తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు తేదీ జులై 24న సాయంత్రం 4.00 గంటల లోపు తమ బయోడేటా తో పాటు దరఖాస్తులను కళాశాల ఆఫీస్ లో సమర్పించగలరు. ఇందుకు సంబంధించిన ఇంటర్వ్యూలను తేదీ 26.జూలై.2025 శనివారం రోజున ఉదయం 10 గంటలకు, ప్రిన్సిపాల్ ఛాంబర్ లో నిర్వహిం చబడును. అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్స్ తో ఇంటర్వ్యూకు హాజరు కాగలరు.

## నేరాలు-దారుణాలు

## నిషేధిత గంజాయి పట్టివేత కేసు నమోదు

గొల్లపల్లి, ప్రభాతవార్త :

మండలం లోని లొత్తునూర్ గ్రామంలో అనుమానాస్పదంగా నడిచి వెళ్తున్న ఉన్న వ్యక్తి వద్ద గంజాయి దొరకటంతో పట్టుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ ఐ కృష్ణసాగర్ రెడ్డి తెలిపారు.ఆయన తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి లోతునూరు గ్రామ శివారులో అనుమానాస్పదంగా కనిపిస్తున్న వ్యక్తిని ఆపి తనిఖీ చేయగా వెల్గటూర్ మండలం స్తంభంపల్లి గ్రామానికి చెందిన వ్యక్తి వద్ద 90 గ్రాముల గంజాయి దొరికింది అతనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. మండలంలో గంజాయి తాగిన అమ్మిన అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని గంజాయి విక్రేతలు,తాగేవారు తెలిస్తే సమాచారం అందించాలని వారి పేరు గోప్యాంగా ఉంచుతామన్నారు.

## మద్యానికి బానిసై యువకుడు మృతి

జూలపల్లి,ప్రభాతవార్త:

జూలపల్లి మండలం వడకాపూర్ గ్రామానికి చెందిన అంగిలి అభిలాష్ 27 సఖి అను నతడు మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. గత కొన్ని సంవత్సరాలుగా మద్యానికి బానిసై పూర్తి తరచు ఏపని చేయకుండా ఖాళీగా తిరుగుతున్నాడు.ఇలా ఎన్ని రోజులు ఏ పని చేయకుండా తాగుతూ తిరుగుతావు అనడంతో తల్లిదండ్రులతో అప్పుడప్పుడు గొడవ పెట్టుకుంటూ ఉండేవాడు. 20/07/2025 రోజున సాయంత్రం 6:30 సమయంలో మద్యం తాగి పాత ఇంటిలో పడుకొని ఉండగా ఒక్కసారిగా వాంతులు చేసుకుంటూ మృతుడి తండ్రి , భార్య మల్లమ్మ వెళ్లి ఏమైందని అడగగా నా కొడుకు తాగిన మత్తులో ఏదో గుర్తుతెలియని గడ్డి మందు తాగానని తెలుపగా, వెంటనే మా ఇంటి ముందు గల వరాల శేఖర్, భద్రయ్య విషయం చెప్పగా వెంటనే చికిత్స నిమిత్తం పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లగా, అక్కడి నుండి మెరుగైన చికిత్స కోసం 21/07/2025 రోజు రాత్రి 10:30 గంటలకు మృతి చెందినట్లు డాక్టర్ ధ్రువీకరించారు.కొడుకు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పెద్దపల్లి ఆసుపత్రికి పంపించారు.గడ్డి మందు తాగి మృతి చెందినట్లు మృతుని తండ్రి రాజేశం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని జూలపల్లి ఎస్సై సిహెచ్. సనత్ కుమార్ తెలిపారు.

## జూబ్లీ నగర్ శివారులో కారు బోల్తా

❖ మెడికో మృతి.. మరో నలుగురికి గాయాలు

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:





కరీంనగర్ రూరల్ మండలం జూబ్లీ నగర్ గ్రామ శివారులో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో ఓ యువకుడు అక్కడికక్కడే చనిపోగా మరో నలుగురికి తీవ్ర గాయాల య్యాయి. రూరల్ పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. నగునూరులోని ప్రతిమ వైద్యకళాశాలలో పిజి వైద్య విద్య చదువుతున్న వీరంతా సోమవారం రాత్రి 10గంటల సమయంలో బొమ్మకల్ చెల్మెడ మెడికల్ కాలేజీలో ఉంటున్న స్నేహితుల వద్దకు వెళ్ళినట్లు సమాచారం. తిరిగి వస్తున్న క్రమంలో కారు డ్రైవింగ్ చేస్తున్న జయంత్ జూబ్లీ నగర్ క్రాసింగ్ వద్దకు రాగానే కారును కంట్రోల్ చేయలేక రోడ్డు పక్కన ఉన్న చెట్టు ను ఢీకొట్టుకుంటూ వెళ్లి పక్కన ఉన్న పొలం గట్టుమీద బోల్తా పడిపోయింది. ఈ ప్రమాదం లో కడపకు చెందిన రాహుల్ రెడ్డి అనే మెడికో అక్కడికక్కడే మృతిచెందాడు. మిగతా మెడికోలు వినయ్, పృద్వీరాజ్, సాయినాథ్, మరో పృద్వీరాజ్ లకు తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదంలో ప్రయాణిస్తున్న కారు నుజ్జునుజ్జునయ్యింది. మూలమలుపు ప్రమాదకరంగా ఉండడమే కారణంగా తెలుస్తోంది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని పంచనామా నిర్వహించి మృతుని కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. మృతుని సోదరి సుస్మిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఇన్స్పెక్టర్ నిరంజన్ రెడ్డి తెలిపారు.

## విద్యుత్ షాక్ తో వ్యక్తి మృతి

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త

జగిత్యాల మండలం రూరల్ మోరపల్లి గ్రామానికి చెందిన ఇరుగదిండ్ల వంశీ సన్నాఫ్ లేట్ రాజయ్య 22 సంవత్సరాలు మంగళవారం సాయంత్రం 5:10 గంటలకు బట్టలు ఆరేయడానికి తన బిల్డింగ్ పైకెక్కి బట్టలు ఆరేస్తుండగా ప్రమాదవశాత్తు 11 కె వి విద్యుత్ లైన్ తగిలి కరెంట్ షాక్ కి గురై అక్కడికక్కడే మరణించాడు వంశీ పెదనాన్న ఇరగదిండ్ల సాయిలు ఫిర్యాదు మేరకు జగిత్యాల రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు

# విద్యా వ్యవస్థలో పెను మార్పులు తెచ్చింది, పేద ప్రజలకు మేలు చేసే పథకాలు అమలు చేసింది ప్రజా ప్రభుత్వం

### రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

మేడిపల్లి, ప్రభాతవార్త : విద్యా వ్యవస్థలో పెను మార్పులుతెచ్చింది,పేద ప్రజలకు మేలు చేసే పథకాలు అమలు చేసింది ప్రజా ప్రభుత్వమని వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. మేడిపల్లి మోడల్ స్కూల్ లో కిచెన్ షెడ్ నిర్మాణానికి శంకుస్థాపన మంగళవారం చేశారు. మేడిపల్లి మండలం పోరుమల్ల, కట్లకుంట, వల్లంపల్లి, మాచపూర్ గ్రామాల్లో 60 లక్షలతో నూతన అంగన్వాడి భవనాలకు శంకుస్థాపన, మాచపూర్ గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించారు.. మేడిపల్లి మోడల్ స్కూల్ లో 10 లక్షలతో నిర్మిస్తున్న కిచన్ షెడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.అనంతరం ప్రెస్ క్లబ్ కార్యాలయాన్ని ప్రారంభించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేడిపల్లి మండలానికి అనేక అంగన్వాడి భవనాలను భవనలు మంజూరు చేయడం జరిగిందన్నారు. ప్రజా ప్రభుత్వంలో పేద వారికి ఉన్నత విద్యా అందించడానికి చిన్నాతనంలోనే చిన్నారులకు పౌష్టిక ఆహారం అందజేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు.గురుకులంలో చదువుతున్న పిల్లలకు నాణ్యమైన విద్య, ఆహారం ఆందజేస్తున్నట్లు అందులో భాగంగా రాష్ట్రంలోని



అన్ని గురుకుల విద్యార్థులకు ఒకే రకమైన మెనూ ప్రకారం భోజనం అందజేయడం జరుగు తుందన్నారు. ప్రజా ప్రభుత్వంలో కాస్మోటిక్, డైట్ చార్జీలను పెంచడం జరిగిందన్నారు. గతంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని అమలు చేశారని తద్వారా ఈ పథకం వలన ఎంతో మంది ఉన్నత చదువులు చదివిన జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకున్నారన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో విద్య విధానంలో పెను మార్పులు చేస్తున్నారని, ఐటిఐ లను ఏటీసి లు మార్పు చేస్తున్నారని, రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్, స్కిల్ యూనివర్సిటీ స్పోర్ట్స్ యూనివర్సిటీ వంటి వాటిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో డీఎస్సీ నోటిఫికేషన్ ఇస్తే మళ్ళీ



ఇందిరమ్మ రాజ్యంలో పదకొండు సంవత్సరాలు త్వరాత డీఎస్సీ నిర్వహించి ఉపాధ్యాయ పోస్టుల మంజూరు చేయడం జరిగిందన్నారు. మేడిపల్లి మండల ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అయోధ్య, పోరుమల్ల గ్రామాల మధ్య రోడ్డు నిర్మాణం చేపడతానని, ఎన్నికల్లో హామీ ఇచ్చి మీ బిడ్డ గెలిచిన తర్వాత రోడ్డు మంజూరు చేయడం జరిగిందని రోడ్డు నిర్మాణ పనులు కొనసాగుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులతో పాటూ అంగన్వాడీ లు, ఉపాధ్యాయులు, మార్కెట్ కమిటీ చైర్మన్ మ్యాదం వినోద్, మండల అధ్యక్షులు ఏనుగు రమేష్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి చేపూరి నాగరాజు, మాజీ సర్పంచ్ లు బొంగోని రాజగౌడ్, శంకరగౌడ్, నవీన్ రెడ్డి, నాయకులు శ్రీపతి దామోదర్, మరిపెల్లి స్వామి, చెటపెల్లి శంకర్ తదితరులు పాల్గొన్నారు

## భీమారం సిద్ధార్థ హై స్కూల్ లో గోరింటాకు వేడుకలు

భీమారం, ప్రభాతవార్త :

ఆషాడ మాసాన్ని పురస్కరించుకొని భీమారం మండల కేంద్రంలోని సిద్ధార్థ స్కూల్లో గోరింటాకు వేడుకలు సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొన్న ఈ వేడుకలు కళాత్మకత, ఆధ్యాత్మికతతో సాగాయి. ప్రతి సంవత్సరం వలే ఈ ఏడాది కూడా ఆషాడ మాసం సందర్భంగా బాలికలు గోరింటాకు వేసుకుని, స్నేహితులతో పాటలు పాడుకుంటూ ఆనందంగా వేడుకల్లో పాల్గొన్నారు. పాఠశాలల ప్రాంగణం పూల తోరణాలతో, రంగోలీలతో శోభాయమానంగా అలంకరించబడింది. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు గోరింటాకు యొక్క సాంప్రదాయ, ఆరోగ్య ప్రయోజనాలపై విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. అనంతరం విద్యార్థుల చేత



గోరింటాకు పాటలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించ బడ్డాయి. సిద్ధార్థ స్కూల్ ప్రిన్సిపాల్ పల్లికొండ గణేష్ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు పిల్లల్లో సంస్కృతి పట్ల గౌరవాన్ని పెంచడమే కాక, తమ బతుకుల్లో సానుకూల భావనలు కలిగించేందుకు దోహద పడతాయన్నారు. పాఠశాలలు వసంతాన్ని తలపించేలా పచ్చని వాతా వరణాన్ని సృష్టించి, పిల్లలకు ఆనందం కలిగించేలా తీర్చిదిద్దారన్నారు. తలి దండ్రులు, స్థానిక పెద్దలు ఈ వినూత్న కార్యక్రమానికి హర్షం వ్యక్తం చేశారు.

## ఉమ్మడి మేడిపల్లి మండల ప్రెస్ క్లబ్ కార్యాలయం ప్రారంభం

మేడిపల్లి/భీమారం, ప్రభాతవార్త : ఉమ్మడి మేడిపల్లి మండల కేంద్రంలో నూతన ప్రెస్ క్లబ్ కార్యాలయంను ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ నాయకులకు, ప్రజలకు మధ్య వారధిగా నిలిచి సమాజ సేవ చేసే వారు పాత్రికేయలని, అలాగేసమాజంలో జరిగే మంచి చెడులను ప్రజలకు చేరవేస్తూ లాభాపేక్ష లేకుండా సమాజం కోసం పనిచేసేవారు పాత్రికేయలని వారికీ అందుబాటులో ఉండేలా కార్యాలయం ఏర్పాటు చేసుకోవడం హర్షనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మేడిపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు చింతకింది లక్ష్మీపతి, గౌరవ అధ్యక్షులు దయాకర్, ప్రధాన కార్యదర్శి మార్గం మహేష్ ఉపాధ్యక్షులు పుల్లూరి దేవయ్య, ఎండి రహీం, సహాయ కార్యదర్శి వజ్రలింగం, ప్రచార కార్యదర్శి కుందారపు ప్రభాకర్, ట్రెజరర్ మల్లేశం గౌడ్, సీనియర్ పాత్రికేయులు ఆంజ నేయులు, కార్యవర్గ సభ్యులు, రాంరెడ్డి, ఎండి. రఫీ, గణేష్, చిరంజీవి, అశోక్, నరేష్, ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## కల్లూరు మోడల్ స్కూల్ ను సందర్శించిన ఎమ్మెల్యే సంజయ్



**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :** మండలంలోని కల్లూరు గ్రామ శివారులో గల ఆదర్శ మోడల్ స్కూల్ ను కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కుమార్ మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో గల వివిధ సమస్యలపై ఆరా తీశారు..సంబంధిత సమస్యలపై అధికారులతో మాట్లాడారు. స్కూల్ లో విద్యార్థుల బాగోగులు వారిని అడిగి స్వయంగా తెలుసుకున్నారు.అనంతరం స్కూల్ లో డిజిటల్ పాఠ్యాంశాల తీరును విద్యార్థులతో కలిసి పాఠాలను విన్నారు.పాఠశాలకు ఒక బస్ నడుస్తుందని విద్యార్థినులను వివరించిగా ఆర్టీసి డిపో మేనేజర్తో పాఠశాల టైమింగ్స్ ని బట్టి ఇంకో బస్ నడపాలని తెలిపారు.స్కూల్ లో ఎలక్ట్రిసిటీ సమస్య ఉన్నందువల్ల ఎలక్ట్రిసిటీ ఏడితో, హాస్టల్ లో వాటర్ టాయిలెట్స్ సమస్య ఉన్నదని వివరించిగా స్పెషల్ ఆఫీసర్ రజితతో మాట్లాడి ఇట్టి సమస్యను త్వరితగతన పూర్తి చేయాలని కోరారు.. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ అధ్యక్షులు దారిశెట్టి రాజేష్, మాజీ సర్పంచ్ అంజయ్య, మాజీ ఉపసర్పంచ్ రాకేష్ తదితరులు ఉన్నారు..




## జెండా ఆవిష్కరణ దినోత్సవ వేడుకలు

కోరుట్ల టౌన్, ప్రభాత వార్త :



పట్టణంలోని సాయి జీనియస్ హై స్కూల్ లో భారత జాతీయ జెండా ఆవిష్కరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చౌకి రమేష్ మాట్లాడుతూ జాతీయ పతాకాన్ని 1947 వ సంవత్సరం లో రాజ్యాంగం ఆమోదించింది. మన తిరంగా( మూడు రంగుల) జెండా యొక్క ప్రాముఖ్యతను గురించి పిల్లలకు వివరించారు. మన జాతీయ పతాకాన్ని పింగళి వెంకయ్య రూపొం దించారని, దీనిలో మూడు రంగులు, మధ్యలో అశోక చక్రం,యొక్క ప్రాధాన్యతను గురించి పిల్లలకు వివరించారు. ఇట్టి కార్యక్రమంలో భాగంగా పిల్లలకు ఉపన్యాస, వ్యాసరచన పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యుత్ టవర్ల పరిశీలన

కోరుట్ల, ప్రభాతవార్త :



కోరుట్ల పట్టణ శివారులో నూతనంగా ఏర్పాటు చేసిన 33 కెవి వల్లంపల్లి, కోనరావుపేట్ పీడర్ల టవర్లను జిల్లా విద్యుత్ శాఖ అధికారి బి సుదర్శన్, మెట్పల్లి డిఎస్పి రాములు ఆధ్వర్యంలో పరిశీలించి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుమారు 20 లక్షలతో 17 ఫీడర్ల పోల్స్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అనంతరం వినాయక విగ్రహ తయారీదారులకు సూచనలు చేసి ప్రతి ఒక్కరు షెడ్లలో వైరింగ్ తనిఖీలు చేసుకోవాలని సూచించారు. వినాయకుల తరలింపు సమయంలో తగిన జాగ్రత్తలు పాటిస్తూ విద్యుత్ సిబ్బందికి సహ కరించాలన్నారు. సుమారు 30 మంది నిర్వాహకులకు నోటీసులను అంద జేశారు. ఈ కార్యక్రమంలో మెట్పల్లి డి ఈ మధుసూదన్, డిఈ టెక్నికల్ గంగారం, ఎడిఈ రఘుపతి, ఏఈలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

**కోరుట్ల, ప్రభాతవార్త :** పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కుమార్ మంగళవారం పంపిణీ చేశారు. కోరుట్ల మండలానికి



చెందిన 4 లక్షల 56వేల 5వందల విలువగల 24 సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు దారిశెట్టి రాజేష్, చీటి వెంకట్రావు,పహీం లతోపాటు పలువురు మాజీ సర్పంచులు, ఎంపిటిసిలు, మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ఎంపీ వినోద్ కుమార్ జన్మదిన వేడుకలు

**కొడిమ్యాల, ప్రభాతవార్త:**

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని పూడూరు గ్రామ ప్రధాన చౌరస్తాలో మంగళవారం రోజున బిఆర్ఎస్ పార్టీ కొడిమ్యాల మండల శాఖ ఆధ్వర్యంలో కరీంనగర్ పార్లమెంట్ మాజీ సభ్యులు బోయినపల్లి వినోద్ కుమార్ 66వ జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షులు పునుగోటి కృష్ణారావు హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక భూమిక పోషించి, కరీంనగర్ పట్టణాన్ని స్మార్ట్ సిటీలో చేర్పించుటకు వారు చేసిన కృషి మరువలేనిది అన్నారు. కెసిఆర్ కుడి భుజంలా ఉంటూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకత గురించి వివరిస్తూ దేశంలోని అన్ని పార్టీలను ఒప్పించిన మహా మేధావి అని కొనియాడారు. వినోద్ కుమార్ గారు కొండగట్టు ఆంజనేయస్వామి, వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆశీస్సులతో నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉండి తెలంగాణ రాష్ట్రానికి కరీంనగర్ జిల్లాకు మరింత సేవ చేసే భాగ్యం ఆ భగవంతుడు కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పులి వెంకటేశ్ గౌడ్, తిరుమలాపూర్ సింగిల్ విండో చైర్మన్ పోలు రాజేందర్, తాజా మాజీ మల్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ కోరండ్ల నరేందర్ రెడ్డి, కొడిమ్యాల సింగిల్ విండో డైరెక్టర్ పర్లపల్లి ఆనందం, పూడూరు గ్రామ శాఖ అధ్యక్షులు ఈదురి అబ్రహం, మాజీ మండల పార్టీ అధ్యక్షులు గుండు హన్మయ్య, చింతపంటి ఆదయ్య, మాజీ సర్పంచులు



వొల్లాల లింగాగౌడ్, ఏగుర్ల తిరుపతి, గరిగంటి మల్లేశం, చెట్ పల్లి హరేందర్, బొడ్డు రమేష్,పిల్లి మల్లేశం, నరేష్, మాజీ రైతు బంధు సమితి అధ్యక్షులు ల్యాగల రాజేశం, తాజా మాజీ డైరెక్టర్లు సురేష్ రావు, బీరయ్య, వివిధ గ్రామాల పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కొత్తూరి స్వామి, ఆకునూరి మల్లయ్య, చెల్ల లక్ష్మణ్, నీలగిరి విద్యాసాగర్ రావు, మహిళా విభాగం నాయకురాలు గాదే స్రవంతి, రైతు విభాగం అధ్యక్షులు బండి రాజేందర్ గౌడ్, బీసీ విభాగం మండల అధ్యక్షులు కుంట మల్లేశం, మండల కార్యదర్శులు రమేష్ గౌడ్, రాజ్ పాల్, బీసీ విభాగం ప్రధాన కార్యదర్శి ఎండ్రికాయల శ్రీనివాస్, నాయకులు ఈ దూరి మహేష్, రాచకొండ చంద్రమోహన్, ఎండి ఆశీం, వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కుటుంబానికి పరామర్శ

**బీర్‌పూర్ ప్రభాతవార్త**



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం రేకులపల్లి గ్రామానికి చెందిన కడ ధనుష్ ప్రమాదవశాత్తు మరణించగా విషయం రేకులపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు యువ నాయకుడు అఖిల్ గౌడ్ ద్వారా తెలుసుకున్న మాజీ మంత్రి జీవన్ రెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ప్రమాదం జరిగిన సంఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు ప్రమాదం జరగడం చాలా బాధాకరమని వారి కుటుంబాన్ని ఓదార్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుభాష్ యాదవ్ ,రామచంద్రారెడ్డి , సీనియర్ కాంగ్రెస్ నాయకులు జితేందర్ యాదవ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నాయకులు అఖిల్ గౌడ్, మొండయ్య, భూమరావు జాడి నగేష్ మరియుమల్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు జోగి రెడ్డి, శ్రీనివాస్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## జూనియర్ సివిల్ కోర్టు ఏర్పాటు చేయాలి

*గూడూరు, జూలై 22, ప్రభాతవార్త*



గూడూరులో జూనియర్ సివిల్ కోర్టు ఏర్పాటుకు చర్యలు తీసు కోవాలని మండలానికి చెందిన పలువురు విజ్ఞప్తి చేసారు. ఈమేరకు జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యులు జాటోతు హుసేన్ నాయక్‌ను వారు మంగళవారం మచ్చర్ల శివారులోని అతని ఇంటి వద్ద కలిసి వినతిపత్రం అందజేసారు. ఏజెన్సీ ప్రాంతాలుగా ఉన్న గూడూరు, కొత్తగూడ, గంగారం మండలాలను పరిగణనలోకి తీసుకొని గూడూరు కేంద్రంగా ఈ కోర్టును ఏర్పాటు చేస్తే కక్షిదారులకు ఎంతో సౌకర్యంగా ఉంటుందన్నారు. ఈ మూడు మండలాలకు సంబంధించి మహబూబాబాద్ కోర్టులో రెండు వేలకు పైగా కేసులు నడుస్తున్నాయని, కొత్తగూడ, గంగారం మండల ప్రజలు కోర్టు పనుల నిమిత్తం మహబూబాబాద్ వెళ్లాలంటే దూర భారాన్ని భరించాల్సి వస్తున్నదని వారు పేర్కొన్నారు. ఈ ఇబ్బందులను ధృష్టిలో ఉంచుకొని ప్రజల సౌకర్యం ధృష్ట్యా కేంద్ర న్యాయశాఖ, రాష్ట్ర హైకోర్టు రిజిస్ట్రీ ద్వారా మండల కేంద్రంలో జూనియర్ సివిల్ కోర్టు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని వారు హుసేన్‌నాయక్‌ను అభ్యర్థించారు. మండలానికి చెందిన మాజీ ప్రజాప్రతినిధులు చెల్పూరు వెంకన్న, వాంకుడోతు మోతీలాల్, భూక్య వెంకన్న, బానోతు రామన్ననాయక్, అడ్వకేట్ భూక్య సురేష్‌నాయక్‌లు ఉన్నారు.

## తుంగూర్ విద్యార్థులకు మద్రాస్ ఐఐటీ కోర్సులు

**బీర్ పూర్ ప్రభాత వార్త**

మద్రాస్ ఐఐటీ చేపట్టిన స్కూల్ కాన్సెప్ట్ కార్యక్రమానికి జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం తుంగూర్ గ్రామానికి చెందిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎంపికైంది. పాఠశాలలోని డిజిటల్ తరగతి గదులు పాఠశాల పనితీరును పరిశీలించిన ఐఐటీ మద్రాస్ బృందం తుంగూర్ పాఠశాలను భాగస్వామిగా ఎంపిక చేసిందని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు భాస్కర్ రెడ్డి తెలిపారు. దీని ద్వారా ఆసక్తి ఉన్న పదో తరగతి విద్యార్థులకు డేటా సైన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఏరోస్పేస్, ఎలక్ట్రానిక్ సిస్టం వంటి 10 అంశాల్లో కోర్సులను బోధించనున్నారు, వీటి గురించి పాఠశాలలో విద్యార్థులకు డిజిటల్ బోర్డు వివరిస్తున్న ఉపాధ్యాయుడు కుమారస్వామి. ఐఐటీ మద్రాస్ రూపొందించిన కోర్సులతో విద్యార్థులు సాంకేతికత అంశాలను ప్రయోగాత్మకంగా నేర్చుకోగలరని భాస్కర్ రెడ్డి వివరించారు. ఈ సందర్భం గా తుంగుర్ పాఠశాల ను ఐఐటీ మద్రాస్ కోర్సులకు అనుసందంగా ఉండేందుకు కృషి చేసినటునటువంటి పాఠశాల అధ్యాపక బృందాన్ని తుంగుర్ ప్రజలు, యువకులు, మాజీ ప్రజప్రతినిధులు అభినందించారు.

## దాశరథి సాహిత్యం తెలంగాణకు మణి హారం

◆ **కళాశ్రీ అధినేత గుండేటి రాజు**

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త**

తెలంగాణ కవి, నా తెలంగాణ కోటి రత్నాల వీణ అని చాటి చెప్పిన మహాకవి స్వర్గీయ దాశరథి కృష్ణమాచార్య శత జయంతి ఉత్సవాల సందర్భంగా మంగళవారం స్థానిక దేవిశ్రీ గార్డెన్ జగిత్యాల లో ఏర్పాటు చేసిన జయంతి కార్యక్రమంలో కళాశ్రీ అధినేత గుండేటి రాజు మాట్లాడుతూ దాశరథి సాహిత్యం ముందు తరాలకు ఆదర్శమని, ఆనాడు నిజాం నిరంకుశ పాలనపై తన రచనలతో ప్రశ్నించిన కవి కేసరి దాశరథి, నేడు రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా శత జయంతి వేడుకలు నిర్వహించడం హర్షణీయమని కొనియాడారు. దాశరథి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కవులు దాశరథి సాహిత్యం పై కవితాగానం ఆలపించారు. ఈ కార్యక్రమంలో కళాశ్రీ అధినేత గుండేటి రాజు, ప్రధాన అడ్మిన్ అయిత అనిత, లక్కారాజు శ్రీలక్ష్మి ్ర, ములస్తం లావణ్య, మద్దెల ప్రభాకర్, ఓదెల గంగాధర్, సవిత కంకటి, రుద్రాంగి రాధ, రుద్రాంగి రమాదేవి, రుద్ర మాణిక్యం, డాక్టర్ శ్యామ్ సుందర్ తదితరులు పాల్గొన్నారు.

## చదరంగంలో ప్రతిభ చాటిన కోదాడ క్రీడాకారుడు

*కోదాడ, జూలై 22, ప్రభాతవార్త:*

ఈనెల 20న నల్లగొండ జిల్లా కేంద్రంలో జరిగిన ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి విద్యార్థుల చదరంగం పోటీలలో పట్టణానికి చెందినపశ్య జతిన్ రెడ్డి ప్రథమ బహుమతి సాధించినట్లు విద్యార్థి తండ్రి పశ్య నవీన్ రెడ్డి మంగళవారం తెలిపారు. అండర్ 11 బాలుర విభాగంలో ఈ బహుమతి సాధించినట్లు ఆయన తెలిపారు. విజేతలకు నల్గొండ జిల్లా చెస్ అసోసియేషన్ సెక్రెటరీ కె. కరుణాకర్ రెడ్డి , ఛీప్ అడ్వైసర్ యం. విశ్వ ప్రసాద్ లు బహుమతులు, ట్రోఫీ అందజేశారు. జతిన్ రెడ్డిని పట్టణానికి చెందిన పలువురు రైస్ మిల్లర్లు, కమీషన్ వ్యాపారులు, పుర ప్రముఖులు అభినందించారు.




## ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌కు ఉద్యోగులు అభినందనలు

**జగిత్యాల రూరల్ ప్రభాతవార్త**



జగిత్యాల మండలం రూరల్ చర్లపల్లె గ్రామ అధికార పర్యటన సందర్భంగా మంగళవారం పశు వైద్య పశుసంవర్ధక శాఖ ఉద్యోగుల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ లకు బొకేతో అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో కల్లెడ ప్రాథమిక పశువైద్య కేంద్రం వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ వాసు పావని పొలాస పశువైద్య ఉపకేంద్రం వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్ కందుకూరి పూర్ణచందర్ అంతర్గామ పశు వైద్య ఉపకేంద్రం లైవ్ స్టాక్ అసిస్టెంట్ ఎలిగేట్ రవీందర్ గుట్రాజ్ పల్లి మాజీ సర్పంచ్ బాలముకుందం ఎంపీడీవో ఎన్ రమాదేవి పలువురు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వన మహోత్సవ కార్యక్రమం

**కొడిమ్యాల, ప్రభాతవార్త:**



జగిత్యాల జిల్లా మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో మంగళవారం రోజున వన మహోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ప్రిన్సిపాల్ వేణు సమక్షంలో కళాశాల ఆవరణలో వివిధ రకాల పూల మొక్కలు, పండ్ల మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి బండ్ల భాస్కర్, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొని మొక్కలు నాటారు.

## పెళ్లి పేరుతో మైనర్ బాలికను కిడ్నాప్ చేసిన యువకుడి అరెస్ట్

**బీర్‌పూర్ ప్రభాతవార్త**

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలానికి చెందిన మైనర్ బాలికను జగిత్యాల జిల్లా కేంద్రానికి చెందిన నవీద్ ఖాన్ ఇన్ స్టాగ్రామ్ ద్వార పరిచయం చేసుకుని పెళ్లి పేరుతో కిడ్నాప్ చేసి హైదరాబాద్ కు తీసుకువెళ్లిన ఘటన జిల్లా కేంద్రంలో తేదీ 20 తేదీ న జరిగింది. మైనర్ బాలిక కిడ్నాప్ కేసులో బీర్పూర్ పోలీస్ స్టేషన్లో కేసు రిజిస్టర్ చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు . ఈ కేసులో చాకచక్యంగా వ్యవహరించిన పోలీసులు కిడ్నాప్ చేసిన యువకుడిని తేదీ 22 తేదీ న అరెస్టు చేసి జగిత్యాల జిల్లా కోర్టు ముందు హాజరు పరచగా గౌరవ కోర్టు 14 రోజుల జ్యుడిషియల్ రిమాండ్ విధించిందని జగిత్యాల రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ దామెర సుధాకర్ , బీర్పూర్ ఎస్ఐ రాజు తెలిపారు .అమాయక మైనర్ బాలికలను సోషల్ మీడియా ద్వారా ట్రాప్ చేస్తున్న యువకుల పై కఠిన చర్యలు తీసుకుంటామని, సోషల్ మీడియాను సమాజ హితం కోసం, వ్యక్తి జ్ఞానం పెంపు కోసం ఉపయోగించాలి కానీ అమాయకపు బాలికల జీవితాలను నాశనం చేయడం కోసం మరియు యువకులు వారి జీవితాలు నాశనం చేసుకోవడం కోసం ఉపయోగించకూడదని హెచ్చరించారు. పిల్లలు వాడుతున్న సోషల్ మీడియా పట్ల తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలని బీర్పూర్ మండల ఎస్సై రాజు మండల ప్రజలకు సూచించారు.

## సింగిల్ విండో చైర్మన్ జన్మదిన వేడుకలు

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



మండలంలోని తిమ్మాపూర్ గ్రామానికి చెందిన సింగిల్ విండో చైర్మన్ బాస శ్రావణ్ జన్మదిన వేడుకలు మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు చికెన్ తో కూడిన మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేశారు. అలాగే విద్యార్థులకు పండ్లను పంపిణీ చేసి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామానికి చెందిన బైర మనోజ్, ఆకుల గోపాల్, బాస లింగన్న, బోడ రాజు, ఒడ్నాల రంజిత్, నేరెళ్ల శ్రీనివాస్, విష్ణు, మారుతి, తదితరులు పాల్గొన్నారు.

### భద్రతా జాగ్రత్తలతో

## కార్మికుల ప్రాణానికి రక్ష

### ◆ఎన్పీడీసీఎల్ ఎస్ఈ సుదర్శనం

మెట్ పల్లి, ప్రభాతవార్త:



విది నిర్వహణలో భాగంగా విద్యుత్ సంస్థ లో పని చేసే ప్రతీ కార్మికుడు విధిగా భద్రతా ప్రమాణాలు పాటిస్తే తమ ప్రాణాలకు రక్ష అని, అందుకు తగిన జాగ్రత్తలు తీసుకొని లైన్లలో పనులు నిర్వహించాలని జగిత్యాల జిల్లా ఎన్పీడీసీఎల్ ఎస్ఈ సుదర్శనం పేర్కొన్నారు. మెటుపల్లి లో మంగళవారం ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో మల్లాపూర్, మెటుపల్లి రెండు సబ్ డివిజన్ల విద్యుత్ సిబ్బంది, కార్మికులకు భద్రతా ప్రమాణాల గురించి అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్మికులు పనులకు ఉపక్రమించే ముందు ప్రతీ కార్మికుడు హెల్మెట్, సేఫ్టీ బెల్ట్, ఎర్త్ డిశ్చార్జ్ రాడ్, ఇండక్షన్ టెస్టర్ తప్పనిసరిగా వాడాలని, జగిత్యాల జిల్లాను విద్యుత్ ప్రమాద రహిత జిల్లాగా రూపుదిద్దాలని, తమ ప్రాణాలే కాకుండా ఇతరుల ప్రాణాల రక్షణకు కంకణం కట్టుకోవాలని దిశానిర్దేశం చేశారు. ఎవరైనా రక్షణ జాగ్రత్తలు తీసుకోనట్లు ఫోటో పంపిస్తే రూ.3 వేల జరిమాన, వారి జీతం నుండి కట్ చేసి ఎన్పీడీసీఎల్ చారిటీ అకౌంట్ కు విరాళంగా పంపుతామని హెచ్చరించారు. ఈసమావేశంలో మెటుపల్లి డీఈ మధుసూదన్, డీఈ టెక్నికల్, సేఫ్టీ ఆఫీసర్ గంగారాం, ఏడీఈ మనోహర్, ఏఈలు రవి, ప్రదీప్, అజయ్, వినీత్, సతీష్, సంతోష్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ట్రేడ్ లైసెన్స్ వసూళ్ల పై ప్రత్యేక దృష్టి సారించండి

### బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్

*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*

ట్రేడ్ లైసెన్స్ వసూళ్ల పై ప్రత్యేక దృష్టి సారించాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అన్నారు. మంగళవారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని కమిషనర్ ఛాంబర్ లో శానిటేషన్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ట్రేడ్ లైసెన్స్ వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించి నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవాలని, ప్రతి వార్డులో ఇద్దరు జవాన్లు మాత్రమే విధులు నిర్వహించాలని, అంతకుమించి ఎక్కువమంది జవాన్లు ఉంటే వారిని ఇతర అవసరాల కోసం వినియోగించు కోవాలని సి ఏం హెచ్ ఓ ను ఆదేశించారు. బయోమెట్రిక్ అటెండెన్స్ ను నాలుగు సార్లు క్రమం తప్పకుండా వేసేలా చూడాలని, ప్రభుత్వ పారిశుద్ధ్య సిబ్బంది కి బదిలీ వర్కర్ గా అవకాశం లేదని, ఔట్సోర్సింగ్ సిబ్బంది ఎవరైనా అచేతన స్థితి లో ఉంటే వారి కుటుంబ సభ్యుల ఆమోదం మేరకు అధికారులు పరిశీలించి బదిలీ వర్కర్ గా అవకాశం కల్పిస్తారని ఈ సందర్భం గా కమిషనర్ అన్నారు. ఈ కార్యక్రమం లో సి ఏం హెచ్ ఓ డా. రాజారెడ్డి ఏం హెచ్ ఓ డా. రాజేష్ సానిటరీ సూపర్ వైజర్ లు భాస్కర్ నరేందర్ తో పాటు సానిటరీ ఇన్స్పెక్టర్ లు తదితరులు పాల్గొన్నారు.

## మెట్‌పల్లి క్లబ్ రిజిస్ట్రేషన్ రద్దుకై కలెక్టర్‌కు పిర్యాదు

మెట్‌పల్లి, ప్రభాతవార్త:



మెట్ పల్లి క్లబ్ అక్రమ రిజిస్ట్రేషన్ రద్దు చేయాలని క్లబ్ సభ్యుల వారసులు మంగళవారం జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ను జిల్లా కేంద్రంలో కలిసి పిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈసందర్భంగా క్లబ్ సభ్యుల వారసులు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జెట్టి లింగం ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా కలెక్టర్ ను కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగిందని, కొంతమంది సిండికేట్ గా ఏర్పడి క్లబ్ ఏరియాలో ఒక గజానికి ఉన్న ధర కన్నా తక్కువ ధరకు విక్రయించినట్లు చూపించి, మిగతా డబ్బును పంచుకోవడం జరిగిందని, క్లబ్ లో సభ్యత్వం ఉన్న సభ్యులు చనిపోయిన వారికి రూ. 30000/ చెల్లిస్తామని అంటూ, ప్రస్తుతం ఉన్న సభ్యునికి లక్ష రూపాయలు అంటూ ఇవ్వడానికి సిండికేట్ సభ్యులు నిర్ణయించడం జరిగిందని, తక్షణమే ఆ రిజిస్ట్రేషన్ రద్దు చేయాలని శాశ్వత సభ్యుల వారసులముగా కలెక్టర్ ను కోరడం జరిగిందని తెలిపారు. ఈకార్యక్రమంలో దొంతుల వెంకటేశ్వర్లు, కాశిరెడ్డి భాస్కర్ రెడ్డి, బర్ల అర్జున్, వన్నెల పవన్, తదితరులు పాల్గొన్నారు.

## మజీదుకు నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యేకు వినతి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ని ఎమ్మెల్యే క్వార్టర్లో మంగళవారం కలిసిన జగిత్యాల ఇంతేజామీ మజీద్ ఏ హమీదియా కమిటీ సభ్యులు. జగిత్యాల పట్టణంలో 13వ వార్డులోని హమీదియ మజీద్ నిర్మాణ పనులకు నిధులు మంజూరు చేయాలని వినతిపత్రాన్ని అందజేయగా సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే నిధుల మంజూరుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్ , మైనార్టీ సీనియర్ నాయకులు అబ్దుల్ ఖాదర్ ముజాహిద్, సీనియర్ నాయకులు ఆడువాల లక్ష్మణ్, 13 వ వార్డు మైనార్టీ నాయకులు కుతుబుద్దీన్, షాజీ ఫిరోజ్, ఇమ్రాన్ ఖాన్, అహ్మద్ పాషా ,కాజా షరీఫ్, ఎండి ఇమ్రాన్ పాషా, అంజాద్, సల్మాన్, అమీర్, షారు ,అప్సర్, బాబర్, సమీయుల్లా ,అబిద్, రెహాన్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సైన్స్ కాంగ్రెస్ సన్నాహక సమావేశం

*ఎడ్యుకేషన్ కేయూ, జూలై 22 ప్రభాతవార్త :*

ఆగష్టు నెలలో 19-21తేదీలమధ్య, కాకతీయ విశ్వవిద్యాలయంలో తెలంగాణా సైన్సు కాంగ్రెస్ సమావేశ నిర్వహణ సన్నాహక సమావేశంలు విశ్వవిద్యాలయంలో నిర్వహిస్తున్నారు. వివిధ విభాగాల డీన్‌లు, సైన్సు విభాగాల టీచర్‌లు డీన్ అకాడమిక్ ఆడిట్ కార్యాలయంలో సమావేశం అయ్యారు. ఎడ్‌సెట్ కార్యాలయంలో ప్రింట్, ఎలక్ట్రానిక్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. తెలంగాణా సైన్సు కాంగ్రెస్ విజయవంతం కావటంలో ప్రతి ఒక్కరు పాల్గొనవాలని ఆచార్య బి. వెంకట్రామరెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో ఆచార్య జి.హనుమంత్, ఆచార్య ఎం.శ్రీనివాస్, ఆచార్య ఎన్.రామనాద్ కిషన్, ఆచార్య ఆర్.మల్లికార్జున రెడ్డి, డాక్టర్ ఎం.స్వర్ణలత, విశ్రాంత ఆచార్యులు ఆచార్య ఎస్. జగన్నాథస్వామి, ఆచార్య వి.రవీందర్, ఆచార్య సిహెచ్.సమ్మయ్య, ఆచార్య ఎన్.రామస్వామి, ఆచార్య ఈ.రాంరెడ్డి, ఆచార్య ఎస్.రాంరెడ్డి పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త

## మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌ను కలిసిన మెట్పల్లి కాంగ్రెస్ నాయకులు

మెట్పల్లి అర్బన్, ప్రభాతవార్త :



మెట్పల్లి పట్టణ కాంగ్రెస్ నాయకులు హైదరాబాద్ సచివాలయం లో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను మంగళవారం టీపీసీసీ డెలిగెట్ సుజిత్ రావు ఆధ్వర్యంలో మెట్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ మర్యాద పూర్వకంగా కలిసి కోరుట్ల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని విన్నవించగా మంత్రి లక్ష్మణ్ సానుకూలంగా స్పందిస్తూ ఎలాంటి అభివృద్ధికైనా నిధుల కొరత లేకుండా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ సెల్ జాయింట్ కోఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి, మొగిలిపేట మాజీ వీడీసీ చైర్మన్ మహబూబ్ ఖాన్, ముత్యంపేట వీడీసీ చైర్మన్ దామ రాజేష్, వీడీసీ వైస్ చైర్మన్ ముసా చిన్న రాజాం, వంగ అశోక్ యాదవ్ తదితరులు ఉన్నారు.

## ఉపాధ్యాయునికి ఘన సన్మానం

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



మండలంలోని వర్షకొండ ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న రమేష్ తెలంగాణ రాష్ట్ర తరఫున ఢిల్లీలో 15 రోజులు శిక్షణ కార్యక్రమాన్ని ద్విగిజయంగా ముగించుకొని తిరిగి వచ్చిన సందర్భంగా ఉపాధ్యాయునికి చాలువాతో ఘన సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ విజయభాస్కర్, మాజీ ఎంపీటీసీ పొనకంటి వెంకట్, జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న బాలాజీ నగర్ శ్రీ రేణుకాఎల్లమ్మదేవి పుష్పాలంకరణ

*జనగామ కల్చరల్, జూలై 22 ప్రభాతవార్త :*

జనగామ జిల్లాకేంద్రంలోని బాలాజీనగర్ మూడో వార్డులో వెలిసిన శ్రీ రేణుకఎల్లమ్మ తల్లికి ఆషాడమాసం చివరి మంగళవారం సందర్భంగా అర్చకుడు మారుపాక శ్యాం ప్రసాద్ వేదమంత్రోచ్చరణల నడుమ పుష్పాభిషేకం భక్తులను ఆకట్టుకునే విధంగా అత్యంత వైభవంగా నిర్వహించారు. తులసి, చామంతి, మల్లెలు, కనకాంబరాలు, రోజా, తామర, మొగలిరేకులు వంటి పూలు అమ్మవారికి సమర్పించి భక్తులు తన్మయత్వం చెందారు. ప్రకృతిమాత పులకరించి ఎలాంటి వైపరీత్యాలు తలెత్తకుండా అమ్మవారు కరుణిస్తారని పాడి పంటలు సమృద్ధిగా ఉండాలని, ప్రతిఇంట సుఖసంతోషాలు వెల్లివిరియాలని, అందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని వేడుకున్నారు. మహిళా భక్తులు బోనాలు, సారె సమర్పించారు. అధికసంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు.

## టెక్స్ టైల్ పార్క్ లో ఒకరోజు బందు విజయవంతం

తంగళ్లపల్లి,ప్రభాతవార్త..

టెక్స్ టైల్ పార్క్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం,అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవడంలో భాగంగా చేపట్టిన ఒకరోజు బందు సందర్భంగా టెక్స్ టైల్ పార్క్ లో పనిచేస్తున్న కార్మికులందరూ స్వచ్ఛందంగా పనులు బంద్ చేసి పార్కు గేటు వద్ద ధర్నా చేపట్టారు.ఈ మేరకు పోలీసులు వచ్చి ధర్నాను విరమించాలని కోరగా జిల్లా ఏడి వచ్చి సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చేవరకు ధర్నా కొనసాగుతుందని అక్కడే బైఠాయించారు.దీంతో చేనేత జౌళి శాఖ ఏడి రాఘవరావు ధర్నా వద్దకు వచ్చి కార్మికుల సమస్యలు తెలుసుకుని వినతిపత్రం తీసుకొని సమస్యలను పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో కార్మికులు ధర్నా విరమించారు.ఈ సందర్భంగా సిఐటియు పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కోడం రమణ హాజరై మాట్లాడుతూ ఒకప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే మొట్టమొదటిది అయిన సిరిసిల్ల పార్క్ లో ప్రభుత్వం,అధికారులు,యజమానులు అనుసరిస్తున్న విధానాల వలన కార్మికులు అనేక సమస్యలతో సతమవుతున్నారన్నారు.కార్మికుల సమస్యలను అనేకసార్లు ప్రభుత్వం , అధికారులు , యజమానుల దృష్టికి తీసుకెళ్లిన పరిష్కరించకపోవడం వల్లనే ఈరోజు ఒకరోజు బందు ధర్నా కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని ఇప్పటికైనా ప్రభుత్వం అధికారులు వెంటనే స్పందించి కార్మికులకు నష్టం జరగకుండా 2023 సంవత్సరం 10 శాతం యారన్ సబ్సిడీని తగ్గించకుండా ఒక మీటర్ కు 1 42 పైసల చొప్పున అందించాలని , త్రిఫ్ట్ పథకానికి సంబంధించి కార్మికులకు రావాల్సిన డబ్బులను వెంటనే కార్మికుల ఖాతాలలో జమ చేయాలని , టెక్స్టైల్ పార్కులో ఉత్పత్తి చేస్తే ప్రభుత్వ , ప్రైవేటు వస్త్రాలకు కార్మికులకు మెరుగైన వేతనాలు వచ్చే విధంగా కూలీ పెంచి నిర్ణయించాలని , టెక్స్టైల్ పార్కులో మూతపడ్డ పరిశ్రమలు తెరిపించి పూర్తిస్థాయిలో పరిశ్రమలు ప్రారంభించే విధంగా చర్యలు తీసుకొని కార్మికులకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు ఈరోజు ధర్నా సందర్భంగా ఏడి గారు ఇచ్చిన హామీ ప్రకారం వారం రోజుల్లోగా సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని లేకుంటే రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేపడతామని అవసరమైతే నిరవధిక సమ్మెకు కూడా వెళతామని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో టెక్స్ టైల్ పార్క్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు కూచన శంకర్,జెల్ల సదానందం,ఆడెపు రవి,సంపత్, రాజమల్ల,శ్రీకాంత్,ఆంజనేయులు,కనుకయ్య, వం , రామచం( దం,వెంకటేశం,అంబదా స్,రవి,రాజేష్ , నరేష్,పాషా,లక్ష్మణ్,మనోహర్,రంగయ్య , మార్కండేయ,కార్మికులు తదితరులు పాల్గొన్నారు..



## సకల సౌఖర్యాలతో ఆసుపత్రి నిర్మాణం

ఇల్లంతకుంట,ప్రభాతవార్త

ప్రజలకు అందుబాటులో సర్కార్ వైద్యాన్ని అందించాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ ఉద్దేశమని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. మండల కేంద్రంలో 12 కోట్లతో నిర్మించబోయే 50 పడకల ఆస్పత్రి నిర్మాణానికి ఆయన మంగళవారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలు వైద్యపరంగా ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని 50 పడకల ఆస్పత్రి కోసం గట్టి కృషి చేశామన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా కేంద్రానికి ఇల్లంతకుంట దూరంగా ఉండటంతో మెరుగైన వైద్యం పొందడంలో మండల ప్రజలు ఇబ్బందులు పడ్డారని,ప్రజల బాధలు గ్రహించి 50 పడకలతో ఆస్పత్రిని నిర్మిస్తే మెరుగైన వైద్యం అందుతుందనే ఉద్దేశంతో నేడు భూమి పూజ చేశామన్నారు. రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ దృష్టికి తీసుకు వెళ్లినప్పుడు సానుకూలంగా స్పందించారన్నారు. ఆస్పత్రి నిర్మాణానికి 12 కోట్ల రూపాయలు, వైద్య పరికరాలు,ఇతర సౌకర్యాల కల్పనకు 5.50 లక్షలు వెరసి 17.50 కోట్ల రూపాయలు కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేశారన్నారు. త్వరలోనే ఆర్థికపరమైన అనుమతులు పొంది నిర్మాణ పనులు వేగవంతం చేస్తామని, వచ్చే సంవత్సరం జూలై మాసంలో నూతన వైద్యశాలను ప్రజల కోసం అందుబాటులోకి తీసుకువస్తామని ఆయన స్పష్టం చేశారు.



## స్థానిక సంస్థల ఎన్నికల్లో సై... అంటున్న బీజేపీ

ముస్తాబాద్, ప్రభాతవార్త



ముస్తాబాద్ మండల కేంద్రంలోని ఏఎంఆర్ ఫంక్షన్ హాల్ లో భారతీయ జనతా పార్టీ ముస్తాబాద్ మండల బిజెపి అధ్యక్షుడు సౌల క్రాంతి కుమార్ స్థానిక సంస్థల ఎన్నికల మండల కార్యకాల సమావేశాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారతీయ జనతా పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామం స్వయం పాలనతో స్వయం సమృద్ధి సాధిస్తేనే అసలైన స్వరాజ్యం సాకారమవుతుందని జాతిపిత మహాత్మా గాంధీ నమ్మారని,పల్లెసీమలే దేశానికి పట్టుగొమ్మలు అని అభివర్ణించారు.రాష్ట్రంలోని గ్రామాల్లో గాంధీ ఆశయాలకు పూర్తి భిన్నమైన పరిస్థితి ఉందని స్వయం పాలనకు తూట్లు పొడిచారని స్వయం సమృద్ధి స్ఫూర్తిని దూరం పెట్టారని మహాత్మా గాంధీ ఆశయాలను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా నీరుగారుస్తోందని అన్నారు.గ్రామాభివృద్ధి విషయంలో బీఆర్ఎస్ వైఖరి కాంగ్రెస్ కు భిన్నంగా ఏమీ లేదని,తెలంగాణ ఏర్పడ్డాక అధికారంలోకి వచ్చిన టీఆర్ఎస్ ప్రభుత్వం స్థానిక సంస్థలను నిర్వీర్యం చేసేందుకే ప్రయత్నించిందని గ్రామసభలు నిర్వహించకుండా రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా ఎమ్మెల్యే సిఫార్సుల ద్వారా సంక్షేమ పథకాల లబ్ధిదారులను ఎంపిక చేసిందని అన్నారు.ఫలితంగా రేషన్ కార్డు నుంచి ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద పొందే ఇల్లు వరకు అర్హతలున్న ఎంతోమంది నష్టపోయారని 14వ,15వ ఆర్థిక సంఘం నిధులను సక్రమంగా ఉపయోగించలేదన్నారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గ్రామాభివృద్ధే దేశాభివృద్ధి అని నమ్మి గ్రామాలు స్వయం సమృద్ధి సాధించేందుకు అనేక చర్యలు చేపట్టారన్నారు.కేంద్రంలో బీజేపీ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 14వ ఆర్థిక సంఘం నిధులు నేరుగా గ్రామాలకే ఇచ్చే ఏర్పాటు చేశారని,15వ ఆర్థిక సంఘం సిఫార్సుల మేరకు గ్రామ పంచాయతీతో పాటు మండల, జిల్లా పంచాయతీలకు కూడా నిధులు కేటాయించి వాటిని బలోపేతం చేశారన్నారు

## క్షయ వ్యాధి నిర్మూలనపై అవగాహన

గంభీరావు పేట,ప్రభాతవార్త:

క్షయ వ్యాధి నిర్మూలనపై మంగళవారం గంభీరావుపేట మండలంలో అవగాహన సదస్సు నిర్వహించారు. లింగన్నపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో క్షయ ముక్తభారత్ పై సదస్సు నిర్వహించారు. టి.బి సూపర్వైజర్ మహిపాల్ మాట్లాడుతూ షుగర్, క్యాన్సర్, బీపీ, దీర్ఘకాలిక వ్యాధులు, పొగాకు తీసుకునే వారిలో క్షయ వ్యాధికి గురయ్యే అవకాశాలున్నట్లు తెలిపారు. రెండు వారాలు మించి దగ్గు, జ్వరం, ఆకలి లేకపోవడం, రాత్రిపూట చెమటలు పట్టడం, బరువు తగ్గడం వున్న వారు తక్షణం తేమడ పరీక్షలు చేయించుకోవాల్సిందిగా సూచించారు. 144 మంది పైగా క్షయ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించి అనుమానితులైన 22 మందిని తేమడ నమూనాలను సేకరించి ల్యాబ్ కు పంపించినట్లు తెలిపారు. క్షయ వ్యాధి నిర్ధారణ అయిన వారికి 6 నెలల పాటు పూర్తి ఉచితంగా పరీక్షలు, మందులు అందచేయనున్నట్లు వివరించారు. పోషణ్ అభియాన్ కింద వ్యాధిగ్రస్తులకు నెలకి రూ. 1000 పౌష్టికాహారం కోసం ఇవ్వనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సి హెచ్ రమేష్, సిబ్బంది సీతామహాలక్ష్మీ కృ, శిల్ప భారతి, ఏఎన్ఎం రాజేశ్వరి, విజయాలతో పాటు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



## జాతీయ జెండా దినోత్సవాన్ని పురస్కరించుకుని తిరంగ ర్యాలీ

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



జాతీయ జెండా దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ తిరంగ ర్యాలీని నిర్వహించారు. 300 మీటర్ల భారీ జాతీయ జెండా ప్రదర్శించారు .భారతదేశ గొప్ప వారసత్వం విలువలను ప్రాతినిధ్యం వహించడంలో ప్రాముఖ్యతను ప్రిన్సిపాల్ రాజు రెడ్డి జాతీయ జెండా యొక్క ప్రాముఖ్యతను వివరించారు . ఈ కార్యక్రమం జాతీయ జెండా చరిత్ర మరియు ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు , పట్టణ ప్రజలకు అవగాహన కల్పించడం, భారతదేశ జాతీయ చిహ్నాల పట్ల లోతైన ప్రశంసలను పెంపొందించడం లక్ష్యంగా ర్యాలీ నిర్వహించడం జరిగిందన్నారు.

## ప్రగతి శుభోదయం పాఠశాలలో ఘనంగా బోనాల పండుగ



సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

పట్టణంలోని ప్రగతి శుభోదయం ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యానగర్ సిరిసిల్లలో మంగళవారం ఘనంగా బోనాల పండుగ నిర్వహించారు.పాఠశాల కరెస్పాండెంట్ శ్రీనివాస్ మాట్లాడుతూ హైదరాబాదులో ఉన్నటువంటి మిలిటరీ సైన్యాన్ని భద్రతలో భాగంగా మధ్యప్రదేశ్ లోనికి ఉజ్జయినికి పంపడం జరిగింది సైన్యము ఉజ్జయినిలో న్నప్పుడు హైదరాబాదులో ప్లేగు వ్యాధి సంభవించినది అనేది సమాచారము మిలిటరీ హైదరాబాదులో ప్లేగు వ్యాధి తగ్గినట్లయితే మహంకాళి అమ్మవారిని కొలుచుకుంటామని మొక్కుకోవడం జరిగింది వారు అనుకున్నట్టుగానే ప్లేగు వ్యాధి తగ్గినది మధ్యప్రదేశ్ నుండి తిరిగి రాగానే మహంకాళి అమ్మవారిని హైదరాబాదులో నెలకొల్పుకొని అప్పటినుండి అమ్మవారిని పూజించడం జరుగుతుంది. చరిత్ర చెబుతుంది మన తెలంగాణ రాష్ట్రము ఏర్పడ్డ తర్వాత రాష్ట్ర పండుగగా ప్రభుత్వ నిర్వహించడం జరుగుతుందన్నారు . ఆషాడ మాసంలో జరుపుకునే పండుగఅమ్మవారిని తన తల్లి గారి ఇంటికి తీసుకుపోగా పోతరాజు భద్రత చూడడం జరుగుతుందన్నారు. బోనంలో బెల్లము పసుపు పాలు పెరుగు నెయ్యి కలిపి నైవేద్యాన్ని అమ్మవారికి సమర్పిస్తారు కూడా క్రిమి కీటకాలను దూరంగా ఉంచడం జరుగుతుంది అన్నారు.

## ప్రణాళిక సంఘం మాజీ ఉపాధ్యక్షుని జన్మదిన వేడుకలు

ఇల్లంతకుంట,ప్రభాతవార్త

కరీంనగర్ మాజీ పార్లమెంటు సభ్యులు,రాష్ట్ర ప్రణాళిక సంఘం మాజీ ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్ జన్మదినం వేడుకలను మంగళవారం నాయకులు ఘనంగా నిర్వహించారు.మండల పార్టీ అధ్యక్షులు పల్లె నర్సింహ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమం లో పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి,స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ జడ్పీ వైస్ చైర్మన్ సిద్దం వేణు,ప్యాక్స్ చైర్మన్ రొండ్ల తిరుపతిరెడ్డి, సెస్ డైరెక్టర్ మల్లుగారి రవీందర్ రెడ్డి,ఒగ్గు నర్సయ్య యాదవ్,కేతిరెడ్డి వెంకట నర్సింహారెడ్డి,ఉడుతల వెంకన్న,బొల్లం వెంకటేశం,మీసరగండ్ల అనిల్ కుమార్,సాదుల్,రమేష్,భాస్కర్, వొళ్లాల రవి,కొట్టె వెంకన్న, ఆకుల శ్రీను,తిరుపతిరెడ్డి,అంతగిరి భాస్కర్,అనిల్, కార్తీక్,నవీన్,గౌతమ్,ప్రేమ్,బాబు సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వ పాలనలో అర్హులందరికీ నూతన రేషన్ కార్డులు

◆నిరంతర ప్రక్రియగా రేషన్ కార్డులు

◆ పదేళ్లలో బిఆర్ఎస్ ఒక్క రేషన్ కార్డు ఇచ్చిన పాపాన పోలేదు

◆మహిళా సంఘాలకు పావలా వడ్డీ రుణాలు,బీమా సౌకర్యం

◆దేశంలో సన్నం బియ్యం ఇచ్చే రాష్ట్రం తెలంగాణ

◆ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు

పెద్దపల్లి, ప్రభాతవార్త





అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోనే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ పాలనలో అర్హులందరికీ నూతన రేషన్ కార్డు మంజూరు చేశామని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు అన్నారు. పెద్దపల్లి పట్టణంలోని నందన గార్డెన్స్ లో పెద్దపల్లి నియోజకవర్గం వ్యాప్తంగా 4,847 మందికి మంజూరైన నూతన రేషన్ కార్డులను ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో చాలా కాలం తర్వాత ప్రజా ప్రభుత్వం రేషన్ కార్డులు పంపిణీ చేస్తుందని తెలిపారు. గత ప్రభుత్వంలో ప్రజలు రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకొని, ఆఫీసుల చుట్టూ తిరిగి కాళ్ల చెప్పులు అరిగి అలిసిపోయారే తప్ప వారికి ఒక్క రేషన్ కార్డు కూడా మంజూరు చేయలేదని అన్నారు. ప్రజా ప్రభుత్వం దేశంలోని ఏ రాష్ట్రంలో లేని విధంగా పెద్దపల్లి అసెంబ్లీ నియోజకవర్గంలో 4,847 కొత్త రేషన్ కార్డులు ఇవ్వడం జరుగుతుందని, అందులో అనుసంధానం చేస్తూ 24 వేల 770 మందికి లబ్ధి చేకూరుతుందని అన్నారు. అలాగే గతంలో ఉన్న రేషన్ కార్డులలో 10 వేల 715 మంది సభ్యులను జత చేయడం జరిగిందని, దీంతో నియోజకవర్గంలో మొత్తం 35 వేల 485 మంది లబ్ధి పొందుతున్నారని తెలిపారు. అలాగే 3 వేల 289 రేషన్ కార్డు దరఖాస్తులు మంజూరు చేయడానికి సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని అన్నారు. కారు, ట్రాక్టర్ ఉందని రేషన్ కార్డు కోత పెట్టవద్దని, వారి ఆర్థిక పరిస్థితిని పరిగణలోకి తీసుకొని రేషన్ కార్డులు ఇవ్వాలని అధికారులకు సూచించారు. గత టిఆర్ఎస్, బీఆర్ఎస్ ప్రభుత్వం ఎక్కడ ఎన్నికలు ఉంటే అక్కడ సంక్షేమ పథకాలు అమలు చేసిందని విమర్శించారు కాని ఎన్నికలతో సంబంధం లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసిందని తెలిపారు. ప్రజలు ఘటక తినే కాలంలో స్వర్గీయ ఎన్టీ రామారావు గారు రెండు రూపాయలకే కిలో బియ్యం పథకాన్ని ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. ప్రస్తుతం దేశంలోని 29 రాష్ట్రాలలో, సన్నబియ్యం ఇచ్చిన ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం అని ఏకైక సీఎం రేవంత్ రెడ్డి అని అన్నారు. గత యూపీఏ ప్రభుత్వంలో ప్రవేశపెట్టిన ఆహార భద్రత, అంత్యోదయ, అన్నపూర్ణ కార్డులను, ప్రస్తుతం కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం తొలగిస్తూ వస్తుందని అన్నారు. బడుగు బలహీన వర్గాలకు లబ్ధి చేకూరాలంటే మళ్ళీ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని, రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావాలని అన్నారు. అలాగే పెద్దపల్లి కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణు, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ చైర్మన్లు, డిఎస్ఓ, నియోజకవర్గంలోని పలువురు తహశీల్దార్లు, పలు మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపయోగంగా నిఘానేత్రాలు

◆పలు గ్రామాల కూడలిలో పనిచేయని సిసి కెమెరాలు

◆నేరాల కట్టడికి ఇవే కీలక ఆధారాలు

◆అందుబాటులోకి తేవాలని కోరుతున్న ప్రజలు

ఎండపల్లి,ప్రభాతవార్త

మండలంలో నేరాలను అరికట్టేందుకు అలాగే పలు కేసులు చేదించడంలో సులువుగా ఉండేందుకు నేర పరిశోధనకు పలు ప్రాంతాల్లోని ప్రధాన కూడళ్లలో సిసి కెమెరాలు నిఘా నేత్రాలను ఏర్పాటు చేశారు దీంతో పోలీసులకు పలు కేసుల పరిష్కారంలో అవి ఉపయోగపడుతున్నాయి అలాగే సిసి కెమెరాల ఏర్పాటుతో నేరాలను చాలా వరకు కట్టడి చేయవచ్చు, రోడ్లపై నిత్యం జరుగుతున్న నేరాలను, గుర్తించేందుకు వీలుగా, ప్రధాన కూడళ్ళలో సిసి కెమెరాలు ఏర్పాటు చేశారు మొదట్లో ఇవి బాగానే పని చేశాయి రాను రాను పోలీసులు పట్టించుకోకపోవడంతో సిసి కెమెరాలు పనిచేయడం లేదు , మండలంలోని పలు గ్రామాల ప్రధాన కూడళ్లలో సిసి కెమెరాలు ఏర్పాటు చేశారు, కొంతకాలంగా పోలీసులు పట్టించుకోకపోవడంతో సీసీ కెమెరాలు నిరుపయోగంగా ఉన్నాయి ప్రధాన కూడళ్లలో సిసి కెమెరాలు పేరుకు మాత్రమే ప్రజలకు ఉపయోగంగా కనబడుతున్నాయి కానీ ప్రస్తుతం అవి పని చేయక నిరుపయోగంగా మారాయి, సిసి కెమెరాలు పలు సందర్భాల్లో నేరస్తులను పట్టి ఇవ్వడం నేరాలను కట్టడి చేయడం జరిగింది ,మండలంలోని వివిధ ప్రధాన కూడళ్లలో నిరుపయోగంగా మారిన సీసీ కెమెరాలు బాగు చేయాలని ప్రజలు కోరుతున్నారు సిసి కెమెరాలు పనిచేసేందుకు పోలీసు అధికారులు చర్యలు తీసుకోవాలని వాటిని అందుబాటులోకి తేవాలని ప్రజలు కోరుతున్నారు, సిసి కెమెరాలు పనిచేస్తే నేరస్తులను గుర్తించడం సులభతరం అవుతుందని అలాగే దొంగ తనాలు నేరాలుకూడా తగ్గుతాయని పోలీసులు సిసి కెమెరాల పై ప్రత్యేక దృష్టి సారించాలని వేడుకుంటున్నారు

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

గంగాధర,ప్రభాత వార్త



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డిని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మంగళవారం హైదరాబాదులోని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సంద ర్భంగా చొప్పదండి నియోజక వర్గం లోని పెండింగ్ లో ఉన్న పలు అభివృద్ధి పనులకు సంబం ధించిన విషయాలను గురించి ముఖ్య మంత్రితో ఎమ్మెల్యే మాట్లాడారు. ఉత్తర తెలంగాణ రాష్ట్రంలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు ఆంజనేయ స్వామి దేవాలయం అభివృద్ధికి నిధులు కేటాయించాలని ముఖ్యమంత్రిని కోరారు. నారాయణపూర్ ప్రాజెక్టును పూర్తి చేయడానికి నిధులు మంజూరు చేయాలని. చొప్పదండి నియోజక వర్గం అభివృద్ధికి నిధులు కేటా యించి సహకరిస్తామని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే సత్యం కు హామీ ఇచ్చారు. నియోజ కవర్గం అభివృద్ధికి నిధులు కేటాయిం చడానికి సను కూలంగా స్పందిం చిన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

మెట్ పల్లి,ప్రభాతవార్త:



పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మెట్ పల్లి పట్టణ,మండల,ఇబ్రహీంపట్నం మండలానికి చెందిన లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ మంగళవారం పంపిణీ చేశారు.ఈసందర్భంగా 29 మంది లబ్ధిదారులకు గాను,రూ. 5,68,500/ల విలువ గల చెక్కులను లబ్ధిదారులకు అందిం చడం జరిగింది.ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# పోత్కపల్లి పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన రామగుండం సిపి

◆అధికారులు, సిబ్బంది బాధ్యతగా పని చేయాలి

◆బాగా పని చేసే వారికి గుర్తింపు ఉంటుంది

◆సిపి.అంబర్ కిషోర్ ఝా

ఓదెల ప్రభాతవార్త.

ప్రతి ఒక్కరు క్రమశిక్షణతో విధులు నిర్వహించాలి సిబ్బంది బాధ్యతగా





పని చేస్తూ ప్రజలలో ఒకరిగా ఉండాలి రామగుండం పోలీస్ కమిషనర్ సూచించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మంగళవారం పెద్దపల్లి జోన్ ఓదెల మండలంలోని పోత్కపల్లి పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ చేరుకున్న పోలీస్ కమిషనర్ కు స్టేషన్ పోలీస్ అధికారులు పుష్పాగుచ్చాలను అందజేసి ఘనంగా స్వాగతం పలికారు ఈ తనిఖీల్లో భాగంగా సీపీ పోలీస్ స్టేషన్ పరిసరాలను, వివిధ కేసుల్లో సీజ్ చేసిన వాహనాలను పరిశీలించి కేసుల వివరాలను తెలుసుకొని పోలీస్ స్టేషన్ లోని రిసెప్షన్ సెంటర్ ను సందర్శించి రికార్డులను పరిశీలించారు స్టేషన్ లోని పోలీస్ అధికారులు సిబ్బంది వివరాలు, నిర్వహిస్తున్న పని తీరు, వారికీ ఏదైనా సమస్యలు ఉన్నాయా అని తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిధి బౌగోలిక పరిస్థితులు, ముఖ్య మైన ప్రదేశాలు, ఈ ప్రాంతం లోని మావోయిస్టుల, వారి కుటుంబ వివరాలు, పోలీస్ స్టేషన్ పరిధి గ్రామాల్లో ఎలాంటి నేరాలు అధికంగా జరుగుతున్నాయనే, వాటిని ఏవిదంగా నియంత్రణ చేయాలి అనే అంశాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీస్ స్టేషన్ స్టేషన్ రికార్డ్స్, హిస్టరీ షీట్స్, మండల భౌగోళిక స్థితి, నేరాల నమోదు, కేసుల స్థితిగతులు, కోర్టు క్యాలెండర్, సాంకేతికత మొదలగు వాటిని పరిశీలించారు. అక్రమ రవాణా, అసాంఘి కార్యకలాపాలను నిరోదించాలని సిబ్బందిని ఆదేశించారు పారదర్శకంగా పోలీసింగ్ ఉండాలి అని ప్రజలకు పోలీసు సేవలను వేగంగా అందించాలని సిబ్బందికి తెలిపినారు అదేవిధంగా గంజాయి రవాణా, వినియోగం నిరోదించేలా బాధ్యతగా పని చేయాలని అన్నారు పెట్రోలింగ్ పెంచాలని, డయల్ 100 కాల్స్ పై సిబ్బంది వేగంగా స్పందించాలని రోడ్డు ప్రమాదాలు జరగకుండా అవగాహన కల్పించాలని, రోడ్డు ప్రమాదాల నివారణకు పని చేయాలని సైబర్ నేరాలు జరగకుండా ప్రజలు సైబర్ మోసాలకు గురి కాకుండా అవగాహన కల్పించాలని కోరారు బాగా పని చేసే సిబ్బందికి రీవార్డ్స్, ప్రోత్సాహకాలు ఉంటాయి అని తెలిపినారు. ప్రజల సమస్యలకు తక్షణ స్పందనతోపాటు, మర్యాదపూర్వకంగా వారి ఫిర్యాదులు స్పందించవలసిన బాధ్యత అందరిపై ఉంది అని సూచించారు పోలీస్ స్టేషన్ పరిధిలో విజిబుల్ పోలీసింగ్, బిట్లు, పెట్రోలింగ్ పగడ్బందీగా నిర్వహిస్తూ నేరాల నియంత్రణకు కృషి చేయాలని సీపీ తెలిపారు హరితహారం వారోత్స వాల్లో భాగంగా పోలీస్ కమిషనర్ పోలీస్ అధికారులతో కలిసి స్టేషన్ ఆవరణలో మొక్కలను నాటారు ఈ తనిఖీల్లో పెద్దపల్లి ఇంచార్జ ఏసీపీ శ్రీనివాస్, సుల్తానాబాద్ సీఐ సుబ్బారెడ్డి, పోత్కపల్లి ఎస్ఐ డి. రమేష్, కాల్వ శ్రీరాంపూర్ ఎస్ ఐ వెంకటేష్, సిసి హరీష్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# అధికారులకు సైన్ లాంగ్వేజీలో శిక్షణ

**కలెక్టర్ పమేలా సత్పతి**

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:



దివ్యాంగుల సమస్యల్ని, భావాన్ని అర్థం చేసుకొని వారి సమస్యలను పరిష్కరించేందుకు సైన్ లాంగ్వేజి ఎంతగానో ఉపయోగపడుతుందని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల శిక్షణ కేంద్రం పరిధిలోని కలెక్టరేట్ లో గల ప్రాంతీయ శిక్షణ కేంద్రంలో అధికారులకు "బేసిక్ ఇండియన్ సైన్ లాంగ్వేజి" శిక్షణను మంగళవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దివ్యాంగుల సమస్యల్ని, వారి భావాన్ని సరిగ్గా అర్థం చేసుకునేందుకు సైన్ లాంగ్వేజి ఉపకరిస్తుందన్నారు. జిల్లాలో మొదటగా జిల్లా స్థాయి అధికారులకు శిక్షణ ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఏడు రోజులపాటు సాగే ఈ శిక్షణ రోజుకు రెండు విడతలుగా ఉంటుందని అన్నారు. తదుపరి అన్ని పాఠశాలలు, భవిత కేంద్రాల సిబ్బందికి, ఆరోగ్యశాఖ అధికారులకు సైన్ లాంగ్వేజి శిక్షణ ఇస్తామన్నారు. దివ్యాంగులకు ప్రభుత్వం కల్పించిన అన్ని సౌకర్యాలు, ప్రయోజనాలను వారికి చెందేలా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వ అధికారులపై ఉందని అన్నారు. సైన్ లాంగ్వేజి నేర్చుకొని వారి విన్నపాలను సరిగ్గా అర్థం చేసుకోవచ్చని, తద్వారా వారి సమస్యలను పరిష్కరించే అవకాశం ఉంటుందని తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ అంధుల ఆశ్రమ పాఠశాల, ప్రభుత్వ బధిరుల ఆశ్రమ పాఠశాల, భవిత కేంద్రాలను అధికారులు సందర్శించాలని అన్నారు. నేర్చుకున్న సైన్ లాంగ్వేజితో అక్కడి పిల్లలతో సంభాషించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీ ృ కిరణ్,మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయి,డిఆర్ఓ వెంకటేశ్వర్లు,ఆర్డిఓ మహేశ్వర్ ప్రాంతీయ శిక్షణ కేంద్రం కోఆర్డినేటర్ రాంబాబు, అధికారులు పాల్గొన్నారు.

# సాంకేతిక నైపుణ్యంపై నూతన కానిస్టేబుళ్లకు శిక్షణ

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:





కమీషనరేట్ పరిధిలోని పోలీస్ స్టేషన్లలో కొత్తగా విధ ుల్లో చేరిన కానిస్టేబుళ్లకు టెక్నాలజీ వినియోగంపై దశలవారీగా శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం తెలిపారు. మంగళవారం మొదటి విడత శిక్షణ తరగతులను ప్రారంభించారు.కమీషనరేట్ కేంద్రంలోని ఐటీ కోర్ కార్యాలయంలో పోలీసులు ఉపయోగించే వివిధ సాఫ్ట్‌వేర్లు, అప్లికేషన్లు, సాంకేతిక పరిజ్ఞానంపై ఈ శిక్షణ కొనసాగుతుందని ఆయన వివరించారు.ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ, కమీషనరేట్ వ్యాప్తంగా నూతన కానిస్టేబుళ్లకు ప్రాథమిక శిక్షణతో పాటు, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించడానికి టెక్నాలజీపై పట్టు సాధించేలా ఈ ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామని చెప్పారు.ఈ వారం రోజుల శిక్షణలో భాగంగా, పిటిషన్ డ్రాఫ్టింగ్ , ఛార్జిషీట్ దాఖలు వరకు గల విధానాలు, సీసీటీఎన్ఎస్ , పిటిషన్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ లో ఈసమన్ల జారీ, అమలు, టీఎస్‌కాప్, హెచ్ఆర్ఎంఎస్, ఈసాక్ష ్య , టెక్ డాటం, ఐరాడ్ దర్పణ్, సీఈఐఆర్, సైబర్ క్రైమ్‌లో ఆర్థిక , ఆర్థికేతర నేరాల గురించి, సీడీఆర్ వంటి అన్ని రకాల సాఫ్ట్‌వేర్ అప్లికేషన్లపై సమగ్ర శిక్షణ ఉంటుందని ఆయన వివరించారు.నేరాల ఛేదనలో సాంకేతికతను సమర్థవంతంగా ఉపయోగించడం ద్వారా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించడానికి అవకాశం ఉంటుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ వెంకటరమణ, ఏసీపీలు జి. విజయ కుమార్, వేణుగోపాల్, ఐటీ కోర్ కార్యాలయ ఇన్‌స్పెక్టర్ జె. సరిలాల్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన సిపి గౌష్ ఆలం

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:





కరీంనగర్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌ను సిపి గౌస్ ఆలం మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా టౌన్ ఏసీపీ వెంకటస్వామి, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ బిల్లా కోటేశ్వర్ లు కమీషనర్‌కు పూల మొక్కను అందజేసి స్వాగతం పలికారు. కమీషనర్ సాయుధ దళ పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు.కమీషనర్ గౌష్ ఆలం పోలీస్ స్టేషన్ సిబ్బంది పరేడ్‌ను, పరిసరాలను పరిశీలించారు. సిబ్బందికి అందించిన కిట్లను తనిఖీ చేసి, వాటిని సక్రమంగా వినియోగించుకోవాలని సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలోని స్వాధీనం చేసుకున్న వాహనాల వివరాలను అడిగి తెలుసుకున్నారు.హాజరులో ఉన్న సిబ్బందితో మాట్లాడి, వారికి కేటాయించిన విధులు, రికార్డుల నిర్వహణ, సీసీటీఎన్ఎస్ లో నమోదైన కేసుల వివరాలను సక్రమంగా పొందుపరచాలని సూచించారు.ఎఫ్.ఐ.ఆర్ ఇండెక్స్‌ను పరిశీలించి, పెండింగ్ కేసులపై సమీక్ష జరిపి, వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. నమోదైన సైబర్ నేరాల గురించి తెలుసుకొని, విజిబుల్ పోలీసింగ్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. కరీంనగర్ వన్ టౌన్ స్టేషన్ పరిధిలోని అన్ని వార్డులను సెక్టార్లుగా, సబ్ సెక్టార్లుగా విభజించి, వాటికి వార్డుల వారీగా పోలీస్ అధికారులను కేటాయించాలని ఆదేశించారు.నూతనంగా విధుల్లో చేరిన కానిస్టేబుళ్లకు పోలీస్ స్టేషన్‌లో అన్ని రకాల విధులను నేర్చుకోవాలని, రికార్డు నిర్వహణ, సీసీటీఎన్ఎస్, రిసెప్షన్, కోర్టు డ్యూటీ, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, బీట్, పెట్రోలింగ్, సమన్లు వంటి విధులను సీనియర్ల ద్వారా తెలుసుకోవాలని సూచించారు. నిజాయితీ, క్రమశిక్షణ, సమయపాలన తప్పనిసరని తెలిపారు.రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్లపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలని, ప్రతి నెలా వారికి సంబంధించిన నూతన సమాచారం ఎప్పటికప్పుడు సేకరించి నమోదు చేసుకోవాలని ఆదేశించారు.ఈ తనిఖీలో రికార్డుల మెయింటనెన్స్ , పోలీస్ స్టేషన్ పర్యవేక్షణ బాగుందని ఇన్స్పెక్టర్ బిల్లా కోటేశ్వర్ , అతని సిబ్బందిని సిపి ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ టౌన్ ఏసీపీ వెంకటస్వామి, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ బిల్లా కోటేశ్వర్, వన్ టౌన్ పోలీస్ స్టేషన్లోని ఎస్సైలు భాస్కర్ రెడ్డి, రాజన్న , సుమన్ , శేఖర్ లతో పాటు ఇతర అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# కరీంనగర్ వార్త

## సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన సుడా చైర్మన్

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:



అనారోగ్యంతో వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందిన అర్హులైన వారికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆదుకుంటున్నామని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు.మంగళవారం సుడా కార్యాలయంలో లబ్ధిదారులకు సిఎంఆర్ఎఫ్ చెక్కులు నరేందర్ రెడ్డి అందజేశారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికి అండగా నిలుస్తుందని, అభివృద్ధి సంక్షేమంతో పాటు వివిధ పథకాల ద్వారా ప్రజలకు లబ్ధిచేకూరేవిధంగా కృషి చేస్తున్నామన్నారు. చెక్కులు పొందిన వారిలో మంద మహేందర్, సర్దార్ని దర్శన్ కౌర్,ఆస్మా సుల్తానా,మహమ్మద్ యూసుఫ్,షమీనాబేగం,గాజుల తిరుపతి తదితరులు ఉన్నారు.

## మాజీ ఎంపీ వినోద్ కుమార్ జన్మదిన వేడుకలు

మానకొండూర్, ప్రభాతవార్త:



మానకొండూర్ మండల కేంద్రంలో మంగళవారం కరీంనగర్ మాజీ ఎంపీ బోయిన్పల్లి వినోద్ కుమార్ జన్మదిన వేడుకల సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు తాళ్లపల్లి శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని పల్లె మీద బస్టాండ్ వద్ద కేక్ కట్ చేసి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శేఖర్ గౌడ్ మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమ పోరాటంలో కేసీఆర్ వెంట ఉండి ప్రత్యేక రాష్ట్ర సాధనలో వినోద్ కుమార్ కీలకపాత్ర పోషించాలని కొనియాడారు. కరీంనగర్ ఎంపీగా వినోద్ కుమార్ కరీంనగర్ పట్టణాన్ని ఎంతో అభివృద్ధి చేశారని గుర్తు చేశారు. అనంతరం జన్మదిన వేడుక సందర్భంగా పండ్లు పంపిణీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఎరుకల శ్రీనివాస్ గౌడ్, నాయకులు కముటం సంపత్,పిండి సందీప్,గడ్డం సంపత్, రాచకట్ల వెంకటస్వామి,గొల్ల శ్రీనివాస్ ,రామిడి చుక్కరెడ్డి,బొమ్మరవేని మల్లయ్య,బుర్ర శ్రీనివాస్ ఖాజా,బోల్లం అనిల్,బాబీ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సంజయ్‌ని కలిసిన తహసీల్దార్


మెట్ పల్లి,ప్రభాతవార్త:

మెటుపల్లి తహసీల్దార్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన నీత కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ను మంగళవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన నీత ఎమ్మెల్యే కు పుష్పగుచ్ఛాన్ని అందచేశారు.



# ఈ నెల 26నుండి మ్రోగనున్న పెళ్లి బాజా బజంత్రిలు..

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:**
తెలుగు రాష్ట్రాలలో కొంత కాలంగా మూడాల, అషాడమాసం వల్ల పెళ్లిళ్లకు, పెరంటాలకు నూతన గృహ ప్రవేశాలకు ముహుర్తాలు లేకపోవడంతో లక్షలాది కుటుంబాలతో పాటు వస్త్ర దుకాణాలు, ఫంక్షన్ హాల్‌లు, బంగారం షాపులు, ఫోటో స్టూడియోలు గత 40 రోజులుగా గురుముడం వల్ల శుభాకార్యాలు లేకుండా పోయాయి. సర్వశుభ కార్యాలకు శ్రావణమాసం పవిత్ర మాసం కావడంతో ఈ నెల 26తేది నుండి తెలుగు రాష్ట్రాలలో బాజా భజంత్రిలు మ్రోగనున్నాయి. షాపులు కిటకిటలా డనున్నాయి. ఎక్కడ చూసిన పెళ్లిళ్ల సందడే సందడి అని బ్రాహ్మణులు చెబుతున్నారు. ఈ నెల 24వ తేది వరకు ఆషాడమాసం ఆ తర్వాత 26వ తేది నుండి శ్రావణ మాసం ప్రారంభం కావడంతో, ఆగష్టు 15వ తేది వరకు మంచి బ్రహ్మాండమైన పుట్టు ముహుర్తాల బలాలు ఉన్నాయని వేద పండితులు చెబుతున్నారు. ఈ క్రమంలోనే ఇంతకు ముందు మాట, మంచి ( ఎంగేజ్‌మెంట్, వరపూజలు) నిర్వహించుకున్న పిల్లలకు వివాహాలు జరిపించేందుకు తల్లిదండ్రులు సర్వసన్నద్ధంగా ఉన్నారు. ఇదిగో పెళ్ళిళ్లకు



## సందడే.. సందడి..

శుభముహుర్తాలు ఇవే.. జూలై నెలలో 26, 30, 31వ తేదిలు, ఆగష్టు నెలలో 1, 3, 5, 7, 8, 9, 10, 11, 12, 13, 14, 17 తేదిలలో శుభముహుర్తాలు ఉండగా, సెప్టెంబర్ మాసంలో 24, 26, 27, 28 తేదిలు అనుకూలంగా ఉన్నాయి. ఆక్టోబర్ మాసంలో 1, 2, 3, 4, 8, 10, 11, 12, 22, 24, 29, 30, 31 అనుకూలమైన శుభముహుర్తంలు ఉన్నాయి. నవంబర్ మాసంలో 1, 2, 7, 8, 12, 13, 15, 22, 23, 26, 27, 29, 30 తేదిలలో బ్రహ్మాండమైన శుభముహుర్తాలు ఉన్నాయని వేద పండితులు ఢంక బజాయించి చెబుతున్నారు. ఇక పెళ్లికానీ ప్రసాద్‌ల ఇండ్లల్లో పెళ్లిళ్ల సందడే.. సందడి




# ఉద్యమకారుల సదస్సుకు తరలి వెళ్లిన తెలంగాణ ఉద్యమకారులు

**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:**
హైదరాబాద్ లోని గన్ పార్కులో మంగళవారం నిర్వహించే ఉద్యమ కారుల సదస్సుకు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు చీమ శ్రీనివాస్ పిలుపుమేరకు తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల ఫోరం ఉపాధ్యక్షుడు ఎక్కటి సంజీవరెడ్డి తెలంగాణ ఉద్యమకారుల విభజన విభాగం రాష్ట్ర కో కన్వీనర్ అన్నం ప్రవీణ్ ఆధ్వర్యంలో హుజురాబాద్ నియోజకవర్గం జమ్మికుంట, ఇల్లందకుంట, వీణవంక, కమలాపూర్ మండలాల నుంచి ఉద్యమకారులు తరలి వెళ్లారు. ముందుగా జమ్మికుంట పట్టణంలోని అమరవీరుల స్తూపం వద్ద తెలంగాణ అమరవీరులకి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గత ప్రభుత్వాలు తెలంగాణ ఉద్యమకారులు తమ సమయాన్ని వృధా చేసుకుని తమ ఆర్థిక విధానాన్ని చిన్నాభిన్నం చేసుకుని ప్రాణాలకు సైతం తెగించి కొట్లాడి తెచ్చుకున్నటువంటి స్వరాష్ట్ర సాధనకై ఉద్యమించిన ఉద్యమకారులని విస్మరించడం, వారికి తగిన గుర్తింపును ఇవ్వకపోవడం చేసినందున ఇప్పుడున్న ప్రజా ప్రభుత్వం ఉద్యమకారులని గుర్తించి మేనిఫెస్టోలో పొందుపరిచినటువంటి హామీలను త్వరతగతిన నెరవేర్చాలని,



ఝార్ఖండ్ రాష్ట్రం తరహాలో రాష్ట్ర ఏర్పాటుకు కృషి చేసినటువంటి ఉద్యమకారులందరిని గుర్తించి ఏదైతే 250 గజాల ఇండ్ల స్థలాన్ని మంజూరు చేసి అదే విధంగా పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ప్రభుత్వానికి శాంతియుతంగానే తెలియజేయడానికి ఈ యొక్క చర్యగా ఛలో గన్ పార్క్ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉపాధ్యక్షులు ఎక్కటి సంజీవరెడ్డి, రాష్ట్ర యువజన కో కన్వీనర్ అన్నం ప్రవీణ్, జిల్లా కార్యదర్శి మూడెడ్ల కుమారస్వామి, నియోజకవర్గం కార్యదర్శి ఆరే రమేష్ రెడ్డి, నాయకులు పెద్ది కుమార్, నర్రా భూమిరెడ్డి, గురుకుంట్ల రాజీరు, మారపల్లి అంజన్న, మహేంద్ర చారి, తాడెం దిలీప్, రేణికుంట్ల రవి, బిజిగిరి శ్రీకాంత్, పూరేళ్ల శ్రీనివాస్, ఆకినపల్లి వెంకటేష్, గురుకుంట్ల సాంబయ్య, గుడికందుల రాజయ్య, రామంచ రామకృష్ణ, రవీంద్ర చారి తదితరులు పాల్గొన్నారు.

# బుడగ జంగాల కాలనీలో ఉచిత వైద్య శిబిరం

**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:**



హుజురాబాద్ మున్సిపల్ పరిధిలోని బుడగ జంగాల కాలనీలో చెల్పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత సమగ్ర వ్యాధి నిర్ధారణ పరీక్షల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య ఆరోగ్య శాఖ వైద్యులు, సిబ్బంది ప్రజలకు బిపి, షుగర్, టిబి, హెచ్ఐవి, హెపటైటిస్ బి వంటి పరీక్షలు పూర్తిస్థాయిలో నిర్వహించారు. ఎయిడ్స్ కు సంబంధించిన పరీక్షలు నిర్వహించి పలువురికి కౌన్సిలింగ్ జరిపారు. పరీక్షలు జరుపుకున్న పలువురికి ఉచితంగా మందులను అందించారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ కే. సమ్మయ్య, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మధుకర్, డాక్టర్ శశాంక్, హెల్త్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ విజయేందర్ రెడ్డి, సత్యం, ఎన్ఎంలు, ఆశలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# పురుగుల మందు తాగి ఇరువురి మృతి

**వీణవంక, ప్రభాత వార్త:**





వీణవంక మండలం చల్లూరు పరిధిలోని గొల్లపల్లి గ్రామానికి చెందిన ఎనగంటి చంద్రయ్య (53)అనే వ్యక్తి గత కొంత కాలంగా కడుపు నొప్పితో బాధపడుతుండేవాడని, మంగళవారం నొప్పి అధికం కావడంతో భరించలేక పురుగుల మందు తాగడంతో గమనించిన కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుని భార్య పద్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఆవుల తిరుపతి తెలిపారు. ఇదిలా ఉండగా మండలంలోని ఇప్పలపల్లి గ్రామానికి చెందిన చుక్క ఆదిత్య సెలవులకు ఇంటికొచ్చిన తరువాత తండ్రి సదయ్య ను బైక్ కొనివ్వాలని ఈనెల 20న అడుగగా కొన్ని రోజుల తర్వాత కొనిస్తానని చెప్పగా అదే రాత్రి పురుగుల త్రాగి తల్లి కి చెప్పగా వెంటనే ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు. మృతుని తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఆవుల తిరుపతి తెలిపారు.

# జన వికాస ఆధ్వర్యంలో ఉచిత వైద్య మెగా శిబిరం

**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:**




ప్రజలు అనారోగ్యకరమైన అలవాట్లను దూరం పెట్టి సమతుల్యతతో కూడిన పౌష్టికాహారాన్ని తీసుకోవాలని, తద్వారా ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని జమ్మికుంట మాజీ ఎంపిపి దొడ్డే మమత – దుర్గా ప్రసాద్ అన్నారు. జన వికాస ఆధ్వర్యంలో మంగళవారం జమ్మికుంట శ్రీ కార్తికేయ ఆసుపత్రి సౌజన్యంతో పెద్దంపల్లి గ్రామంలో మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపిపి దొడ్డే మమత – ప్రసాద్ మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, బాలవికాస సంస్థ చేసే ప్రతి కార్యక్రమం ప్రజలకు ఉపయోగపడుతుందని ఆమె అభినందించారు. ఈ సందర్భంగా శ్రీ కార్తికేయ హాస్పిటల్ వైద్యులు ముక్క శరత్ బాబు, ముక్క మోనికలు మాట్లాడుతూ బాలవికాస సంస్థ ఆధ్వర్యంలో ఇప్పటి వరకు ఆబాది జమ్మికుంట, కోరపల్లి, సిరిసేడు, కనగర్తి, ధర్మారం, మాచనపల్లి, వల్భాపూర్, పెద్దంపల్లి గ్రామాలలో నిర్వహించిన వైద్య శిబిరాలలో దాదాపు వెయ్యి మంది పేషెంట్లకు వైద్య పరీక్షలు జరిపి ఉచితంగా మందులు పంపిణి చేయడం తమకు ఒక మధురానుభూతిగా మిగిలిపోతుందని అన్నారు. ప్రజల ఆరోగ్యాల పట్ల బాలవికాస సంస్థ ఈ విధంగా కృషి చేయడం అభినందనీయమని అన్నారు. బాలవికాస జమ్మికుంట సెంటర్ మేనేజర్ పబ్బు సులోచన మాట్లాడుతూ ప్రతి మహిళ వంటిల్లును వైద్యశాలగా మార్చాలని ఆమె అన్నారు. అలాగే శ్రీ కార్తికేయ హాస్పిటల్ వైద్యులను సంప్రదించగానే ఈ ఉచిత వైద్య శిబిరానికి అంగీకరించినందుకు వైద్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వైద్యులు ముక్క శరత్ బాబు, ముక్క మౌనికలకు జమ్మికుంట మాజీ ఎంపిపి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో బాల వికాస కో ఆర్డినేటర్ ఆసియా, శ్రీ కార్తికేయ హాస్పిటల్ స్టాఫ్ సాంబయ్య, అలేఖ్య, శృతి, శ్రీనాథ్, పెద్దంపల్లి గ్రామ మాజీ సర్పంచ్ దొడ్డే అన్నపూర్ణ, మామిడాల తిరుపతి రెడ్డి, ఆశా వర్కర్ స్వరూప, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ యువజన సంఘం మండల ప్రధాన కార్యదర్శిగా కొలుగూరి రాము

**కమలాపూర్, ప్రభాత వార్త:**
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి పుల్ల వినోద్ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయగా కమలాపూర్ మండల అంబేద్కర్ యువజన సంఘం ప్రధాన కార్యదర్శిగా కొలుగూరి రాము ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన జిల్లా అధ్యక్షులు బొల్లంపల్లి షద్రక్, మండల అధ్యక్షులు పుల్ల హేమంత్ కుమార్, పలువురికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.



# నేషనల్ ఫ్లాగ్ అడాప్షన్ డే

**కోరుట్ల, ప్రభాతవార్త :** పట్టణంలోని ఓ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక లిటిల్ జీనియస్ హై స్కూల్లో నేషనల్ ఫ్లాగ్ అడాప్షన్ డేకార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు జాతీయ పతాకం ప్రాముఖ్యత, దేశభక్తి విలువలు గురించి అవగాహన కల్పించే కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి.విద్యార్థులు తమ భావజాలాన్ని గీతాల ద్వారా, ప్రసంగాల ద్వారా చక్కగా ప్రదర్శించారు. మిలిటరీలో సేవలందించిన సైనికులను ఘనంగా సన్మానించారు. దేశరక్షణకు అందించిన సేవల పట్ల కృతజ్ఞతగా క్లబ్ తరఫున శాలువాతో సత్కరించి సన్మానించారు. అనంతరం వక్తలు పోతని ప్రవీణ్ కుమార్, రాధాకృష్ణ లు జాతీయ పతాకం ప్రాముఖ్యతను, దేశం పట్ల మన బాధ్యతను వివరించారు.ఈ కార్యక్రమంలో లిటిల్ జూనియస్ హైస్కూలు ఉపాధ్యాయులు, విద్యార్థిలు పాల్గొన్నారు.

# ప్రైవేట్‌కు ధీటుగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవలు

**●ఎద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నాం**

**●ఎద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు**

పెద్దపల్లి, ప్రభాతవార్త

కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ప్రైవేట్‌కు ధీటుగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవలు అందుతున్నాయని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు అన్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో కంటి శస్త్ర చికిత్స చేయించుకున్న వారికి మొదటిసారిగా ప్రభుత్వం తరుపున ఉచితంగా కళ్ళద్దాలను పెద్దపల్లి చింతకుంట విజయ రమణా రావు, ఆసుపత్రి సూపరిండెంట్ శ్రీధర్‌లు అందజేశారు. ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందిస్తున్న సూపరిటెండెంట్, వైద్యులు, సిబ్బందిని ఎమ్మెల్యే అభినందించారు. పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో అధునాతనమైన వైద్య పరీక్షలు, శస్త్ర చికిత్సలు చేస్తూ మెరుగైన వైద్య సేవలు అందిస్తూ పేద కుటుంబాలకు అండగా ఉంటున్నామని అన్నారు. గతంలో పెద్దపల్లి ప్రధాన ఆసుపత్రి




అభివృద్ధికి నోచుకోలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో 50 పడకల నుండి 100 పడకలకు ఆధునీ కరించడం జరుగుతుం దని తెలిపారు. త్వరలో ప్రభుత్వ దవాఖానలో ఎంఆర్ఐ సేవలు కూడా ప్రారంభమవుతాయని అన్నారు. మాత శిశు ఆసుపత్రిలో గర్భిణులకు మెరుగైన వైద్యంతోపాటు అధిక ఖర్చులతో కూడిన టిఫ్ఫా స్క్యానింగ్‌ను సైతం ఉచితంగా చేయడం లాంటి మరెన్నో వైద్య సేవలు ప్రభుత్వం తరుపున ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరిండెంట్ శ్రీధర్, వైద్యులు, వైద్య సిబ్బంది, వ్యవసాయ మార్కెట్ చైర్మన్, మాజీ కౌన్సిలర్లు, సర్పంచులు, ఎంపిటిసిలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలున్నారు.

---

# సంక్షేమం, వేతనాల పెంపుపై నిరక్ష్యం వీడి తొందరగా నిర్ణయం తీసుకోవాలి

**ఏఐటియుసి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఆర్జీ 1 అధ్యక్షులు ఎం.ఎ.గౌస్**

గోదావరిఖని, ప్రభాతవార్త

సింగరేణిలో పని చేస్తున్న దాదాపు 30 వేల మంది కాంట్రాక్టు కార్మికులకు మైరుగైన జీవితాలు అందించేందుకు ప్రభుత్వంపై ఒత్తిడి చేసి మాట్లాడి వారి సంక్షేమం, వేతనాల పెంపుపై నిరక్ష ్యం వీడి తొందరగా నిర్ణయాలు తీసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర కనీస వేతనాల మండలి చైర్మన్ జనక్ ప్రసాద్‌ను సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) ఆర్జీ 1 అధ్యక్షులు ఎం.ఎ.గౌస్ కోరారు. మంగళవారం ఆయన సింగరేణి ఆర్జీ 1 ఏరియాలోని జిడికె 2ఎ గని రోడ్డు క్లీనింగ్ కార్మికులతో కలిసి వారి సమస్యలను తెలుసుకొని అనంతరం మాట్లాడుతూ, సింగరేణిలో గత ఇరవై సంవత్సరాలపైగా దాదాపు ముప్పై వేల మంది కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనాలు చెల్లించడం లేదని ఆయన ఆరోపించారు. కేవలం డిఎ పెంపుపై ఆధారంగా పది, ఇరవై రూపాయలు మాత్రమే పెంచి వేతనాలు చెల్లించడం జరుగుతుందని ఆయన తెలిపారు. కనీస వేతనాలు పెంచాలని ఎఐటియుసి గత ఏప్రిల్‌లో కనీస వేతనాల మండలి చెర్మన్ జనక్ ప్రసాద్‌కు వినతి పత్రం ఇవ్వడం జరిగిందని, రెండు మూడు సార్లు వేతనాలు, ఇతర సౌకర్యాలు కల్పించాలని యూనియన్లతో చర్చలు జరిపారు



కానీ ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు తగిన విధంగా కృషి చేయడం లేదని ఆయన అన్నారు. మార్కెట్లో నిత్యావసర వస్తువుల ధరలు అధికంగా పెరిగాయని, వారికి వచ్చే వేతనాలు సరిపోవడం లేదని, అదేవిధంగా వారికి సంక్షేమ పథకాలు అమలు చేయడం లేదని ఆయన అన్నారు. కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని అన్ని కార్మిక సంఘాలు పాలక ప్రభుత్వాలను డిమాండ్ చేస్తున్న పట్టించుకోవడం లేదని ఆయన విమర్శించారు. కాంట్రాక్టు కార్మికులు అతి తక్కువ వేతనం తో ఎట్లా బతుకుతారని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇప్పటికైనా కనీస వేతనాల మండలి చెర్మన్ జనక్ ప్రసాద్ ప్రభుత్వంపై ఒత్తిడి చేసి సింగరేణిలో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనాల పెంపు తో సంక్షేమ పథకాలు అమలు చేసే విధంగా తగు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

---

# ప్రతి కాలనీలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**◆మున్సిపల్ కమిషనర్ రమేష్**

సుల్తానాబాద్ ప్రభాతవార్త



మున్సిపల్ పరిధిలోని ప్రజలు తమ తమ కాలనీలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ కమిషనర్ తిప్ప రాజు రమేష్ సూచిం చారు. 100 రోజుల ప్రణాళికలో భాగంగా సానిటేషన్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీలను పరిశుభ్రంగా ఉంచుకొని సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచించారు. వర్షపు నీరు ఇళ్లలోకి, మెయిన్ రోడ్లపైకి రాకుండా వరద కాలువను గుర్తించి జెసిబి తో పనులను చేయించారు. 9వ వార్డు లో కాలనీ వాసులకు తడి పొడి చెత్త పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కాలనీలకు వచ్చే మున్సిపల్ చెత్త సేకరణ వాహనాలకు విధిగా తడి, పొడి చెత్తను అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది నాగరాజు, సాయి, ఆర్పీ జమున , శానిటేషన్ సిబ్బంది శ్రవణ్ కుమార్ రాజ్ కుమార్ తో పాటు వార్డు ప్రజలు పలువురు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న 100 రోజుల కార్యచరణ

**◆ముళ్ళ పొదల తొలగింపు**

గోదావరిఖని ,ప్రభాతవార్త:



వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక లో భాగంగా మంగళవారం రామగుండం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో ఫైవ్ ఇంక్ లైన్ చౌరస్తాలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులచే కళాజాతాల ప్రదర్శన నిర్వహించి పరిసరాల పరిశుభ్రత, చెత్త రీ సైకిలింగ్ చేయడం, కుక్క కాటు బారిన పడకుండా కాపాడుకోవడం అంశాలపై అవగాహన కల్పించారు. అంతకుముందు మల్కాపూర్ రోడ్డులో ముళ్ళ చెట్లు , పొదలు తొలగించారు. విట్టల్ నగర్ లో మరుగుదొడ్డి పరిశీలించి ఆవరణ పరిశుభ్రం చేయించారు. రామగుండం నగర పాలక సంస్థ డిప్యూటీ కమీషనర్ నాయిని వెంకట స్వామి కార్యక్రమాన్ని పర్యవేక్షి ంచగా నగర పాలక సంస్థ సానిటరీ ఇన్స్పెక్టర్లు, వార్డు అధికారులు, మెప్మా సిబ్బంది , ఎన్విరాన్మెంటల్ ఇంజినీర్ తదితరులు పాల్గొన్నారు.

# 24న కేయుకు తెలంగాణ విద్యాకమిషన్ రాక!

*ఎడ్యుకేషన్ కేయూ, జూలై 22 ప్రభాతవార్త :*

కాకతీయ యూనివర్సిటీని ఈనెల 24న సందర్శించనున్న రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ అకునూరి మురళి ముందుగా ప్రకటించిన తేదీ ఈనెల23 (బుధవారం)కు బదులుగా, రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ అకునూరి మురళి 24(గురువారం) న కాకతీయ యూనివర్శిటీకి రానున్నట్లు యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి.రామచంద్రం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించే సమావేశం ఉదయం 10:30గంటల నుంచి మధ్యాహ్నం 1:30గంటల వరకు విశ్వవిద్యాలయ సెనెట్ హాల్‌లో జరుగుతుందని ఆయన వెల్లడించారు.

# పెద్దపల్లి వార్త



# జాతీయ పతాక ఆమోద దినోత్సవ ర్యాలీ

సుల్తానాబాద్ ప్రభాతవార్త



శ్రీవాణి డిగ్రీ కళాశాల, లయన్స్ క్లబ్ ,విజ్ఞాన్ హై స్కూల్ ల సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం జాతీయ పతాక ఆమోద దినోత్సవ ర్యాలీని ఘనంగా నిర్వహించారు. లయన్ హనుమండ్ల రాజిరెడ్డి హాజరై జెండా ఊపి జాతీయ పతాక దినోత్సవ ర్యాలీని ప్రారంభించారు. విద్యార్థినీ విద్యార్థులు ఉత్సాహంగా 100 మీటర్ల భారీ త్రివర్ణ పతాకాన్ని చేత పట్టుకుని దేశభక్తి నినాదాలతో పట్టణంలోని పోలీస్ స్టేషన్, రాజీవ్ రహదారి మీదుగా మున్సిపల్ కార్యాలయం గుండా ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వలస నీలయ్య, మాటేటి శ్రీనివాస్, సాంబమూర్తి, జగన్, వెంకటేశం, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సీఈఆర్ క్లబ్‌లో క్వార్టర్ కౌన్సెలింగ్

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త

ఇంత వరకు క్వార్టర్ లేని సింగరేణి ఆర్జీ 3 ఏరియా ఎపిఎ ఉద్యోగులకు,



ఛేంజ్ ఆఫ్ క్వార్టర్స్ కోసం ఆర్జీ 2 సిఇఆర్ క్లబ్‌లో మంగళవారం క్వార్టర్ కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ కౌన్సిలింగ్‌లో 972 క్వార్టర్లకు గాను 113 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకున్నారు. కౌన్సిలింగ్‌కి 54 మంది హాజరు కాగా, అందులో 33 మంది ఉద్యోగులు క్వార్టర్లను తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో అఫిషియేటింగ్ ఎస్ఓటు జిఎం ఎస్.సంతోష్ కుమార్, ఎఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ జిగురు రవీందర్, డిజిఎం (పర్సనెల్), అధికార ప్రతినిధి అరవింద్ రావు, ఇఇ సివిల్ ప్రతాపగిరి రాజు, సీనియర్ పర్సనల్ అధికారి సదన్, సంక్షేమాధికారి అజీజ్, ఏరియా సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, క్వార్టర్ సెక్షన్ ఇన్‌చార్జ్ క్లర్క్ మమతా, స్పోర్ట్స్ సూపర్ వైజర్ నరేందర్ రెడ్డి, జ్యోతి తదితరులున్నారు.

# అనారోగ్య బాధితునికి రూ.5వేల ఆర్థిక సహాయం

గోదావరిఖని, ప్రభాతవార్త

గోదావరిఖని విఠల్ నగర్‌కు చెందిన కాంపెల్లి రాహుల్ అనే నిరుపేద అనారోగ్య బాధితునికి శ్రీ సీతారామ సేవా సమితి రూ.5వేల ఆర్థిక సహాయం చేసింది. నిరుపేద యువకునికి పక్షవాతంతోపాటు బ్రెయిన్ ఆపరేషన్ అయింది. కాళ్ళు పడిపోవడంతోపాటు మాట కూడా రావడం లేదు. తండ్రి లేకపోవడంతో తల్లి మిషన్ కుట్టి కుటుంబాన్ని వెల్లదీస్తుంది. వారి దీన స్థితిని తెలుసుకున్న శ్రీ సీతారామ సేవా సమితి అధ్యక్షురాలు గోలివాడ చంద్రకళ ఆధ్వర్యంలో మంగళవారం బాధితున్ని కలిసి పరామర్శించి, ఈ ఆర్థిక సహాయం అందజేశారు. బాధితున్ని ఆదుకునేందుకు దాతలు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి మహిళా ప్రతినిధిరాళ్ళు కంది సుజాత, కొండు రమాదేవి, కొప్పుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# మల్లన్నపల్లె లో పల్లె పల్లెకు కాంగ్రెస్

చొప్పదండి ప్రభాతవార్త,

పల్లె పల్లెకు కాంగ్రెస్ జెండా సబ్బండ వర్గాలకు ప్రజా ప్రభుత్వ అండ కార్యక్రమంలో భాగంగా మండలంలోని మల్లన్నపల్లె గ్రామంలో గ్రామ ఇంచార్జి గుర్రం రమేష్ గౌడ్ గ్రామశాఖ అధ్యక్షులు జాడి రాజు ఆధ్వర్యంలో పార్టీ జెండా ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సహకారంతో 15 లక్షల రూపాయల నిధులతో నిర్మించే సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ అర్హులైన ప్రతీ ఒక్కరికి సంక్షేమ పథకాలను అందించడంతో పాటు ఇందిరమ్మ ఇళ్లను ప్రాధాన్యత క్రమంలో అందిస్తామన్నారు. రాబోవు రోజుల్లో చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం నాయకత్వంలో మల్లన్నపల్లె గ్రామాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తామని స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరచిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, మార్కెట్ ఛైర్మన్ కొత్తూరు మహేష్, వైస్ ఛైర్మన్ మునిగాల రాజేందర్, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పురం రాజేశం, మార్కెట్ డైరెక్టర్



చుప్ప శ్రీనివాస్, గొల్లె సంపత్, గాజంగి రాములు, బండారి రాజేష్, పట్టణ అధ్యక్షుడు నిజానపురం చందు,ఆత్మ ఛైర్మన్ గుర్రం రాజేందర్ రెడ్డి, నాయకులు పెరుమాండ్ల గంగయ్య గౌడ్, తాళ్ళపెల్లి శ్రీనివాస్ గౌడ్, ముద్దసాని రంగన్న, మునిగాల చందు, నెరుమట్ల మల్లేశం, మావురపు రాములు, పెరుమాండ్ల రవి, పత్తిపాక నరేశ్, ఈర్ల స్వామి, గుంటి స్వరూప, రవీందర్ రెడ్డి, ఆకుల సురేష్, కనుమల్ల రాజశేఖర్, బండారి అఖిల్, కళ్యాణపు శ్రీనివాస్, పెద్ది రాజేందర్, పెద్ది శ్రీనివాస్, దుంపల ఐలెందర్, దుర్గం చరణ్, బండారి సంపత్, బండారి కృష్ణ, దుర్గం నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# మల్యాల లో మాజీ ఎంపీ వినోద్ కుమార్ జన్మదిన వేడుకలు

మల్యాల, ప్రభాతవార్త



మండల కేంద్రంలో మంగళవారం కరీంనగర్ మాజీ ఎంపీ, బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు బోయినపల్లి వినోద్ కుమార్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా మల్యాల మండల టిఆర్ఎస్ అధ్యక్షులు జనగాం శ్రీనివాస్ ఆధ్వర్యంలో కేకులు కత్తిరించి సంబరాలు నిర్వహించారు, కార్యక్రమంలో పోతారం, నూకపల్లి సింగిల్ విండో చైర్మన్లు ఐల్నేని సాగర్ రావు, బోయినపల్లి మధుసూదన్ రావు, మాజీ ఎంపీపీ తైదల శ్రీలత, తాజా మాజీ సర్పంచులు సుంకే లచ్చన్న, గడ్డం మల్లారెడ్డి , ఎడిపల్లిఅశోక్, బుచ్చన్న, గంగన్రాజ , సీనియర్ నాయకులు సామల దేవరాజ్ ,, అనిల్ రెడ్డి, అజార్, కొంక నరసయ్య, మిట్టపల్లి దశరథం , కాశీ కంటి స్వామి, అరుణ్ ,బెజ్జంకి చిన్న దుర్గయ్య, గుర్రం మల్లేశం ,చందు, రియాజ్ చక్ర రమేష్, కాంతయ్య పాల్గొన్న

## బి ఆర్ ఎస్ నుంచి కాంగ్రెస్ లోకి చేరికలు

మల్యాల, ప్రభాతవార్త



మల్యాల మండలంలోని మద్దుట్ల గ్రామానికి చెందిన బిఆర్ ఎస్ కు చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు, ఈ మేరకు మంగళవారం మద్దుట్ల బి ఆర్ ఎస్ కు చెందిన అరుణ్ రావు, గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, సత్యం రావు తో పాటు మరో 30 మంది అనుచరుల తో కలిసి కాంగ్రెస్ పార్టీలో తీర్థం పుచ్చుకున్నారు, ఈ మేరకు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించి, స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు, కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని మల్లేశ్వరి శ్రీనివాస్ గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు దొంగ ఆనంద రెడ్డి, మల్యాల సింగిల్ విండో చైర్మన్ ముత్యాల రామ్ లింగారెడ్డి, మాజీ ఎంపీపీ దారం ఆది రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు వెల్మ లక్ష్మారెడ్డి,స్థానిక నాయకులు శ్యాంసుందర్ మైపాల్ రావు, నరేష్, శరత్, మిలిటరీ శ్రీనివాస్ ,నులుగొండ సురేష్ పాల్గొన్నారు

# హిమ్మత్ నగర్ గ్రామస్థుల బిక్షాటన

-- 13వ రోజుకు చేరిన రిలే నిరాహార దీక్ష....




**వీణవంక, ప్రభాత వార్త:** తమ రెవెన్యూ గ్రామమైన కొండపాక ఇసుక రీచ్ ద్వారా మా గ్రామం నుండి రవాణా జరుగుతున్న ఇసుక లారీలలో కొండపాక గ్రామస్తుల వలె పరదాలు కప్పే పనిలో మాకు వాటా కల్పించాలని వీణవంక మండలంలోని హిమ్మత్ నగర్ గ్రామస్థులు చేస్తున్న రిలే నిరాహార దీక్ష మంగళవారానికి 13వ రోజుకు చేరుకొంది. ఈ సందర్భంగా నిరసనలో భాగంగా గ్రామస్తులు గ్రామంలో ఇంటింటికి బిక్షాటన కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం మాజీ ఎంపిటిసి, రాజకీయ కురువృద్ధుడు గెల్లు మల్లయ్య మాట్లాడుతూ తమ గ్రామం పురాతన కాలం నుండి కొండపాక రెవెన్యూలో కొనసాగుతుందని, నేటి వరకు అన్నదమ్ముల వలె సంబంధాలున్నాయని, ఆ గ్రామం నుండి క్షౌర వృత్తి, పండుగ, పబ్బాలకు డప్పులు మా గ్రామంతోనే ముడిపడి ఉన్నాయని అన్నారు. అంతే కాకుండా గ్రామం రెవెన్యూ, మైనింగ్ కు సంబంధించిన డబ్బులు ఆ గ్రామ పంచాయతీలో జమ అవుతున్నందున్న, విడదీయరాని బంధం ఉందని అన్నారు. అందుకని పనిలో వాటా కల్పించాలని కేంద్రమంత్రితో పాటు జిల్లా కలెక్టర్, తహశీల్దార్, వివిధ శాఖల అధికారుల దృష్టికి తీసుకెళ్లామని, దీనిపై అధికారులు చొరవ చూపనట్లయితే ఆమరణ దీక్ష కు పూనుకొంటామని వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ విండో చైర్మన్ సమ్మయ్య, మాజీ ఎంపిటిసి మమత తిరుపతి రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ రమేష్, గ్రామస్తులు భాస్కర్ రెడ్డి, నల్ల రవీందర్ రెడ్డి, సంపత్ రెడ్డి, గట్టయ్య, లకోట వెంకన్న, సంపత్ రావు, రాచర్ల మల్లయ్య, రాజమల్లు, జాఫర్ తో పాటు బండారి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు సైకిళ్లను పంపిణి చేసిన బిజెపి జిల్లా అధ్యక్షుడు

వీణవంక, ప్రభాత వార్త:

మోదీ కానుకగా కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ జన్మదినం సందర్భంగా 10వ తరగతి విద్యార్థి, విద్యార్థినీలకు సైకిళ్లను ప్రారంభించగా అందులో భాగంగానే మంగళవారం వీణవంక మండలంలోని చల్లూరు, మామిడాల పల్లి ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు మండల విద్యాధికారి సుద్దాల శోభారాణి సైకిళ్ల పంపిణిని ఏర్పాటు చేయగా దీనికి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణా రెడ్డి, మండల అధ్యక్షుడు బత్తిని నరేష్ లు ముఖ్య అతిథులుగా హజరై విద్యాధికారినితో కలిసి ప్రారంభించారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి చదువుతున్న 20 వేల మంది విద్యార్థులకు అందించడం గొప్ప విషయమని కొనియాడారు. దీంతో విద్యార్థులకు ప్రయాణ, రవాణా కష్టాలు దూరమవుతాయని అన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల ప్రయాణ, రవాణా కష్టాలు రాష్ట్ర ప్రభుత్వం పాటించుకోకపోవడం బాధాకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు సంపత్ కుమారాచార్య, జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకట రెడ్డి, జిల్లా కార్యదర్శి నర్సింహా రాజు, జిల్లా కార్యవర్గ సభ్యుడు సంపత్ రావు, మాజీ మండల అధ్యక్షుడు ఆదిరెడ్డి, ఉడుత కుమార్, సీనియర్ నేతలు లింగా రెడ్డి, వినోద్, ముత్యాల రవీందర్, భాస్కర్, వెంకటేష్, నాగరాజు, శ్రీనివాస్, వెంకట్ రెడ్డి, రాజిరెడ్డి, గోపినాథ్, నాని, శ్రీనివాస్, యాదగిరితో ఉపాధ్యాయులు, కార్యకర్తలు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

చొప్పదండి వార్త

# రజక సంఘం అధ్యక్షునిగా మావురం రాములు

చొప్పదండి ప్రభాతవార్త,



మండల రజక సంఘం అధ్యక్షునిగా చొప్పదండి పట్టణానికి చెందిన మావురం రాములు ను నియమించారు ఈ మేరకు జిల్లా శాఖ అధ్యక్షులు దుబ్బాక రమేష్ నియామక పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా మావురం రాములు మాట్లాడుతూ సంఘ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు ప్రభుత్వం నుండి సంక్షేమ పథకాలు రాయితీలను వచ్చేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు ఈ సందర్భంగా తన ఎన్నికకు సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు

# రైతులకు పండ్ల తోటలపై అవగాహన

గంగాధర ప్రభాతవార్త,



గంగాధర మండలం లోని రైతు వేదిక లో డివిజన్ స్థాయి రైతు లకుఅవగాహన కార్యక్రమం నిర్వహించారు, ఈ సందర్భంగా జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ అధికారి కమలాకర్ రెడ్డి ఉద్యాన పథకాల మీద వివరిస్తూ ఉద్యాన రైతుల కోసం చాలా పెద్దమొత్తంలో రాయితీలు ఇస్తున్నట్లు తెలిపారు, అదే విధంగా ఆయిల్ పామ్ పంట జిల్లాలో 2350 ఎకరాలలో ఆయిల్ పామ్ సాగు అవుతున్నాయని తెలిపారు..ఈ పంట ఒకసారి నాటుకుంటే 30 ఏండ్ల వరకు దిగుబడి నిరంతరం ఉంటుందని తెలిపారు.రైతులు తప్పకుండా ఆయిల్ పామ్ పంటల వైపు దృష్టి సారించాలని ఆయన కోరారు..ఈ కార్యక్రమం అనంతరం రైతుల పండ్లతోటలు సందర్శించడం జరిగింది, ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి శ్రీనివాస్ డివిజన్ ఉద్యాన అధికారి రోహిత్ చింతల, ఏఈఓ వేదిక, లోహియా ఫీల్డ్ ఆఫీసర్ శ్రవణ్ డివిజన్ రైతులు పాల్గొన్నారు.

# నీటి నిలువలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

సిహెచ్ఓ వెంకటస్వామి

**చొప్పదండి ప్రభాతవార్త,**



ప్రజా నివాసాలలోని సమీపంలో నీటి నిల్వలు ఉండకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిహెచ్ఓ వెంకటస్వామి సూపర్వైజర్ శ్రీదేవి అన్నారు ఈ మేరకు మంగళవారం పట్టణంలో డ్రైడే నిర్వహించగా వారు పలు వార్డులను సందర్శించి నీటి పరిసరాలను సున్నంగా పరిశీలించారు ఈ సందర్భంగా నీటినిలు ఉన్న వాటిని పారబోశారు ప్రజలకు అవగాహన కల్పించారు నీటి నిలువవల్ల దోమలు ఉత్పత్తి అవుతాయని దానివల్ల ప్రజారోగ్యం దెబ్బతింటుందని అన్నారు మన పరిసరాలను మనం పరిశుభ్రంగా ఉంచుకుంటే ఆరోగ్యంగా ఉంటామన్నారు ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ జాకీర్ హుస్సేన్ఏఎన్ఎం నల్లల పుష్పలత ఎంపీహెచ్ఏ ఆశా వర్కర్లు పి సుజాత కే వసంత తదితరులు పాల్గొన్నారు

## ఆశిరెడ్డి పల్లె పాఠశాలలో జాతీయ జెండా ప్రదర్శన

చందుర్తి జూలై 22 ప్రభాతవార్త



జాతీయ జెండా దినోత్సవాన్ని పురస్కరించుకొని చందుర్తి మండలం ఆశిరెడ్డి పల్లె గ్రామంలో జాతీయ జెండాను మంగళవారం ప్రదర్శించారు, ప్రాథమికోన్నత పాఠశాలలో జెండా ప్రదర్శన చేపట్టారు,ఈ సందర్భంగా విద్యార్థులు జాతీయ జెండాను చేతిలో పట్టుకొని ప్రదర్శన చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీలత మాట్లాడుతూ... రెపరెపలాడే మూడు రంగుల జెండా భారతీయులలో గొప్ప స్ఫూర్తిని చాటుతూ దేశభక్తిని చాటిందన్నారు, మన జెండా దేశానికి బానిస సంకెళ్ల నుంచి విముక్తి కల్పించడంతోపాటు సమస్త భారతావని ఏకతాటిపైకి వచ్చేలా చేసిందన్నారు. దేశ సమగ్రతను, సార్వభౌమత్వాన్ని ప్రతిబింబింపజేసే త్రివర్ణ పతాకాన్ని 1947, జులై 22న జరిగిన సమావేశంలో రాజ్యాంగ సభ ఆమోదించిందన్నారు. త్రివర్ణ పథకాన్ని తెలుగువారైన పింగళి వెంకయ్య రూపొందించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సంపతి రమేష్ విద్యార్థులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ గోదావరిఖని వాసవి అధ్యక్షులు కొమురవెల్లి సుధాకర్ ఆధ్వర్యంలో ఖనిలో పలు సేవా కార్యక్రమాలు

గోదావరిఖని, ప్రభాతవార్త



లయన్స్ క్లబ్ ఆఫ్ గోదావరిఖని వాసవి అధ్యక్షులు కొమురవెల్లి సుధాకర్ అరుణ దంపతుల మనువరాలు సరోజన జన్మదినం సందర్భంగా పలు సేవా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా 320 జి ఫస్ట్ వైస్ డిస్టిక్ గవర్నర్ లయన్ మోర బద్రిశం హాజరయ్యారు. లక్ష్మీ నగర్ లేబర్ అడ్డా దగ్గర 150 మందికి ఇడ్లీ అల్పాహారాన్ని అందించారు. 10 నిరుపేద కుటుంబాలకు నెలకు సరిపడా నిత్యవసర సరుకులు అందజేశారు. గౌతమి నగర్‌లోని ప్రజా పాఠశాలలో 120 మంది విద్యార్థులకు సరిపడా నోట్ బుక్స్, ప్యాడ్స్, బెల్ట్స్, పెన్నులు పంపిణీ చేశారు. వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో మొక్కలు నాటడం, ఆటోనగర్లో నిరుపేదలకు స్కూల్ విద్యార్థులకు నోట్ బుక్స్‌తో పాటు నిరుపేదలకు నిత్యవసర సరుకులు అందించారు. పెద్దపల్లిలోని మిషన్ హై స్కూల్లో స్కూలు విద్యార్థులకు నోట్ బుక్స్‌తో పాటు స్కూల్‌కి సంబంధించిన సామాగ్రి పంపిణీ చేశారు. అదేవిధంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుధాకర్ కుమారులు రోహిత్, రాహుల్, క్లబ్ కోశాధికారి శ్రవణ్, రీజన్ చైర్మన్ కజాంపురం రాజేందర్, జోన్ చైర్మన్ నార్ల ప్రసాద్, ప్యాట్ కోఆర్డినేటర్స్ బంక రామస్వామి, శేగంటి నరేష్, లయన్స్ క్లబ్ ఆఫ్ గోదావరిఖని స్ఫూర్తి అధ్యక్షులు మామిడిపల్లి శ్రీధర్, సెక్రటరీ కొల్లూరు విజేందర్, ట్రెజరర్ కొలిపాక సతీష్, కోదాటి ప్రవీణ్, జయప్రకాష్ చౌదా, ఎస్.గోపాల్ రావు, సురేష్ పటేల్, జ్యోతిరాం పాటిల్, శేగంటి విక్రమ్, బొల్లం అరుణ్ కుమార్, రావికంటి శశిధర్, లయన్స్ క్లబ్ ఆఫ్ గోదావరిఖని అధ్యక్షులు చందర్ గుప్తా తదితరులున్నారు.

## ఎర్త్ సైన్స్‌యూనివర్సిటీ ఇన్చార్జి రిజిస్ట్రార్‌గా ఆచార్య రామచంద్రం

ఎడ్యుకేషన్ కేయూ, జూలై 22 ప్రభాతవార్త :

కొత్తగా ఏర్పాటైన డాక్టర్ మన్మోహన్‌సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సి టీ", కొత్తగూడెంకు ఇంచార్జ్ రిజిస్ట్రార్‌గా కాకతీయ విశ్వవిద్యా లయ రిజిస్ట్రార్ ఆచార్య వి.రామ చంద్రంను నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈ నియామకాన్ని డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ" ఇంచార్జ్ వైస్ ఛాన్సలర్ విన్నపంతో, కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య కె.ప్రతాప్‌రెడ్డి ఆదేశాల మేరకు, సహాయ రిజిస్ట్రార్ పంజాల శ్రీధర్ జారీచేశారు.

## గుంతల మయంగా మారిన రహదారి

◆నిలిచిపోయిన ఆర్టీసీ బస్సులు

చందుర్తి జూలై 22 ప్రభాతవార్త



చందుర్తి మండలం కిష్టం పేట గ్రామం నుండి నక్క పల్లి వరకు గల రహదారి వర్షాలకు గుంతల మయంగా మారడంతో ఆర్టీసీ బస్సు సౌకర్యం నిలిచిపోయింది, రహదారికి మరమ్మత్తులు చేపట్టి బస్సు సౌకర్యం కల్పించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు, ప్రతి వర్షాకాలం రహదారి బురద మయంగా మారడంతో రహదారి చెడిపోవడంతో రాకపోకలకు ఇబ్బందులు తలెత్తుతున్నాయని వెంటనే రహదారికి మరమ్మతులు చేపట్టాలని కిష్టంపేట, నక్కపల్లి వాసులు డిమాండ్ చేస్తున్నారు,

## మరణంలో ఇద్దరికి కంటి చూపు

గోదావరిఖని, ప్రభాతవార్త



సోమవారం అర్ధరాత్రి ఎన్టీపీసీ ఆటో నగర్ ప్రాంతంలో రాజీవ్ రహదారిపై రోడ్డు దాటుతుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఎన్టీపీసీలోని సోలార్ ప్లాంటులో పని చేసే సుభాష్ నగర్‌కు చెందిన బోయిని జశ్వంత్(19) నేత్రాలను కుటుంబ సభ్యులను దానం చేశారు. జశ్వంత్ నేత్రాలను దానం చేస్తే ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించవచ్చని కుటుంబ సభ్యులకు ఎల్వి ప్రసాద్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ ప్రదీప్ నాయక్ అవగాహన కల్పించగా, బిడ్డను కోల్పోయిన దుఃఖంలో ఉన్న తల్లి లక్ష్మీ, సోదరి వర్షిత, సోదరుడు వేణు స్పందించి జశ్వంత్ నేత్రాలను దానం చేయడానికి అంగీకారం తెలిపారు. దీంతో జశ్వంత్ నేత్రాలను ఐ బ్యాంక్ టెక్నీషియన్ ప్రదీప్ నాయక్ సేకరించి హైదరాబాదుకు తరలించారు. ఇద్దరు అంధులకు వెలుగులు ప్రసాదించడానికి నేత్రదానానికి అంగీకారం తెలిపిన కుటుంబ సభ్యులను సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, గౌరవ అధ్యక్షులు సానా రామకృష్ణారెడ్డి, ముఖ్య సలహాదారులు నూక రమేష్, కార్యదర్శి భీష్మాచారి, ప్రచార కార్యదర్శి కే ఎస్ వాసు, రామగుండం లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షులు పి. మల్లికార్జున్, లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఎల్లప్ప, కార్యదర్శి సారయ్య, కోశాధికారి రాజేందర్ తదితరులు అభినందించారు. జశ్వంత్ అకాల మరణం పట్ల ప్రగాఢ సంతాపాన్ని ప్రకటించారు.

## వైభవోపేతంగా మహాసుదర్శన యాగం

స్త్రీమూర్తులచే కుంకుమార్చన

గోదావరిఖని, ప్రభాతవార్త



గోదావరిఖనిలో లోక కల్యాణార్థం రాష్ట్రీయ సాధు సంరక్షణ సమితి జిల్లా అధ్యక్షులు తూడి శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో శ్రీ మహా సుదర్శన, శ్రీ రాజా శ్యామల త్రయత్నీకా యజ్ఞ మహోత్సవంలో భాగంగా రెండవ రోజు వైభవో పేతంగా మహాసుదర్శన యాగం, స్త్రీమూర్తులచే కుంకుమార్చన కార్యక్రమాలు జరిగాయి. గోదావరిఖని జీఎం కాలనీలోని సత్యసాయి నిలయంలో జరుగుతున్న ఈ మహాయజ్ఞంలో దేశ నలుమూలల నుంచి వివిధ పీఠాధిపతులు హాజరవుతున్నారు. రెండవ రోజు కేదారనాథ్ క్షేత్ర పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ శివ రుద్ర స్వామి విచ్చేసి మార్గదర్శనం చేశారు. నివేదన, మంత్రపుష్పం,ఆశీర్వచనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ రాజ రాజేశ్వర పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ అంబికేశ్వరా స్వామి, శ్రీశ్రీశ్రీ కరుణానంద గిరి స్వామి, శ్రీశ్రీశ్రీ అభినవ కల్యాణానంద భారతి స్వామి, శ్రీశ్రీశ్రీ రాఘవేంద్ర స్వామి, శ్రీ త్రిశక్తి షణ్ముఖ స్వామి, శ్రీ మాత మహేశ్వరి దేవి, శ్రీ శివ ప్రియానంద స్వామి పాల్గొన్నారు. అదేవిధంగా నేడు శ్రీ రాజశ్యామల యాగం, ప్రత్యాంగిరి, వారహి దేవి హోమాలు, పూర్ణహుతి, మంత్రపుష్పం, మహదాచిర్వచనంతోపాటుగా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఈ ఉత్సవంలో త్రిశక్తి మాత స్వచ్ఛంద సేవా సమితి సభ్యులు కోమల్ల మహేష్, అరవింద్ స్వామి, మచ్చ విశ్వాస్, కుమారస్వామి, రవి భవాని, రాజు అమ్మ, మీసాల కృష్ణ, ఎం.శంకరయ్య, మల్లేశ్వర్ రావుతో పాటు అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# వేములవాడ వార్త

## చందుర్తిలో మాజీ ఎంపీ వినోద్ కుమార్ జన్మదిన వేడుకలు


చందుర్తి జూలై 22 ప్రభాతవార్త



కరీంనగర్ మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ జన్మదిన వేడుకలను చందుర్తి మండల కేంద్రంలో మార్కండేయ దేవాలయంలో మాజీ ఎంపీపీ చిలుక పెంటయ్య ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా కేకు కోసి వేడుకలు నిర్వహించారు, ఈ సందర్భంగా చిలుక పెంటయ్య మాట్లాడుతూ వినోద్ కుమార్ ఆయురారోగ్యాలతో ఉండాలని భగవంతుడిని కోరారు, ఈ కార్యక్రమంలో ప్యాక్స్ చైర్మన్ తిప్పని శ్రీనివాస్ మాజీ కోఆప్షన్ సభ్యులు బత్తుల కమలా కర్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ సిరికొండ మల్లయ్య. నాయకులు మార్త గంగాధర్. లక్కర్సు మహేష్,బత్తుల శ్రవణ్. గొల్లెం రాజు బత్తుల వంశీ. చిలుక దేవరాజం, అడగట్ల శంకర్,నడిగట్ల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఏకలవ్య ఆవాస పాఠశాలలో బోనాల పండుగ

ప్రభాతవార్త కొనరావుపేట



తెలంగాణ రాష్ట్ర సంప్రదాయాల్లో ముఖ్యమైన బోనాల పండుగను మండలంలోని ఏకలవ్య ఆవాస పాఠశాలలో సీసీఏ కమిటీ ఆధ్వర్యంలో ఎంతో ఘనంగా నిర్వహించారు.బోనాల ప్రాముఖ్యతను వివరించేందుకు పాఠశాల అధ్యాపకులు చక్కటి ఉపన్యాసాలు అందించి, విద్యార్థులకు ఈ పండుగ ఆధ్యాత్మికత,సాంస్కృతిక ప్రాముఖ్యత గురించి తెలియజేశారు. అమ్మవార్లకు ప్రత్యేక విద్యార్థినీలు ప్రత్యేక పూజలు నిర్వహించారు విద్యార్థులుసాంప్రదాయ వేషధారణలతో పాల్గొన్నారు. ముఖ్యంగా పోతరాజు వేషం విద్యార్థుల్ని విశేషంగా ఆకట్టుకుంది. విద్యార్థుల అందమైన నృత్యలు అందర్నీఆకట్టుకున్నా పాఠశాలలోనేఉత్సాహవంతమైన వాతావరణం కల్పించి వారిలో ఆనందాన్ని, సమాజంతో అనుబంధాన్ని పెంపొందించడానికి ఈ బోనాల కార్యక్రమం ద్వారా విద్యార్థులు తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలు, ఆకట్టుకున్నాయి ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ రామ్ సూరజ్ యాదవ్ వైస్ ప్రిన్సిపాల్ ఉపాధ్యాయురాలు ఉపాధ్యాయులు విద్యార్థినిలు, విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

## మంగళపల్లెలో రేషన్ కార్డుల పంపిణీ

ప్రభాతవార్త కొనరావుపేట

తెలంగాణ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా అమలు చేసిన రేషన్ కార్డులను మండలంలోని మంగళ్లపల్లె కాంగ్రెస్ నాయకులు 24 మంది లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డు పత్రాలను పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలనునెరవేర్చుకుంటుందని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బాధవేణి బాలరాజు ఉప్పల మల్లేశం బాధవేణి శేఖర్ బాధ వేణి మల్లేశం రేషన్ కార్డ్ లబ్ధి దారులు తదితరులు పాల్గొన్నారు



# చదువు ఒక్కటే జీవితాన్ని ఉన్నత స్థాయికి తీసుకెళ్తుంది

మంథని ప్రభాతవార్త

చదువు ఒక్కటే జీవితాన్ని ఉన్నత స్థాయికి తీసుకు వెళుతుందని, ఏకాగ్రతతో చదువుకుంటే అనుకున్నది సాధించవచ్చు అని మంథని ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అంకరి కుమార్ పేర్కొన్నారు. మంగళవారం మంథని ప్రెస్ క్లబ్ లో ఐఐటి లో ప్రవేశం పొందిన గంధం చైత్రను ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ జీవితంలో చదువు ద్వారా అనుకున్నది సాధించవచ్చని, చదువు ఒక్కటే ఉన్నత స్థాయిలో నిలబెడుతుందని వారు తెలిపారు. నేటి రోజుల్లో



అనేక మాధ్యమాల ద్వారా విద్య అందించబడుతుందని, యువత కష్టపడి చదువుకొని జీవితంలో అత్యున్నత స్థాయికి ఎదగాలని వారు తెలిపారు. మారుమూల ప్రాంతమైన మంథని నుండి గంధం చైత్ర ఐఐటిలో ప్రవేశం సాధించడం గర్వకారణంగా ఉందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంథని ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి పోతరాజు సమ్మయ్య, కోశాధికారి తగరం రాజు, సహాయ కార్యదర్శి గంధం ఆంజనేయులు, సీనియర్ పాత్రికేయులు కొమురోజు మారుతి, కొమురోజు చంద్రమోహన్, ఆర్ల బాపు, లక్కాకుల నాగరాజు, బాసాని సాగర్, గంధం ఆంజనేయులు తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్సిఓఎ క్లబ్‌లో క్వార్టర్ కౌన్సెలింగ్

గోదావరిఖని, ప్రభాతవార్త.



కేటగిరి 1 నుంచి 6 వరకు సింగరేణి ఆర్జీ రీజియన్‌లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు ఆర్సిఓఎ క్లబ్‌లో మంగళవారం క్వార్టర్ కౌన్సెలింగ్ నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎస్ఓటూజిఎం ఆంజనేయప్రసాద్ హాజరై కౌన్సెలింగ్ చేపట్టారు. డి, టి2, ఎండి, ఎస్‌టి!!2 ౖటైప్ క్వార్టర్‌లకు ఈ కౌన్సెలింగ్ నిర్వహించారు. అర్హత, గ్రేడ్, పదవీని బట్టి క్వార్టర్లను కేటాయించారు. మెత్తం 327 క్వార్టర్‌లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. కౌన్సిలింగ్‌లో 205 మంది ఉద్యోగులు హాజరు అవగా, 48 క్వార్టర్‌లను ఉద్యోగులకు కేటాయించారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, ఎఐటియుసి బ్రాంచి సెక్రటరీ అరెల్లి పోశం, ఏరియా సెక్యూరిటీ అధికారి వీరా రెడ్డి, సీనియర్ పిఓ హనుమంత రావు, జీదుల శ్రీనివాస్, సంక్షేమ అధికారి నిహాల్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, సాయినాథ్, సెక్యూరిటీ సిబ్బంది తిరుపతి, అస్లాం పాల్గొన్నారు.

## కార్మికులకు సౌకర్యాలు కల్పించాలి

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణి జిడికె 11వ గనిపై కార్మికులకు కనీస సౌకర్యాలు కల్పించాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి అన్నారు. 11వ గనిని మంగళవారం ఆయన సందర్శించి, కార్మికులను కలిసి సమస్యలను అడిగితెలుసుకున్నారు. తమకు కనీసం వస్తువులు భద్రపరచుకోవడానికి లాకర్స్ లేవని, ఇలా చెక్క పెట్టలలో వస్తువులను దాచుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిరదని, ఉన్న పాత రేకుల షెడ్లు కూడా వర్షం వస్తే ఉరుస్తున్న పరిస్థితి ఉందని, బట్టలు ఆరేసుకోవడానికి ఫ్యాన్ సౌకర్యం సరిగా లేని పరిస్థితి ఉందని, ఉదయం భోజనం చేస్తున్నప్పుడు కోతుల బెదిరింపులతో ఆందోళన చెందాల్సిన పరిస్థితి ఉందని, కుక్కలు, కోతులు, పాములు మాతో పాటే సహా జీవనం కొనసాగిస్తున్న పరిస్థితులలో భయాందోళన చెందుతున్నామని కార్మికులు తమ దృష్టికి తీసుకు వచ్చారని తెలిపారు. వెంటనే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామనని అన్నారు. సమస్యలు పరిష్కరించని పక్షంలో ఆందోళనలు, పోరాటాలకు దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్జీ 1 అధ్యక్ష కార్యదర్శులు ఆరెపల్లి రాజమోళి, మెండె శ్రీనివాస్, బొగ్గారం శ్రీనివాసరావు, ఫిట్ కార్యదర్శి జంగాపల్లి మల్లేష్, మునుకుంట్ల రామన్న, సిహెచ్.దేవేందర్, మహేందర్, లక్ష్మణరావు, కార్మికులు పాల్గొన్నారు

## నేడు బిఎంఎస్ ఆవిర్భావ వేడుకలు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

ఈ నెల 24 నుంచి సెప్టెంబర్ 17 వరకు బిఎంఎస్ ఆధ్వర్యంలో ఆందోళనలు నిర్వహిస్తామని సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య, ప్రధాన కార్యదర్శి వై.సారంగపాణి పిలుపునిచ్చారు. యైటింక్లయిన్‌కాలనీలోని బిఎంఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. నేడు బిఎంఎస్ 70వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని సింగరేణిలోని అన్ని గనులు, డిపార్ట్‌మెంట్‌లపై వేడుకలను ఘనంగా నిర్వహించి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. బొగ్గు పరిశ్రమల్లో రెగ్యూలర్ ఉద్యోగులను త్వరగా నియమించాలని, బొగ్గు ఉత్పత్తిలో కనీసం 50శాతం రెగ్యూలర్ ఉద్యోగుల భాగస్వామ్యం ఉండేలా చూసుకోవాలని, కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ కార్మికులకు హైపవర్ కమిటీ వేతనాలు, సామాజిక భద్రత, క్వార్టర్ సౌకర్యం కల్పించడం, ఉద్యోగ భద్రత, వార్షిక బోనస్ చెల్లింపు తదితర ప్రధాన డిమాండ్లతో బొగ్గు పరిశ్రమలోని అన్ని కంపెనీలలో రెగ్యులర్ కార్మికుల



సంఖ్య రోజు రోజుకూ తగ్గుతోంది. కాబట్టి, రెగ్యులర్ ఉద్యోగులను వీక్లెనంత త్వరగా 4 దశల్లో ఆందోళనలు చేపడుతామని తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు వడ్డెపల్లి కుమారస్వామి, పొన్నమనేని వేణుగోపాల రావు, మాదాసి రవీందర్, గట్టు శ్రీనివాస్ తదితరులున్నారు.

## గొర్రెల కాపరి కుటుంబాన్ని ఆదుకోవాలి ఆర్డీఓకు వినతి పత్రం అందించిన యాదవ్ సంఘం



మంథని రూరల్ ప్రభాతవార్త

మండలంలోని సిరిపురం గ్రామంలో పిడుగుపాటుకు 36 గొర్రెలను కోల్పోయిన గొర్రెలకాపరి పుట్ట పోచం కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకోవాలని రెవిన్యూ డీవిజినల్ అధికారికి, మంథని తహసీల్దార్ కుమంథని యాదవ సంఘ అధ్యక్షులు పర్శవేన మోహన్ యాదవ్ ఆధ్వర్యంలో మంగళవారం వినతిపత్రం అందించారు. చిల్లపల్లి గ్రామానికి చెందిన పుట్ట పోచయ్య సిరిపురం దగ్గర గోదావరి ఒడ్డుకి తన గొర్లను మేపాడానికి వెళ్లగా సాయంత్రం 5 గంటల సమయంలో ఒకేసారి పెద్ద శబ్దంతో గొర్ల మంద పైన పిడుగు పడటంతో 36 గోర్లు అక్కడికి అక్కడే పిడుగు పాటుతో చనిపోయాయని స్వల్పహాలతో ప్రాణాలు దక్కించుకున్న పోచయ్య గొర్రెలకాపరి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకొని నష్టం పరిహారం చెల్లించిచాలని యాదవసంఘనాయకులు విజప్తిచేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు కనవేన శ్రీనివాస్,సదానందం,జాగరి సది తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన చేప విత్తనాలను పంపిణీ చేయండి

మంథని ప్రభాతవార్త



గతి సంవత్సరం లాగా కాకుండా ఈ సంవత్సరం మత్స్యకారులకు నాణ్యమైన చేప విత్తనాలను పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఫిషరీస్ చైర్మన్ మెట్టు సాయికుమార్ జిల్లా మత్స్యశాఖ పోతరవేనా క్రాంతికుమార్ కోరారు. మంగళవారం హైదరాబాద్ లోని రాష్ట్ర ఫిషరీస్ కార్యాలయంలో రాష్ట్ర చైర్మన్ మెట్టు సాయి కుమార్ ను మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సంవత్సరం ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని సరియైన సమయంలో నాణ్యత గల చేప పిల్లలను అందించేలా చూడాలని కోరాడు.దీనికి పూర్తి సానుకూలంగా స్పంచించిన ఛైర్మన్ కు క్రాంతి కుమార్ ధన్యవాదాలు తెలిపారు.

# మంథని వార్త

## మహాలక్ష్మి పథకం విజయవంతం కావడంతో నేడు సంబరాలు



మంథని ప్రభాతవార్త

క్రాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత రవాణా మహాలక్ష్మి పథకం ద్వారా రూ.200 కోట్ల ప్రయాణాలఖిమైలురాయిని చేరుకున్న నేపథ్యంలో నేడు మంథని డిపో లో సంబరాలు నిర్వహించనున్నట్లు డి ఎం శ్రావణ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం డిపో ఆవరణలో బాల బాలికలకు వ్యాసరచన పోటీలు బాలికలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని బస్సు డిపోలలో సంబరాలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిన సందర్భంగా ఈ పోటీలను నిర్వహించారు. మహాలక్ష్మి పథకం 2023 డిసెంబర్ 9న ప్రారంభమైనప్పటి నుండి మహిళల నుండి మంచి స్పందన వస్తు ఈనెల 23 నాటికి ఆ సంఖ్య రూ.200 కోట్లు చేరుకుందన్నారు. డిపో ఆవరణలో ముగ్గుల పోటీలు మరియు వ్యాసరచన పోటీలలో గెలుపొందిన వారికి నేడు బస్టాండ్ ఆవరణలో బహుమతులు అందించబడుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ ఏంజిల్, సెక్యూరిటీ హెడ్ కానిస్టేబుల్ సాగర్, మెకానికల్ డిప్యూటీ సూపర్డెంట్ ఇక్బాల్ సోషల్ మీడియా ఇన్చార్జ్ దండే సదానందం తదితరులు పాల్గొన్నారు.

## పిడుగుపాటుకు మరణించిన గొర్రెలను పరిశీలించిన అధికారులు



మంథని రూరల్ ప్రభాతవార్త

మండలంలోని సిరిపురం గ్రామపంచాయతీ శివారు మంగళవారం పిడుగుపాటుకు మరణించిన గొర్రెలను బుధవారం తాసిల్దార్ కుమారస్వామి పరిశీలించారు. ఆర్ఐ అనిల్ రెడ్డి,పశు వైద్య అధికారి రవి కుమార్ చనిపోయిన గొర్రెలకు పంచనామా నిర్వహించరు. గొర్రెల కాపరి పుట్ట పోశం తనకు ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయం వచ్చే విదంగా చేసి ఆదుకోవాలని తాసిల్దార్ ను కోరారు .చనిపోయిన గొర్రెలకు నష్ట పరిహారం ప్రభుత్వం నుంచి రావటానికి జిల్లా కలెక్టర్ కు నివేదిక పంపించి నష్ట పోయిన గొర్రెల కాపరిని ప్రభుత్వం నుంచి ఆర్థికంగా ఆదుకుంటామని తెలిపారు.ఇట్టి కార్యక్రమం లో యాదవ సంఘం మండల అధ్యక్షుడు పర్షవేన మోహన్ యాదవ్, మాజీ సర్పంచ్ కనవేన శ్రీనివాస్, సదానందం తో పాటు యాదవులు పాల్గొన్నారు.

## నేడు నానో యూరియా పై అవగాహన

మంథని రూరల్ ప్రభాతవార్త

మంథని డివిజన్లో నానో యూరియా ఉపయోగాలు గురించి బుధవారం రైతులకు అవగాహన కల్పిస్తున్నట్లు వ్యవసాయ శాఖ ఏవో తెలిపారు. సూర్యపల్లి రైతు వేదికలో నిర్వహించే కార్యక్రమంలో నానో యూరియా ఉపయోగాల గురించి వివరించనున్నారనీ ఏఓ తెలిపారు. డివిజన్ లోని డీలరులు, వ్యవసాయ శాఖ విస్తరణ, వ్యవసాయ అధికారులకు, నానో యూరియాని రైతులకి చేరవలసిన ప్రణాళిక గురించి వివరించనున్నట్లు తెలిపారు.

## విద్యార్థులకు ఐడి కార్డులు పంపిణీ

ధర్మపురి, ప్రభాతవార్త



లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ధర్మపురి మండలం, కమలాపూర్ గ్రామంలో గల మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు మంగళవారం ఐడి కార్డులను పంపిణీ చేశారు. అలాగే జాతీయ పతాక దినోత్సవ వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంఈఓ సీతాలక్ష్మి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దేశభక్తిని కలిగి ఉండాలని, జాతీయ జెండా రూపకల్పన చేసిన పింగళి వెంకయ్యను స్మరిస్తూ, జాతీయ పథకాన్ని గౌరవించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహేష్ , లయన్స్ క్లబ్ బాధ్యులు పిన్న శ్రీనివాస్, మామిడాల రవీందర్, సర్జారావు, పప్పుల శ్రీనివాస్, ఒజ్జల మోహన్, పైడి మారుతి, కట్ట శ్రీహరి , కొండ వినయ్ , వెంకటేశ్వర్లు,రామన్న తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత శిఖరాలు చేరుకోవాలి

**- ఎంఈవో మడిపల్లి ఐలయ్య**

*నర్మెట, జూలై 22 ప్రభాతవార్త :*



విద్యార్థులు కష్టంగా కాకుండా ఇష్టంతో చదివి ఉన్నత శిఖరాలు చేరుకోవాలని ఎంఈఓ మడిపల్లి ఐలయ్య హార్ట్ టు హెల్ప్ చారిటబుల్ ట్రస్ట్ హైదరాబాద్ అధ్యక్షుడు మోడీ రవి నాయక్ అన్నారు. వెల్దండ ఉన్నత పాఠశాల విద్యార్థులకు దాతలు అమృత మోనిక అందించిన 210నోటు పుస్తకాలను మంగళవారం అందించిన సందర్భంగా వారు మాట్లాడారు . విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ చదువు, క్రీడలతో పాటు అన్నిరంగాలలో రాణించి ఉన్నత శిఖరాలు చేరుకోవాలన్నారు. ఈ సందర్భంగా ట్రస్ట్ అధ్యక్షుడు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా జనగామ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల పదవ తరగతి విద్యార్థులకు నోటు పుస్తకాలు స్టడీ మెటీరియల్స్ తో పాటు వార్షిక పరీక్షల ఫీజులు చెల్లిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో హెచ్ఎం అంజిరెడ్డి, ఉపాధ్యాయ శామ్యూల్ ఆనంద్, తిరుమల్ రెడ్డి, కృష్ణమూర్తి, బాల సిద్ధులు, రమేష్, మాధవి, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## పభుత్వ ప్రగతికి ప్రచారం కల్పించాలి

**-వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడిన**

**మంత్రి పొంగులేటి**

మహబూబాబాద్ టౌన్, జూలై22, ప్రభాతవార్త:

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి నాటి నుండి అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి వాటిని ప్రచారం చేయడంలో వెనుకపడ్డామని ప్రభుత్వం సాదించిన ప్రగతికి విస్తృత ప్రచారం కల్పించాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడారు. రాష్ట్రముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టామన్నారు. చేసిన పనులు సవివరంగా ప్రజల్లోకి తీసుకెళ్లలేకపోతూన్నమన్నారు. నేడు ప్రతిపక్షంలో ఉన్న పార్టీ పదేళ్లు అధికారంలో ఉన్న సమయంలో చేయని పనులను కూడా చేసినట్లు ప్రచారం చేసి ప్రజలను మభ్యపెట్టారన్నారు. ప్రభుత్వం తీసుకున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను విరివిగా ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత జిల్లాస్థాయిలో పౌరసంబంధాల శాఖ అధికారులదేనని ఈ బాధ్యతను సమర్ధవంతంగా నిర్వహించాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో మహబూబాబాద్ నుండి జిల్లా పౌరసంబందాల అధికారి పి.రాజేంద్రప్రసాద్, సిబ్బంది రాము పాల్గొన్నారు.

## మూగ జీవి ప్రాణాన్ని రక్షించిన యువకుడు

గొల్లపల్లి , ప్రభాతవార్త :



ఎండపల్లి మండల కేంద్రంలో రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ప్రాణాపాయ స్థితిలో ఉన్న కోతిని కాపాడిన యువకుడు. గొల్లపల్లి మండలం లోని బీర్రాజపల్లికి చెందిన ఎనగందుల రూపేష్ తన మిత్రులతో కలిసి సోమవారం ఎండపల్లి మండల కేంద్రానికి వెళ్లాడు. అక్కడ వానరం రోడ్డు దాటుతుండగా గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతో తీవ్రంగా గాయ పడింది. రూపేష్ స్పందించి పశు వైద్య సిబ్బందికి సమాచారం చెరవేశారు వైద్య సిబ్బంది చికిత్సను అందించారు. అయినా వానరం కోలుకోకపోవడంతో మంగళవారం తన సొంత ఖర్చులతో మరో ముగ్గురి మిత్రుల సాయంతో కోతిని కోరుట్లలోని దివంగత మాజీ ప్రధానమంత్రి పీవీ నరసింహారావు పశు వైద్య కళాశాలకు తరలించి చికిత్స అందించారు. మూగ జీవికి మెరుగైన వైద్యం అందించేందుకు కృషిచేసిన రూపేష్ కు, సహకరించిన మిత్రులకు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.

## నిషేధిత గంజాయి పట్టివేత

**◆కేసు నమోదు**

గొల్లపల్లి, ప్రభాతవార్త :

మండలం లోని లొత్తునూర్ గ్రామంలో అనుమానాస్పదంగా నడిచి వెళ్తున్న వ్యక్తి వద్ద గంజాయి దొరకటంతో పట్టుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ ఐ కృష్ణసాగర్ రెడ్డి తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి లోతునూరు గ్రామ శివారులో అనుమానాస్పదంగా కనిపిస్తున్న వ్యక్తిని ఆపి తనిఖీ చేయగా వెల్గటూర్ మండలం స్థంభంపల్లి గ్రామానికి చెందిన వ్యక్తి వద్ద 90 గ్రాముల గంజాయి దొరికింది అతనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. మండలంలో గంజాయి తాగిన అమ్మిన అలాంటి వారిపై చట్టపరపైన చర్యలు తీసుకుంటామని గంజాయి విక్రేతలు, తాగేవారు తెలిస్తే సమాచారం అందించాలని వారి పేరు గోప్యాంగా ఉంచుతామన్నారు.

## ఆయిల్ పామ్ సాగు పెంచేందుకు చర్యలు

**వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

*వరంగల్ బ్యూరో ,22 జులై , ప్రభాత వార్త*



వరంగల్ జిల్లాలో ఆయిల్ పామ్ సాగు విస ర్ణాన్ని మరింత పెంచేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లో సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గత మూడు సంవత్సరాల్లో 4668 ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు ద్వారా 1472 మంది రైతులు లబ్ది పొందరని, 202425 సంవత్సరంలో 780 ఎకరాలలో ఆయిల్ పామ్ ప్లాంటేషన్ జరిగిందని, నిర్దేశిత లక్ష ్యం మేరకు వెయ్యి ఎకరాలకు సాగు పెంచాలని అధికారులను ఆదేశించారు. ఆయిల్ పామ్ సాగు పురోగతిపై వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులు రెగ్యులర్ మానిటరింగ్ చేయాలని అన్నారు. ఆయిల్ పామ్ సాగుకు ఆసక్తి కనబర్చే రైతుల నుంచి త్వరితగతిన మొక్కలకు, డ్రిప్‌కు డీడీలు కట్టించాలని అన్నారు. ఆయిల్ పామ్ మొక్కలు నాటిన రైతుకు సబ్సిడీ అందేలా చూడాలని, డ్రిప్ ఇరిగేషన్ సౌకర్యం వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. యూరియా పంపిణీ ప్రణాళిక బద్దంగా జరగాలని, కొరత సంబంధించి ఎక్కడైనా చిన్న సమస్య వచ్చిన వెంటనే సంప్రదించాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జెడ్పి సీఈఓ రామిరెడ్డి, డీహెచ్ఎస్ఓ శ్రీనివాసరావు, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, డిసి ఓ నీరజ, డిఆర్డీఓ కౌసల్యాదేవి, వ్యవసాయ, ఉద్యనవనాల శాఖల మండల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ధర్మపురి వార్త

## ప్రవాసి ప్రజావాణిలో పిర్యాదు

గొల్లపల్లి, ప్రభాతవార్త :




దుబాయ్ లో బ్యాంకు ఖాతా లో ఇల్లీగల్ మనీ ట్రాన్సాక్షన్ కేసులో చిక్కుక్కున్న గొల్లపల్లి మండల కేంద్రానికి చెందిన తన భర్త కడ మల్లేష్ ను ఇంటికి రప్పించాలని కోరుతూ మహాత్మా జ్యోతిబాపులే ప్రజాభవన్ హైదరాబాద్ లో నిర్వహిస్తున్న ప్రజావాణి లో మంగళవారం ఎన్నారై సెల్ కన్వీనర్ మంద భీంరెడ్డి కి మల్లేష్ బార్య సరిత, తల్లి భూమక్క పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సరిత మాట్లాడుతూ తన భర్త మల్లేష్ ఎలాంటి నేరం చేయకున్నా దుబాయ్ లో అక్రమంగా కేసు నమోదు చేశారని 9900 దరమ్స్ డబ్బులు చెల్లించటంతో పాటు కోర్టు జైలు శిక్ష ఖరారు చేసిందని కూలీ పని చేసుకునే తమ వద్ద అంత డబ్బు లేదని ఐదు నెలలుగా పని లేకపోవడంతో తినటానికి తిండి లేక ఆరోగ్యం బాగాలేక బాధపడుతున్నాడని ఇంటి వద్ద పిల్లలు నాన్నా అని ఏడుస్తున్నారని ప్రభుత్వం ఆదుకుని తన భర్తను ఇంటికి రప్పించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

## ప్రమాదవశాత్తు నీటి కుంటలో పడి క్వారీ కూలి మృతి

పెగడపల్లి, ప్రభాతవార్త:

మండలంలోని నందగిరి గ్రామ శివారులో మైత్రి గ్రానైట్ క్వారీ లో పనిచేస్తున్న కూలి ప్రమాదవశాత్తు నీటి కుంటలో పడి మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రాజస్థాన్ కి చెందిన సాని (19) గత కొంతకాలం నుండి మైత్రి క్వారీలో పనిచేస్తున్నాడు. మంగళవారం ఉదయం వేకువ జామున పని చేసే క్రమంలో సాని అనే కూలి ప్రమాదవశాత్తు క్వారీ లోని నీటి కుంట లో పడి మృతిచెందినట్లు తెలిపారు .మృతుని అన్న సోమా పిర్యాదు , మేరకు స్టేషన్ హౌస్ ఆఫీసర్ శ్రీనివాస్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. సంఘటన స్థలాన్ని మల్యాల సిఐ నీలం రవి పరిశీలించారు.

## తెలంగాణ నీటి వాటాను కాపాడుకుందాం

**- బీఆర్ఎస్‌వి ఆధ్వర్యంలో ఆర్ట్సి కళాశాల ముందు ధర్నా**

*ఎడ్యుకేషన్ కేయూ, జూలై 22 ప్రభాతవార్త :*

హనుమకొండ జిల్లా లోని యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ సైన్స్ బీఆర్ఎస్‌వి ఆధ్వర్యంలో బనకచర్ల ప్రాజెక్టు, ఏపీ ప్రభుత్వం అక్రమ నీటి దోపిడీపై విద్యార్తులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్‌వి కేయూ అధ్యక్షులు బైరపాక ప్రశాంత్ మాట్లాడుతూ కెసిఆర్ సారథ్యంలో నీళ్లు, నిధులు, నియామకాలే ఎజెండాగా తెలంగాణ ఉద్యమం జరిగిందని, రాష్ట్రం సహకారమైన తర్వాత కెసిఆర్ సారథ్యంలో తెలంగాణప్రాంతం పచ్చని మణిహారంగా తయారైందని, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గోదావరి నది నుండి 200 టీఎంసీలను అక్రమంగా తరలించే కుట్రలు చేస్తున్నారని, ఇంతపెద్ద కుట్ర జరుగుతున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ కుట్రలను తిప్పికొట్టకుండా వారి అడుగులకు మడుగులు వత్తుతు కుట్రకోణానికి సహకరిస్తున్నారన్నారు. తెలంగాణ విద్యార్థి లోకం ఏకమై గోదావరి నది నుండి బనకచర్ల ప్రాజెక్ట్ పేరుతో ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు దోపిడీ చేసే 200టీఎంసీల నీళ్లను కాపాడుకోవాలని తెలిపారు. గోదావరి, కృష్ణ నదుల యాజమాన్య బోర్డులు, కేంద్ర జలసంఘం అనుమతుల్లేకుండా అపెక్స్ కౌన్సిల్లో చర్చలు జరగకుండా ప్రాజెక్ట్ నిర్మించారదని నిబంధనలు ఉన్న కానీ, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ఇవేవి లెక్కచేయకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునరుభజన చట్టాన్ని తుంగలో తొక్కుతూ నిర్మాణానికి సన్నాహాలు చేస్తున్నాడని తెలిపారు. ఈ క్రమంలో తెలంగాణ విద్యార్థి సమాజం మేల్కొని బనకచర్ల ప్రాజెక్ట్ కు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున పోరాడాలని అన్నారు కార్యక్రమంలో హనుమకొండ జిల్లా బిఆర్ఎస్వి జిల్లా కోఆర్డినేటర్స్ అరూరి రంజిత్, గండ్ర కోట రాకేష్ యాదవ్, రాష్ట్ర నాయకులు గొల్లపల్లి వీరస్వామి, రాసురి రాజేష్‌పాల్గొన్నారు.

# బడుగు, బలహీన, మైనార్టీల వర్గాల అభ్యున్నతే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం

◆ పెద్దపల్లిలో ఉర్దూ డిగ్రీ కళాశాల మంజూరుకి కృషి చేస్తా

◆ఎస్సీ, ఎస్టీ మైనార్టీ శాఖల మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

పెద్దపల్లి, ప్రభాతవార్త




బడుగు, బలహీన, మైనార్టీల వర్గాల అభ్యున్నతే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష ్యంగా పని చేస్తుందని ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ శాఖల మంత్రి అడ్లూరి లక్ష ్మణ్ కుమార్ అన్నారు. పెద్దపల్లిలోని మైనార్టీ నాయకులు మీర్జా అహ్మద్ బేగ్ నివాసంలో మైనార్టీ వెల్ఫేర్ ఆధ్వర్యంలో మంత్రికి మైనారిటీల నాయకులుసన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి అడ్లూరి లక్ష ్మణ్ కుమార్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రిని, ఎమ్మెల్యేను మైనారిటీ నాయకులు ఘనంగా సన్మానించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లా కేంద్రం తన పుట్టిన స్వస్థలం అని, ఇక్కడికి వస్తే కుటుంబ సభ్యుల మధ్య వచ్చినట్లు ఉందని అన్నారు. పెద్దపల్లి పట్టణ కేంద్రంలో మైనార్టీల జనాభా అధికంగా ఉందని, త్వరలోనే తప్పకుండా పెద్దపల్లిలో మహిళా ఉర్దూ డిగ్రీ కళాశాల, మైనార్టీ షాది ఖానా, మైనార్టీ గ్రంథాలయం ఏర్పాటుకు ఎమ్మెల్యే విజయ రమణా రావుతో కలిసి ముఖ్యమంత్రితో చర్చించి మంజూరు అయ్యేటట్లు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ బేగ్ కుటుంబ సభ్యులు, జమాతే ఇస్లామి హింద్ పట్టణ అధ్యక్షులు ఎంఎ మోహిద్, జిల్లా అధ్యక్షులు అబ్దుల్ హై జావిద్, జూలపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గండు సంజీవ్, సయ్యద్ మస్రత్, హది, అక్బర్ అలీ, తబ్రెజ్, అస్లాం, శ్రీమాన్, గోపగాని సారయ్య గౌడ్, ట్రాన్స్ కో ఎస్ఈ బొంకూరి సుదర్శన్, బొంకూరి రవీందర్, ముస్తాక్ తదితరులున్నారు.

# భూ సమస్యల పరిష్కారానికి కృషి

ప్రణాళికాబద్ధంగా చర్యలు


రెసిడెన్షియల్ విద్యా సంస్థల్లో నాణ్యమైన భోజనం అందేలా చర్యలు

విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతుల కల్పన

రివ్యూ చేసిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:





రాష్ట్రంలో నిర్వహించిన రెవెన్యూ సంస్థలు ప్రజల నుంచి భూ సమస్యలపై వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి మంగళవారం సచివాలయం నుంచి భూ భారతి చట్టం అమలు, రెసిడెన్షియల్ విద్యా సంస్థల నిర్వహణ పై రాష్ట్ర బీసీ రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్, రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి వర్యులు అడ్లూరి లక్ష ్మణ్ కుమార్, సీఎస్ కే. రామకృష్ణా రావులతో కలిసి రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ భూ భారతి చట్టం నిబంధనల ప్రకారం వీలైనంత వరకు భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన రెవెన్యూ సదస్సులలో ప్రజల నుంచి భూ సమస్యల పై 8 లక్షల దరఖాస్తులు వచ్చాయని, వీటిని 4 క్యాటగరిలలో విభజించి వాటిని నిబంధనల ప్రకారం త్వరగా పరిష్కరించాలని అన్నారు. ..మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ లక్షల మంది పిల్లల తల్లిదండ్రులు ప్రభుత్వంపై నమ్మకంతో పిల్లలను రెసిడెన్షియల్ పాఠశాలలకు పంపుతారని , అక్కడ జరిగే చిన్న చిన్న సంఘటనల కారణంగా ప్రభుత్వంపై విశ్వాసం తగ్గే ప్రమాదం ఉన్నదని అప్రమత్తంగా ఉండాలని అన్నారు. రెసిడెన్షియల్ పాఠశాలల్లో పిల్లలకు భోజనం అందించే అంశంలో ప్రభుత్వం జారీ చేసిన కామన్ డైట్ మెన్యూ మార్గదర్శకాలను తూచా తప్పకుండా పాటించాలని మంత్రి ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలలు, రెసిడెన్షియల్ విద్యా సంస్థల పరిసర ప్రాంతాలలో పిచ్చి మొక్కలను పూర్తి స్థాయిలో ఉపాధి హామీ ద్వారా తొలగించాలని మంత్రి ఆదేశించారు. పాఠశాలల్లో ఎక్కడ పాములు వచ్చే అవకాశం లేకుండా చూడాలని అన్నారు . పాఠశాలలో త్రాగునీటి సరఫరా సరిగా ఉండేలా చూడాలని, నీటి నాణ్యతను ఎప్పటికప్పుడు చెక్ చేసుకోవాలని అన్నారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు. ..మంత్రి అడ్లూరి లక్ష ్మణ్ కుమార్ మాట్లాడుతూ, జిల్లా అధికారులు రెగ్యులర్ గా రెసిడెన్షియల్ పాఠశాలను తనిఖీ చేస్తూ విద్యార్థులకు అందించే ఆహార నాణ్యతను తనిఖీ చేయాలని మంత్రి ఆదేశించారు. ప్రతిరోజు విద్యార్థులకు అందించే డైట్ వివరాలు క్షుణ్ణంగా పరిశీలించాలని అన్నారు. ..సీ.ఎస్. కే.రామ కృష్ణా రావు మాట్లాడుతూ, రాష్ట్రంలోని రెసిడెన్షియల్ విద్యా సంస్థల్లో విద్యార్థులకు అందించే ఆహార నాణ్యత పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. రాష్ట్రంలో ఎక్కడా కూడా ఫుడ్ పాయిజన్ సంఘటనలు జరగకుండా జాగ్రత్త పడాలని, హాస్టల్స్ లో ఉన్న ఆహార పదార్థాల నాణ్యత, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్, అదనపు కలెక్టర్ బి. ఎస్. లత, జగిత్యాల, కోరుట్ల, మెట్ పల్లి ఆర్డీఓ లు మధు సుధన్, జివాకర్ రెడ్డి, శ్రీనివాస్, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త



జగిత్యాల మండలం రూరల్ అంతర్గాం గ్రామంలో ఒక కోటి 80 లక్షలు చర్లపల్లి గ్రామంలో 15 లక్షలతో మోర పల్లి గ్రామంలో 45 లక్షలతో అభివృద్ధి పనులకు భూమి పూజ చేసి జగిత్యాల అర్బన్ మండలం అంబర్ పేట్ గ్రామంలో 25 లక్షల నిధులతో హస్నాబాద్ గ్రామంలో 30 లక్షల నిధులతో అభివృద్ధి పనులకు భూమిపూజ చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ అనంతరం హస్నాబాద్ గ్రామంలో 20 లక్షల నిధులతో నిర్మించిన నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించారు గ్రామంలో మంజూరైన ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులను పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడి పథకం అమలు తీరును అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారుఅంతకుముందు గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి గ్రామాల్లో ఇందిరా మహిళా శక్తి సంబరాలలో పాల్గొన్నారుఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగిత్యాల పట్టణం తో పాటు గ్రామాలను సమానంగా అభివృద్ధి చేస్తానని అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామన్నారు పేద ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న రేషన్ కార్డుల పంపిణీ చేయటం జరిగిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారం తో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధికి కృషి చేస్తానన్నారు మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయటానికి ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాలు చేపట్టడం ఒకే విడతలో 24 వేల కోట్ల రుణ మాఫీ చేయడం దేశంలోనే ఎక్కడా జరగలేదన్నారు రైతు భరోసా తో రైతులు అందరికీ లబ్ధి చేకూరిందన్నారుఈ కార్యక్రమంలో ఎమ్మార్వోలు రామ్మోహన్ శ్రీనివాస్ ఎంపీడీవోలు విజయ లక్ష్మీ రమాదేవి ఎంపీఓ వాసవి రవి బాబు డిఈ మిలింద్ నక్కల రవీందర్ రెడ్డి బాల ముకుందం మహేశ్వర్ రావు నారాయణ రెడ్డి రాజేశ్వర్ రెడ్డి దుమల రాజ్ కుమార్ కట్ట రాజేందర్ దమ్మ మల్లారెడ్డి బోనగిరి నారాయణ గోడిసెల గంగాధర్ దుమాల తిరుపతి లక్ష ్మణ్ రావు వెంకటేష్ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు

## హుజూరాబాద్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన అడిషనల్ డిసిపి

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాత వార్త:




జిల్లా అడిషనల్ డిసిపి భీం రావు మంగళవారం హుజురాబాద్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ లో రికార్డులను ఆయన పరిశీలించారు. పోలీస్ స్టేషన్ లో గల వాహనాలు, ప్రాపర్టీ, తదితర రికార్డులను తనిఖీ చేసి వాటి నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. తమ సమస్యల పరిష్కారం కోసం పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులను సాదరంగా రిసీవ్ చేసుకుని వారికి న్యాయం జరిగేటట్లు చూడాలని సూచించారు. అలాగే పోలీస్ స్టేషన్ పరిధిలో అనుమానితులపై, రౌడీలపై తగిన నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ టౌన్ సిఐ టి. కరుణాకర్, హుజురాబాద్ రూరల్ సిఐ పులి వెంకట గౌడ్, ఎస్ఐ లు యూనస్ అహ్మద్ అలీ, డి. రాధా కిషన్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సుల దరఖాస్తులు పరిష్కరించాలి

◆అక్రమ మైనింగ్ పై కఠిన చర్యలు తీసుకుంటాం◆కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



భూ భారతిలో భాగంగా రెవెన్యూ సదస్సుల్లో స్వీకరించిన దరఖాస్తులను పరిష్కరించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. భూ భారతి చట్టంలో భాగంగా రెవెన్యూ సదస్సుల దరఖాస్తులు, ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక రవాణాపై జిల్లాలోని ఆర్డీఓలు, ఆయా మండలాల తహసీల్దార్లతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. భూ భారతి చట్టంలో భాగంగా ఇటీవల జిల్లాలో నిర్వహించిన రెవెన్యూ సదస్సుల దరఖాస్తుల పురోగతి పై మండలాల వారిగా ఆరా తీశారు. దరఖాస్తుదారులకు నోటీసులు జారీ చేయాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు ఇసుక ఉచితంగా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి, మున్సిపాలిటీల్లో వార్డ్ ఆఫీసర్లు తమ పరిధిలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు ఇసుక సరఫరా అయ్యేలా తహసీల్దార్ల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు. జిల్లాలో ఎక్కడైనా అక్రమ మైనింగ్ జరుగుతున్నట్లు తమ దృష్టికి వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లాలో ఇసుక, మొరం అక్రమ మైనింగ్ పై దృష్టిపెట్టాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. నిరంతరం అప్రమత్తంగా ఉంటూ కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, కలెక్టరేట్ పర్యవేక్షకులు రామ్ చందర్, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# పేలుడు పదార్థాలపై జిల్లా టాస్కోర్స్,ముస్తాబాద్ పోలీసులు ఆకస్మిక దాడులు

## ముగ్గురిపై కేసు నమోదు

ముస్తాబాద్, ప్రభాతవార్త



ముస్తాబాద్ మండల కేంద్రంలోని నామాపూర్ గ్రామంలో నమ్మదగిన సమాచారం మేరకు జిల్లా టాస్కోర్స్ సి ఐ నటేష్,ముస్తాబాద్ ఎస్సై గణేష్ ఆధ్వర్యంలో పేలుడు పదార్థాలపై దాడులు నిర్వహించి స్వాధీనం చేసుకున్నారు.ఈ సందర్భంగా ఎస్.ఐ గణేష్ మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లా నందిపేట గ్రామానికి చెందిన గడిపర్తి శ్రీనివాసరావు తండ్రి వెంకటయ్య వయస్సు 56 సం.లు అనే వ్యక్తి తన యజమాని ఓర్సు సాయి మల్లు ఆదేశాల మేరకు తేదీ 21/07/2025 రోజున రాత్రి తన టాటా వాహనంలో ఎలాంటి అనుమతులు లేకుండా పేలుడు పదార్థాలను తీసుకవచ్చి నామపూర్ గ్రామంలోని శివరాత్రి రాజు తండ్రి వెంకటయ్య అనే వ్యక్తికి బండ పనుల నిమిత్తం అమ్ముతుండగా నమ్మదగిన సమాచారం మేరకు జిల్లా టాస్కోర్స్ సి.ఐ నటేష్,ముస్తాబాద్ ఎస్.ఐ గణేష్ ఆధ్వర్యంలో దాడులు చేసి వారి వద్దనుండి పేలుడు పదార్దాలు 1. ఐడియల్ పవర్ జెలాటిన్ స్టిక్స్ 2600 ,ఐడియల్ బూస్టర్ జెలాటిన్ స్టిక్స్ 405,6000 మీటర్ల ఐడియల్ కార్డెక్స్ వైర్ , డెటోనేటర్స్ 175 మరియు టాటా యోధా వాహనం నెం. గిళీ16గిది2772 స్వాధీనం చేసుకొని1. శ్రీనివాసరావు 2. శివరాత్రి రాజు మరియు 3.ఓర్సు సాయి మల్లు అనే ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించడం జరిగిందని ఎస్.ఐ గణేష్ తెలిపారు.ఎవరు కూడా ప్రజా నివాస ప్రాంతాల్లో ఎలాంటి లైసెన్స్ లేకుండా జెలాటిన్ స్టిక్స్ కానీ పేలుడు పదార్ధాలు నిల్వ ఉంచుతే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.జెలాటిన్ స్టిక్స్ కానీ పేలుడు పదార్థాలు ఎవరైనా వినియోగించాలనుకుంటే దానికి సబందించిన అనుమతి లైసెన్స్ తప్పని సరిగా తీసుకోవాలన్నారు.

# కేంద్ర సాయ మంత్రి చొరవతో తాగు నీటి సదుపాయం

ఇల్లంతకుంట,ప్రభాతవార్త

సహాయ మంత్రి బండి సంజయ్ కృషితో దేవాలయ ఆవరణలో బిజెపి నాయకులు నీటి సదుపాయం ఏర్పాటు చేశారు.మండలములోని ఓబుళాపురం గ్రామ శివారులో గల ప్రముఖ దేవాలయం గాండ్ల పోచమ్మ తల్లి ఆలయ సమీపములో మంగళవారం బోర్ వేశారు.త్వరలోనే మోటారు కూడా బిగిస్తామన్నారు.త్వరలోనే భక్తులకు నీటి కొరత తీరుతుందని తెలిపారు.మండల అధ్యక్షులు అనిల్, ఉపాధ్యక్షుడు పెంటల వేణు,బూత్ అధ్యక్షులు ఎరుకల రాకేష్, మెడికొక్కుల వెంకటేష్,నాగసముద్రాల సంతోష్,దేశెట్టి శ్రీనివాస్,నూనె ఐలయ్య, క్రియాశీల సభ్యులు పినికాశి



అనిల్,పిట్టల ప్రణయ్, బైరి విజయ్,ఎరవెల్లి రమేష్,వికృతి అభిలాష్,ఆవుల సాయిరాం,అవధూత శ్రీనివాస్,ఉమ్మారెడ్డి శ్రీకాంత్, కీర్తి నర్సయ్య, చంద్రం పాల్గొన్నారు.

# మహిళలను కోటేశ్వరులను చేయడమే ప్రభుత్వ ఉద్దేశం

ఇల్లంతకుంట,ప్రభాతవార్త





ఆర్థికంగా అభివృద్ధి చెందడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ పేర్కొన్నారు.మండల కేంద్రంలోని ఇందిరా మహిళా శక్తి సంబురాల కార్యక్రమంలో మంగళవారం ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశములోనే మండల సమాఖ్యఆదర్శంగా నిలిచిందన్నారు. వడ్డీలేని రుణాలు,బీమా మొత్తాలను ఆయన మహిళలకు అందజేశారు.ఆదర్శ మహిళా సమాఖ్య జాతీయ స్థాయిలో 'ఆత్మ నిర్భర్ సంఘటన్' అవార్డు అందుకోవడం సంతోషం అన్నారు.మహిళా సమాఖ్య సభ్యులు వ్యాపార దృక్పథం,దక్షతను చాటుకున్నారని ఆయన ప్రశంసించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలనే సంకల్పంతో ముందుకు పోతున్నారని,అందులో భాగంగానే ఇందిరా మహిళా శక్తి పథకాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు.మహిళలకు వడ్డీ లేని రుణాలు మంజూరు చేసి వారిని వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి సంకల్పించారని చెప్పారు.ఆనాడు ఇందిరమ్మ రాజ్యంలో మహిళలకు మేలు జరిగితే మళ్లీ రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వంలో మహిళలకు పెద్దపీట వేయడం జరిగిందన్నారు. మహిళలకు ఆర్థిక స్వావలంబన దిశగా ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తోందన్నారు.మహిళా సంఘాల ద్వారా సోలార్ విద్యుత్ ప్లాంట్,ఆర్టీసీ సంస్థకు అద్దె బస్సులు,పెట్రోల్ పంప్, ధాన్యం కొనుగోలు,రైస్ మిల్ వంటి అనేక వ్యాపారాలను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు.గత పాలకుల హయాంలో నిరక్ష్యం చేసిన వడ్డీ లేని రుణాలను ప్రజా ప్రభుత్వంలో పునరుద్ధరించామని ఎమ్మెల్యే కవ్వంపల్లి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో వెంకటేశ్వర్లు,డీఆర్డీవో శేషాద్రి, మాజీ ఎంపిపి రమణా రెడ్డి, తహసీల్దార్ ఎంఏ ఫారుఖ్, మండల అభివృద్ధి అధికారి శశికళ,మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు కట్ట సౌమ్య, ఐకేపీ ఏపీఎం వాణి,మహిళలు పాల్గొన్నారు.

# దొంగలు బీభత్సం

వీర్నపల్లి ప్రభాత వార్త:

మండలంలోని మద్దిమల్ల గ్రామంలో దొంగలు బీభత్సం సృష్టించారు ఎస్సై లక్ష్మన్ తెలిపిన వివరాల ప్రకారం సోమవారం రాత్రి తాళం వేసి ఉన్న ఇద్దరు అన్నతమ్ములు చందనపు బ్రహ్మయ్య, చందనపు రాజేశం ఇండ్లలో దొంగలు చోరీకి పాల్పడి రూ.30 వేల నగదు తొమ్మిది గ్రాముల బంగారం, 55 గ్రాముల వెండి నీ ఎత్తుకెళ్లారు. భాదితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై లక్ష్మణ్ తెలిపారు ఈ సందర్భంగా ఎస్సై లక్ష్మన్ మాట్లాడుతు ప్రజలు అపరిచిత వ్యక్తుల నుండి జాగ్రత్తగా ఉండాలని ఇంటిలో డబ్బులు విలువైన ఆభరణాలు వస్తువులు ఉండి వేరే ఊరికి వెలుతే స్థానిక పోలీసులకు, ఇంటి పక్కవారికి సమాచారం ఇవ్వాలని అవసరం ఐతే ఇంటిలో సి సి టీవీ కెమెరాలు పెట్టుకోవాలని తద్వారా గ్రామాలలో వేరే వ్యక్తులు సంచారించిన అనుమానస్పద సంఘటనలు జరిగిన తెలిసిపోతుందని స్థానిక ఎస్సై వేముల లక్ష్మన్ మండల ప్రజలను కోరారు



# ప్రాథమికోన్నత పాఠశాలకు బెంచీలు అందజేత

వలిగొండ జులై 22 ప్రభాతవార్త :

మండలంలోని నాగారం గ్రామం లోని ప్రాథమికోన్నత పాఠశాలకు



అదే గ్రామానికి చెందిన కట్ట అశోక్ తన తల్లిదండ్రులు కట్ట లక్ష్మమ్మ హ న్నమయ్య జ్ఞాపకార్థం మంగళవారం పాఠశాలకు 15 బెంచీలను బహుకరించారు. గంగా ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జీవనజ్యోతి మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి కట్ట అశోక్ ను ఆదర్శంగా చేసుకొని దాతలు ముందుకు రావాలని ఈ సందర్భంగా అశోకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సలీం, బొడిగ చందు, బుంగ ప్రవీణ్, రేఖ శివకుమార్, మైసొళ్ల వెంకటేశం, తాళ్ల మచ్చ గిరి, గొల్ల వెంకటేశం, రాచకొండ వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ

రామన్నపేట, జూలై 22 ప్రభాతవార్త

రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ గా కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన వారికి అందిస్తూనే ఉంటుందని స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం స్పష్టం చేశారు. మంగళవారం స్థానిక జేపీ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన నూతన రేషన్ కార్డులను, కళ్యాణ లక్ష్మి ్మ చెక్కులను, ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉమ్మడి నల్లగొండ జిల్లాకు పదేళ్లపాటు జగదీశ్వర్ రెడ్డి మంత్రిగా ఉండి కూడా కనీసం వారి నియోజకవర్గ అభివృద్ధికి ఏమాత్రం కృషి చేయలేదని, అలాగే నకిరేకల్ నియోజకవర్గ అభివృద్ధి కోసం కనీసం దృష్టి సారించలేదని వారు ఆరోపించారు. అనంతరం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన వారు అందుకోవాలని సూచించారు. జిల్లా కలెక్టర్ హనుమంతరావు మండలంలోని అర్హులైన లబ్ధిదారులకు 887 నూతన రేషన్ కార్డులను, 3073 అదనంగా సభ్యులను చేర్చి, 42 కళ్యాణ లక్ష్మి ్మ, షాదీ ముబారక్ చెక్కులను, మందికి ఎన్ ఎఫ్ బి ఎస్ ఆర్డర్ల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు వారు అందజేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్, ఆర్డీవో వీరారెడ్డి, తాసిల్దార్ లాల్ బహదూర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, సింగిల్ విండో చైర్మన్ నంద్యాల బిక్షం రెడ్డి, నాయకులు గంగుల రాజిరెడ్డి, జినుకల ప్రభాకర్ ,గుత్త నర్సిరెడ్డి, గోదాసు పృథ్వీరాజ్, ఎండి అక్రమ్, ఎండి జమీరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# వలిగొండలో గుర్తుతెలియని జంతువు సంచారం.

వలిగొండ జూలై 22 ప్రభాతవార్త:

మండలంలోని పడమటి వారి గూడెం గ్రామంలోని పత్తి చేలల్లో గత రెండు రోజులుగా గుర్తు తెలియని జంతువు పాదముద్రలు కనిపిస్తుండడంతో అవి పులివా, చిరుత పులివా, క్రూర జంతువా అని రైతులు, వ్యవసాయ కూలీలు, గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. పత్తి చేలలో కనిపించిన పాదముద్రల గురించి రైతులు ఫారెస్ట్ అధికారులకు సమాచారాన్ని అందించారు. మంగళవారం ఫారెస్ట్ అధికారులు పాదముద్రలు ఉన్న ప్రాంతాన్ని పరిశీలించారు. పాదముద్రలు, గోర్ల ముద్రలను పరిశీలించి అవి హైనా, నక్కకు సంబంధించినవని అభిప్రాయం వ్యక్తం చేశారు. మొత్తానికి ఫారెస్ట్ అధికారులు అవి పులివి, చిరుతపులివి కాదని తెలియజేసినప్పటికీ పాదముద్రలు ఉన్నటువంటి జంతువు కనిపించకపోవడంతో రైతులు వ్యవసాయ కూలీలు గ్రామస్తులు కొంత ఆందోళన కలిగి ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ శిక్షణ అధికారి రాగ్య నాయక్ రైతులు అనిల్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.